



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...


ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

గురువారం 27-11-2025 పేజీలు : 28


# కొత్త పరిశ్రమలకు విశాఖ స్వర్గధామం

● భవిష్యత్తులో ఇక్కడికి తరలిరానున్న మరిన్ని ప్రాజెక్టులు ● లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు ● ప్రపంచ పటలలో విశాఖ అరుదైన గుర్తింపు



2వ పేజీలో

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి



విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్: మార్గశిర శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా ఎంవిపి శ్రీ సత్య సాయి ప్రేమసదన్ మందిరంలో కొలువైయున్న

(తరువాయి 2వ పేజీలో)

## పోలీసు కమిషనర్ 2.0!!

● మూడో నేత్రం తెరిచిన సిపి ● అవినీతి ఖాకీల పై చర్యలు ●మొత్తం 37 మంది సిబ్బంది పై బదిలీలు ● ఏఎస్ ఐ, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ కానిస్టేబుల్స్ ను బదిలీ చేసిన సిపి ●సిపి వద్ద అవినీతి చిట్టా ●మొన్న నలుగురు ఎస్ఐ లకు మార్పులు చేర్పులు! ● టాస్క్ ఫోర్స్ అవినీతిపై దృష్టి సారించిన సిపి..? ● చర్యలకు సన్నద్ధం ● నేడో రేపో అవినీతి సీఐ లపై వేటు కు రంగం సిద్ధం..!




6వ పేజీలో

## యువత బాధ్యత తల్లిదండ్రులదే...

➪ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ ప్రాణాలు కోల్పోతుంది యువతే ➪ అతివేగం ,నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణం



➪ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు ➪ మైనర్ యువత కి వాహనాలు ఇవ్వద్దు ➪ ట్రాఫిక్ రూల్స్ అసలు పట్టించుకోవడం లేదు ➪ పోలీసులు ఎన్నిసార్లు కౌన్సిలింగ్ ఇచ్చినా షరా మామూలే ➪ తల్లిదండ్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలంటున్న సీపీ శంఖబ్రతబాగ్చి



2లో

## అభివృద్ధి పనుల అంచనాలు పక్కాగా ఉండాలి



3వ పేజీలో

■ క్షేత్రస్థాయి అవసరాలకు అనుగుణంగా అంచనాలు సత్ఫలితాలు ఉండాలి
■ విశాఖ అధికారులతో సమావేశమైన ఏపీ శాసన సభ అంచనాల కమిటీ బృందం
■ మరమ్మతులు చేపట్టిన తర్వాత మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ను జీవీఎంసీకి అప్పగించాలి

# కొత్త పరిశ్రమలకు విశాఖ స్వర్గధామం

**● ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి - రాష్ట్ర మంత్రి నారా లోకేష్**

**(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)**

ఆంధ్రాలో పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతుందని,భారీ ఎత్తున ప్రాజెక్టులు ఇక్కడికి తరలివస్తున్నాయని మంత్రి నారా లోకేష్ అన్నారు.ఇప్పుడు విశాఖను అంతర్జాతీయ స్థాయిలో మెగా సిటీగా నిలబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ క్రమంలోనే విశాఖకు భారీగా పరిశ్రమల తరలివస్తున్నాయని చెప్పారు.ఇటీవల విశాఖ వేదికగా నిర్వహించిన సిఐఐ సదస్సు విజయవంతమైందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడించారు.దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విశాఖ ముందు వరుసలో ఉందని భవిష్యత్తులో విశాఖ నంబర్ వన్ సిటీగా గుర్తింపు పొందుతుందని వెల్లడించారు.డేటా క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా విశాఖ అవతరిస్తోందని అన్నారు. రిలయన్స్-జేవీ డిజిటల్ కనెక్షన్ సంస్థ రూ.98వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని వెల్లడించారు. ఈ సంస్థ ద్వారా గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా డేటా రంగంలో దేశానికి విశాఖ తలమానికమవుతుందన్నారు. పెట్టుబడుల ప్రవాహంతో కొత్త టెక్నాలజీ, ఎకోసిస్టమ్ ఏర్పడే అవకాశముందని తెలిపారు. ఇదే కాకుండా ఇంకా భారీ పరిశ్రమలు విశాఖకు తరలివస్తున్నట్లు చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం ముందుకు వెళుతుందని కొనియాడారు.కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.తమ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఆరోపణలు చేసిన, విమర్శలు గుప్పించిన, తాము పట్టించుకోకుండా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.ఒక్క విశాఖపట్నం కాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాల అభివృద్ధికి కూడా దృష్టి సారించినట్లు వెల్లడించారు.భవిష్యత్తులో మారండి ప్రాజెక్టులు ఆంధ్రకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు.లక్షలాది మందికి ఉపాధి కల్పన జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను తప్పు పట్టడానికి ఎప్పుడు ప్రతిపక్ష పార్టీలు ముందు ఉంటాయని అయితే ప్రజలు అన్ని గమనిస్తున్నారని కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూస్తున్నారని కచ్చితంగా తాము ప్రజల మంచి కోసమే అహర్నిశలు కష్టపడుతున్నట్లు తెలియజేశారు.ఇంకా విశాఖకు సంబంధించి భవిష్యత్తులో చాలా ప్రాజెక్టులు ఇక్కడికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు.

### విశాఖ కు ఇక మహర్దశ..!

గూగుల్ పెట్టుబడులు ఐదు సంవత్సరాలలో 15 బిలియన్ల వరకు వైజాగ్‌లో 1 జీ డబ్ల్యు హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్‌ను నిర్మించడానికి గూగుల్ ఒక మైలురాయి ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ 1.88 లక్షల (188,000) ఉద్యోగాలను సృష్టిస్తుందని మరియు ఈ ప్రాంతానికి ఇది పరివర్తన కలిగిస్తుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.రిలయన్స్ జాయింట్ వెంచర్.. ఇటీవల వైజాగ్‌లో జరిగిన సిఐఐ సదస్సు లో జీ డబ్ల్యు హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌ను నిర్మించడానికి రిలయన్స్ జాయింట్ వెంచర్ (డిజిటల్ కనెక్షన్) అదనంగా ?98,000 కోట్లు పెట్టుబడి పెడుతుందని తెలిపారు.సిఫై టెక్నాలజీస్ సిఫై టెక్నాలజీస్ ?1,500 కోట్లతో, 50 మెగావాట్ల ఏఐ-ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ మరియు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు లోకేష్ పునాది రాయి వేసినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో విశాఖపట్నంను ప్రపంచ డేటా నగరంగా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా మరియు భారతదేశ తూర్పు సముద్ర తీరంలో ఏఐ ఆవిష్కరణ మరియు డిజిటల్ మౌలిక సదుపాయాలకు కీలక కేంద్రంగా మార్చడం మా లక్ష్యంగా తెలిపారు. ఈ ప్రకటనలు ఆంధ్రప్రదేశ్‌ను ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా నిలబెట్టడానికి, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాన్ని మరియు "వ్యాపారం చేయడంలో వేగాన్ని" పెంచే విస్తృత ప్రయత్నమన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని మాజీ మంత్రి, రాజాం శాసన సభ్యులు కోండ్రు మురళి అన్నారు. బుధవారం ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 76 వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రూపుదిద్దినట్లు తెలిపారు. దేశంలో పేదవారికి కూడా సమాన హక్కులని రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. 60 దేశాల రాజ్యాంగ ప్రతులు చదివి రూపొందించారన్నారు. దేశంలో అసమానతలు ఉన్నప్పటికి రాజ్యాంగాని రాసారన్నారు. మహిళల కు సమాన హక్కులు కూడా రూపొందించారన్నారు. సమాజం బాగా ఉండాలని మహిళలకు ఆస్తి హక్కులు ఉండాలని రూపొందించారన్నారు. ఆయన స్ఫూర్తితోనే దేశం చాలా అభివృద్ధి పదంలో నడిపించే విధంగా రాజ్యాంగం ఉందన్నారు. విద్య వైద్యం కూడా ఆయన చలవే నని తెలిపారు. యూనివర్శిటిల్లో ఎన్నికలు నిర్వహించి విధంగా మంత్రి లోకేష్, తో ఇప్పటికే మాట్లాడినట్లు తెలిపారు. తప్పని సరిగా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అవలంబించే విధంగా ఉండాలన్నారు. యూనివర్శిటీ అభివృద్ధికి సహకలిస్తానని హామీ ఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ఏయూ వ్యాయామ విద్యావిభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, రెక్టార్ ఆచార్య పి. కింగ్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నర్సింహారావు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్. రాజు, ఐఎఎస్ఈ ప్రిన్సిపాల్ డాక్టర్ డి నాగరాజ కుమారి, లా కాలేజ్ ప్రిన్సిపల్ ఆచార్య కె. సీతామాణిక్యం, ఫార్మా ప్రిన్సిపల్ ఆచార్య జి గిరిజా శంకర్, ఇంజనీరింగ్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఆర్ పద్మశ్రీ, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టి. షారోన్ రాజు, పూర్వ ఆచార్యులు డాక్టర్ జాన్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ఆచార్య ఎస్. హరనాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సింహాచలం, ఆచార్య సుధాకర్, ఆచార్య ధనరాజ్, ఆచార్య పి ప్రేమనందం, ఆచార్య ఎన్. షాల్ మెన్ ఖెన్నీ, ఆచార్య మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి గురువారం పంచామృత అభిషేకములు, అష్టోత్తర శతనామార్చన నిర్వహించనట్టు కన్వినర్ సాయికుమార్ తెలిపారు. అనంతరం మండపారాధన మరియు హెూమము - పూర్ణహుతి కూడా శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనేక మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.



# యువత బాధ్యత తల్లిదండ్రులదే..!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

అతి వేగం ప్రాణాలను తీస్తోంది. ఒకరి నిర్లక్ష్యం పలువురి ప్రాణాలు పోవడానికి కారణమవుతోంది. ఫలితంగా ఎన్నో కుటుంబాలకు కడుపు కోత మిగులుతోంది. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంతోనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పలువురు విగతజీవులవుతున్నారు. కొందరు శాశ్వత వికలాంగులుగా మారుతున్నారు. నగరంలో ఏటేటా రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండటం ఆందోళనకు గురి చేస్తోంది. మద్యం మత్తులో వాహనాలను నడపడం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగా ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

### అతివేగం, నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు..

అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి, దీనివల్ల ప్రాణనష్టం, తీవ్ర గాయాలు సంభవిస్తున్నాయి. అనేక సందర్భాల్లో, హెల్మెట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్యాలు పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయి. అతివేగంతో పాటు, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వంటివి ప్రమాదాలకు ప్రధాన కారణాలు. అతివేగ ప్రమాదాల వల్ల వ్యక్తులు అక్కడికక్కడే మరణించడం లేదా శాశ్వత అంగవైకల్యానికి గురికావడం జరుగుతుంది.ముఖ్యంగా యువకులు ఇలాంటి ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారు.

### ఈ వాహనాల వల్లే తరచుగా ప్రమాదాలు..?

ప్రమాదాలు అధికంగా ద్విచక్ర వాహనాల కారణంగా జరుగుతున్నాయి. ఆ తర్వాత కార్లు, జీపుల వల్ల సంభవిస్తున్నాయి. రవాణా వాహనాలకు వెనుక వైపు రిఫ్లెక్టర్లు లేకపోవడం, అధిక బరువుతో వెళ్లడం, తదితర కారణాలతోనూ ఎక్కువ అవుతున్నాయి. ప్రయాణికుల వాహనాల్లో పరిమితికి మించి ఎక్కించడం, సరకు తీసుకెళ్లే వాహనాల్లో జనాలను తీసుకెళ్లడం, అతి వేగంతో నడపడం వంటివి కారణాలుగా చెబుతున్నారు. ఒకే డ్రైవర్ ఎక్కువ దూరం నడపడం వల్ల ఈ అనర్థాలు సంభవిస్తున్నాయ

### ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న యువత..

చదువుకుని ఉద్యోగాలు సాధించి ఉన్నతమైన జీవితాన్ని చవిచూడక ముందే... తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలు నెరవేరకుండానే కొందరు యువకులు రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు.కొన్ని నిమిషాలు ఆలస్యమైనా గమ్యాన్ని చేరుకుంటాం, అతి వేగంతో జరగరానిది ఏదైనా జరిగితే మన వెనక ఉన్న కుటుంబం ఏమైయిపోతుందనే కనీస ఆలోచన, ముందుచూపు లేకుండా యువకులు రోడ్లపై రయ్ రయ్ మంటూ బైక్లను నడుపుతున్నారు. గత ఏడాది కాలంలో అతి వేగంతో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో యువకులే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు. యువకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయంటే అతి వేగమే కారణం. మన జాగ్రత్తలో మనం ఉండి.. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే చాలా వరకూ రోడ్డు ప్రమాదాలు మన దరిచేరవు.

### తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి..

యువకులు రోడ్డు ప్రమాదాల్లో బలి అయిపోతున్న సంఘటనలకు కారణాలు అనేకం కనిపిస్తున్నాయి. అతి వేగం ప్రధాన కారమవుతుంటే దానికితోడు బైక్లతో రైడింగ్లకు దిగడం, మద్యం సేవించడం, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వచ్చీ రానీ డ్రైవింగ్తో కొందరు యువకులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. యువకులను బైక్ల డ్రైవింగ్ పరంగా కంట్రోల్ చేయక పోవడంలో తల్లిదండ్రులు ప్రధాన కారకులవుతున్నారు. గొప్పల కోసం వెళ్లి కొందరు తల్లిదండ్రులు తమ పిల్లోడికి ఖరీదైన, అధునాతన బైక్ కొనిచ్చామని ఆనందిస్తున్నారే తప్ప ఆ బైక్తోతో తమ బిడ్డ ఎన్ని తప్పిదాలు చేస్తున్నాడో ప్రాణాలు పోయాక గ్రహించి విలపిస్తున్నారు. డ్రైవింగ్లో నిష్ణాతులైన తర్వాతే బైక్ కొనిద్దామని ఆదిలోనే తల్లిదండ్రులు ఆలోచిస్తే ఇన్ని అనర్థాలు జరవగవని పోలీసులు అంటున్నారు. ఇంట్లో తల్లిదండ్రులు కూడా బైక్ డ్రైవింగ్పై తమ పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

# రాజ్యాంగంతో దేశానికి విశిష్ట గుర్తింపు

## -అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన వీసీ



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** పటిష్టమైన రాజ్యాంగంతో భారత దేశానికి ప్రపంచ వ్యాప్తంగా విశిష్ట గుర్తింపు లభించిందని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. గురువారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏయూ ఉప కులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాటి నుంచి నేటి వరకు దేశంలో ప్రతీ సమస్యకు సానుకూల పరిష్కారాలను చూపే విధంగా రాజ్యాంగం ఉందన్నారు. సమానత్వం సాధనకు సాధనంగా రాజ్యాంగం నిలుస్తోందన్నారు. రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆచార్య కె.జాన్, ఆచార్య సి. హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు తదిత రులు పాల్గొన్నారు.

# తన ప్రతిష్టను దెబ్బతీయాలనుకున్న వారిపై న్యాయపోరాటం చేస్తా

## - ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్




**విశాఖ సిటీ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** తన ప్రతిష్టను దెబ్బతీయాలనుకున్న వారిపై పోరాటం చేస్తానని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.తన ప్రతిష్టకు భంగం కలిగేలా కొందరు పనిగట్టుకొని తనపై బురద చల్లుతున్నారని ఆయన ఆరోపించారు.ఈ క్రమంలో కొన్ని మీడియా సంస్థలు తనపై వాస్తవానికి విరుద్ధంగా వార్తలు రాస్తున్నాయని పేర్కొన్నారు.తాను చట్టానికి లోబడి, రాజ్యాంగ స్ఫూర్తితో, దేశభక్తి గల వ్యక్తిగా, ఎల్లవేళలా ప్రజల కోసం శ్రమిస్తూ, కర్మ సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తిని అని చెప్పారు.తనపై తప్పుడు వార్తల రాసిన మీడియా సంస్థలపై న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కొన్ని పత్రికలకు నోటీసులు కూడా పంపడం జరిగిందని తెలియజేశారు.

# విశాఖపట్నం స్టేషన్‌లో కొత్త డిజిటల్ ఎల్ ఈ డి డిస్ప్లే స్క్రీన్‌లతో మెరుగైన ప్రయాణీకుల కమ్యూనికేషన్



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్, విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో 220 అత్యాధునిక డిజిటల్ ఎల్ ఈ డి డిస్ప్లే స్క్రీన్‌లను కొత్త వాణిజ్య ప్రకటన ఒప్పందం కింద అందించింది, ఇది స్టేషన్‌లో ప్రయాణీకుల సమాచారం మరియు దృశ్య వాతావరణాన్ని గణనీయంగా అప్‌గ్రేడ్ చేసింది. వాల్టెయిర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా బుధవారం విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో కొత్త డిజిటల్ డిస్ప్లే వ్యవస్థను ప్రారంభించారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. పవన్ కుమార్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పూజా సింగ్ ఇతర ప్రముఖులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు, ఇది ప్రయాణీకుల-కేంద్రీకృత డిజిటల్ చొరవలు మరియు వాణిజ్య ఆవిష్కరణలకు ఇచ్చిన ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. డిజిటల్ ప్రకటన ఒప్పందం ఐదు సంవత్సరాల కాలానికి, 2030 వరకు చెల్లుతుంది, ఇది స్టేషన్‌లో వాణిజ్య ప్రచారానికి దీర్ఘకాలిక ఆదాయ హామీ మరియు స్థిరత్వాన్ని అందిస్తుంది.

# రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

## » నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి



**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)** రాజ్యాంగం దేశ నిర్మాణంలో పోషించిన మహత్తర పాత్రను స్మరించుకోవడమే కాకుండా, ప్రతి పౌరుడిగా రాజ్యాంగ విలువలను గౌరవించి, వాటిని జీవితంలో ఆచరణలో పెట్టి దేశాభివృద్ధికి కృషి చేయాలని నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి పిలుపునిచ్చారు.నగర ఆర్మ్‌డ్ రిజర్వు కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు.రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను చదివి వినిపించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాజంలో శాంతి-భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణతో పాటు పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుత సేవలు అందించాల్సిన గొప్ప బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు.పరాయి పాలన నుంచి విముక్తి తరువాత మన దేశానికి తగిన విలువలను ప్రతిబింబించే ఈ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య లిఖితపూర్వక రాజ్యాంగంగా నిలిచిందన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వేచ్ఛకు, రక్షణకు, ప్రజా హక్కులను లిఖితపూర్వకంగా నిర్ధారిస్తూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా "ప్రజలే సార్వభౌములు" అనే సూత్రాన్ని ప్రకటించిందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం సాధనంగా రాజ్యాంగాన్ని మలిచారని తెలిపారు. ప్రతి పౌరుడూ రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని, 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవం లేదా "సంవిధాన్ దివస్"గా జరుపుకుంటామని, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చి భారతదేశాన్ని గణతంత్ర రాజ్యంగా మార్చిందన్నారు. 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని భర్తీ చేసి, భారత సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు అనుగుణంగా స్వతంత్ర రాజ్యాంగాన్ని తయారు చేయడం అవసరమైందన్నారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని చైర్మన్‌గా నియమించి ముసాయిదా కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ 60కి పైగా దేశాల రాజ్యాంగాలను విశ్లేషించి తుది ముసాయిదాను సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్‌డ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల అంచనాలు పక్కాగా ఉండాలి

**విశాఖ సిటీ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** అభివృద్ధి పనులు అంచనాలు పక్కగా రూపొందించి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులను సమృద్ధిగా వినియోగించాలని రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ సభ్యులు ఏలూరి సాంబశివరావు, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, పి. సూర్యనారాయణ రాజు, వరుదు కళ్యాణి క్షేత్రస్థాయి పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా రూపొందించే అంచనాలతోనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు, రూపొందించిన అంచనాలు, వ్యయం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో ముందుగా జిల్లాలోని స్థితిగతులను, చేపట్టిన ప్రాజెక్టులను కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఆయా విభాగాల అధికారులు కమిటీకి వివరించారు. సభ్యులు పలు అంశాలపై సలహాలు, సూచనలు అందించటంతో పాటు ప్రాజెక్టుల వ్యయం, అంచనాల రూపకల్పనలపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ అంచనాలు రూపొందించే సమయంలోనే జాగ్రత్తగా ఉంటే పనులు చేపట్టే సమయంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని, పైగా ప్రక్రియలు సులుభంగా జరిగిపోతాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను సమృద్ధిగా వినియోగించుకోవాలంటే అంచనాల విషయంలో పక్కాగా ఉండాలన్నారు. బిల్లులను పనులు జరిగిన వెంటనే అప్లోడ్ చేయాలని తద్వారా కాలయాపన జరగదని అభిప్రాయపడ్డారు. సమావేశంలో భాగంగా ప్రాథమిక, ద్వితీయ, సేవా రంగాల్లో చేపట్టిన పనులు, వెచ్చించిన నిధుల గురించి ఆరా తీయగా సంబంధిత విభాగాల అధికారులు వివరాలను వెల్లడించారు. సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దయెత్తున పలు కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని ప్రజలకు చేరువ చేసేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని హితవు పలికారు. గతంలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. పథకంలో మొదలు పెట్టి మధ్యలో నిలిచిపోయిన భవనాలను పూర్తి చేసేందుకు మరళా అనుమతి తీసుకోవాలని, దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని అధికారులకు సూచించారు. అలాగే మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ను మరమ్మతులు చేపట్టి జీవీఎంసీకి అప్పగించేందుకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలని పేర్కొన్నారు.

**ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ** :సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో అమలు చేస్తున్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేయాల్సి ఉందన్నారు. బాబూ జగ్జీవన్ జ్యోతి ద్వారా ఎస్సీ వర్గాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందేలా పర్యవేక్షణ కొనసాగాలన్నారు. అంబేద్కర్ ఓవర్ సీస్ పథకం పునఃప్రారంభంపై నివేదిక సమర్పించాలని సూచించారు. గ్రామాలను అనుసంధానం చేసేలా రోడ్లను వేయించాలని చెప్పారు. మ్యాజిక్ డ్రెయిన్ల ఉపయోగాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, బాగుంటే అన్ని చోట్లా అమలు చేయాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని, ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**మద్దిపాటి వెంకటపతి రాజు** :మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తారీఖున పింఛన్ల పంపిణీలో సచివాలయ, డీఆర్డీఏ ఉద్యోగులతో పాటు ఏఎన్ఎంలు, ఆశాలు కూడా భాగస్వామ్యమైతే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ సంబంధిత ఫలాలు రైతులకు వేగవంతంగా అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినూత్నమైన పథకాల ప్రయోజనాలను వివరించాలన్నారు. కేజీహెచ్ లో ఇటీవల విద్యుత్ అంతరాయం ఎందుకు ఏర్పడిందని, అక్కడ సరిపడా జనరేటర్లు లేవా అని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అధికారులను అడిగారు. దీనిపై స్పందించిన కలెక్టర్.. సంబంధిత వివరాలను వెల్లడించారు. కొత్తగా కడుతున్న భవనానికి వాటర్ పైప్ వేసే క్రమంలో భూగర్భ విద్యుత్ తీగలు తెగాయని, కొంత సమయం తర్వాత పునరుద్ధరణ చర్యలు చేపట్టామని తెలిపారు. జనరేటర్లు సరిపడా ఉన్నాయని కేజీహెచ్ అధికారులు వివరించారు. సివిల్ సర్జెన్ అసిస్టెంట్ల నియామకాలను చేపట్టాలని, క్యాన్సర్ తీవ్రత పెరుగుతున్న క్రమంలో విశాఖ కేంద్రంగా పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు విజ్ఞప్తి చేశారు.

### మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ను జీవీఎంసీకి అప్పగించాలి - జిల్లా కలెక్టర్

మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ ప్రస్తుతం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఉందని, అయితే దాని కింది ఆయుకట్టు అంతగా లేదని, జీవీఎంసీ పరిధిలోని తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కమిటీ వద్ద ప్రస్తావించారు. దీని నిర్వహణ విషయంలో ఇబ్బందులు తలెత్తున్నాయని, మరమ్మతులు చేపట్టేందుకు తగిన నిధులు ఇవ్వాలని, తదనంతరం రిజర్వాయర్ను తాగునీటి అసవరాలకు పూర్తిగా వినియోగించుకొనేలా అనుమతించాలని కోరుతూ ప్రభుత్వానికి కమిటీ ప్రత్యేకంగా నివేదించాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ ప్రస్తావించిన అంశాలను, సూచనలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఏపీ శాసన సభ డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, విశాఖపట్టణం ఆర్డీవో సుధాసాగర్, వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ రమేశ్ బాబు, సీఈ వినయ్ కుమార్, జీవీఎంసీ ఏడీసీ వర్మ, వివిధ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కమిషనర్ నల్లనయ్య ఆకస్మిక తనిఖీలు



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 26: మేజర్ న్యూస్ :** నగరంలో బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పలు ప్రాంతాలలో పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరవుతున్న తీరు చేపడుతున్న పారిశుద్ధ్య విధానాలను పరిశీలించారు. అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం అన్న క్యాంటీన్ ను సందర్శించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం



**బాడంగి, నవంబర్ 26 (మేజర్ న్యూస్) :** రైతుల సంక్షేమాన్ని పరమావధిగా భావించిన కూటమీ ప్రభుత్వం, వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారే విధంగా నూతన పద్ధతులను అమలులోకి తీసుకువస్తోందని ఎమ్మెల్యే బేబీనాయుడు, బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు తెలిపారు. బుధవారం పూడివలస గ్రామంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతులకు అందుతున్న సబ్సిడీ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎరువులు, విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాలు వంటి పరికరాలను భారీ రాయితీలతో, ప్రత్యేకంగా ఎస్సీ%-%ఎస్టీ మహిళలకు 100% సబ్సిడీతో అందించడం కూటమి ప్రభుత్వ రైతుపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా నిలుస్తూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని వారు అన్నారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలు, రాయితీలను వివరించేందుకు అధికారులు నేరుగా గ్రామాలకు, ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అలాగే దళారీ వ్యవస్థ నిర్మూలన కోసం అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులు విక్రయించిన ధాన్యపు మొత్తాన్ని 24 గంటల్లోపే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రభుత్వం అమలులో పెట్టిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె. వరప్రసాద్, మండల వ్యవసాయ అధికారి జి సూర్య ప్రకాష్ టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, పీఏసీఎస్ చైర్మన్ ఎల్. సత్యం, డిపిఎం ఆనందరావు ఎన్ ఎఫ్ ఏ రమేష్ ఎఫ్ఎంటిలు వై. ఈశ్వరరావు, వై. సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి : "డిఎస్పి రాఘువులు"




**గుర్ల, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని డీఎస్పీ రాఘవులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లు,ట్రాక్టర్ డ్రైవర్లుకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ముందుగా స్టేషన్ ఆవరణలో రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని డీఎస్పీ తో పాటుగా, సిఐ,సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నిరవాలు అర్పించి అంబేద్కర్ సేవలను కొనియాడారు.అనంతరం జరిగిన వాహనదారులు సమావేశంలో అయిన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ను ఖచ్చితంగా పాటించాలని,రోడ్డు సేఫ్టీ కోసం వాహనాలకు రేడియం స్టిక్కర్లను వినియోగించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.మద్యం సేవించ వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు.ఈ మధ్యకాలంలో అలాంటి వాహనాలపై నిఘా పెంచామని గుర్తు ఎరగాలన్నారు.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్ రావు,గుర్ల సబ్ ఇన్స్పెక్టర్ పి.నారాయణ రావు ,ఏఎస్ఐ కామేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి భారత రాజ్యాంగం



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 26: మేజర్ న్యూస్ :** రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీక వంటిదని నగర మేయర్ విజయలక్ష్మి అన్నారు. ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆమెతో పాటు, కమీషనర్ పల్లి నల్లనయ్య,ఇతర అధికారులు పాల్గొన్నారు. బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన వాటర్ బాటిళ్ళను సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ దేశ పౌరులుగా రాజ్యాంగం పట్ల మనకు కొన్ని హక్కులు బాధ్యతలు ఉన్నాయని చెప్పారు. అటువంటి రాజ్యాంగాన్ని గౌరవించడం, విలువలను కాపాడటం మన విధి అని అన్నారు. బి.ఆర్ అంబేద్కర్, అతని బృందం ఎంతో శ్రమించి, రచించి మనకు రాజ్యాంగాన్ని అందించారన్నారు.

ఒక బాధ్యత గల ప్రజాస్వామ్య దేశంగా, ఐకమత్యంతో మెసలే లౌకిక రాజ్యంగా, కొనసాగడానికి రాజ్యాంగం అనేది ఓ వజ్రాయుధం లాంటిదని చెప్పడం ఎంతో గర్వకారణమన్నారు. కమీషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ 1949 నవంబర్ 26న మన రాజ్యాంగాన్ని ఆమోదించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ రోజున రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ రోజున రాజ్యాంగం ద్వారా మనకు లభించిన స్వేచ్ఛను, సమానత్వాన్ని, న్యాయాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగ విలువలను అనుసరించి దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, వివిధ విభాగాల అధికారులు, రిసోర్స్ పర్సన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దళారుల దోపిడీ అరికట్టేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రం



**చీపురుపల్లి నవంబర్ 26 మేజర్ న్యూస్ :** దళారుల దోపిడీని అరికట్టి, రైతులకు మద్దతు ధర దక్కేలా చూసేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రం ముఖ్య ఉద్దేశ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. మండలంలోని పెదనడిపల్లి గ్రామంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. కష్టకాలంలో రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందనడానికి ఈ ప్రారంభోత్సవం ఒక నిదర్శనమని, ప్రజల సమస్యల పరిష్కారంలో యువ నాయకత్వం ఎంత చురుగ్గా ఉందో ఈ కార్యక్రమం చాటుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సూచనలతో ఈ కొనుగోలు కేంద్రం ద్వారా ప్రతి గింజా కొనుగోలు చేసి, త్వరితగతిన నగదు చెల్లింపులు జరిగేలా చూస్తామన్నారు. రైతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, వైస్ చైర్మన్ వలిరెడ్డి శ్రీరాములు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, గొర్లె లక్ష్మణ, కె.సురేష్, వి.శ్రీనివాసరావు, అలమండ నరసింహమూర్తి, వ్యవసాయ శాఖ అధికారిణి సూర్యకుమారి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## రోడ్డు సేఫ్టీ కోసం రేడియం స్టిక్కర్ తప్పని సరి : బొబ్బిలి డిఎస్పీ



**బొబ్బిలి, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** రోడ్డు సేఫ్టీ కోసం రేడియం స్టిక్కర్ తప్పని సరిగా వాహనదారులు వినియోగించాలని బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి తెలిపారు. ఈ మేరకు అలజంగి గ్రామంలో బుధవారం ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు కు డీఎస్పీ భవ్యా రెడ్డి రేడియం స్టిక్కర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు భద్రత, ప్రమాదం నివారణకు రేడియం స్టిక్కర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు వాహనదారులు పాల్గొన్నారు.

## ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జేసీ



**మెరకముడిదాం నవంబర్ 26, మేజర్ న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ మెరక ముడిదాం మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు బుదరాయ వలస, గర్భాం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి అక్కడ అధికారులు తీసుకుంటున్న చర్యలు పట్ల మండల వ్యవసాయ అధికారిని శ్రావణి తేజను, మండల రెవెన్యూ అధికారిని ఆకుల. సులోచన రాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని శ్రావణ తేజకు జాయింట్ కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఈవోలు, విఏఏలు పాల్గొన్నారు.

# కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయానికి మహర్దశ

**- ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి - జీఓ విడుదల చేసిన ప్రభుత్వం - వాగ్దానాన్ని నిలబెట్టుకున్న మంత్రి అచ్చెన్నాయుడు - అచ్చెన్న సంకల్పంతో ప్రాంతీయ ఉత్సవాల నుండి రాష్ట్రస్థాయి ఉత్సవాలుగా నిర్వహించిన వైనం**



**కోటబొమ్మాళి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** స్థానికంగా కొలువై ఉన్న కొత్తమ్మతల్లి ఆలయానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంకల్పంతో మహర్దశ సంతరించుకుంది. ఎన్నికలలో చెప్పిన విధంగా కేవలం మాటలకు పరిమితం కాకుండా, నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యంగా ఉత్తరాంధ్రుల ఇలవేల్పు కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సంబంధిత నిధుల విడుదలకు ఆయన ఎంతగానో కృషి చేసి, ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. దీంతో రానున్న కాలంలో ఈ పరిసరాలు సుందరీకరణకు నోచుకోనున్నాయి. కూటమి ప్రభుత్వంలో స్థానిక పండుగల నిర్వహణే కాదు స్థానిక ఆలయాల నిర్వహణకూ మంచి ప్రాముఖ్యం దక్కుతోంది. ఒకప్పుడు కొత్తమ్మ తల్లి జాతర జరిగేది కానీ ప్రభుత్వం తరఫున వేడుకలు చేసిన దాఖలాలే లేవు. గతంలో ఈ ఆలయం అభివృద్ధికి స్థానికులే పూనుకునేవారు కానీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు అచ్చెన్న చొరవతో అనూహ్య రీతిలో పనులు సాగి ఉత్తరాంధ్రకే తలమానికంగా ఈ ఆలయం నిలవడం ఖాయమని సంబంధిత వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న తీసుకున్న చొరవ మరియు శ్రద్ధాసక్తులపై శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగానే కాదు ఉత్తరాంధ్ర వాసుల నుంచీ ప్రశంసలు దక్కుతున్నాయి. మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శవంతంగా టెక్కలి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ముందుంచాలని కూటమి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రి అచ్చెన్న భావిస్తుండడం ఇందుకు ప్రభుత్వాధిపతి నారా చంద్రబాబు నాయుడు సహకరిస్తుండడం ఓ శుభ పరిణామం. ఇటీవలే తన నియోజకవర్గంలో కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ అధికారిక పండుగగా చేయించి గొప్ప సంకల్పాన్ని చాటుకున్నారు. మూడు రోజుల పాటూ ఈ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా సాగాయి. కన్నులపండువగా సాగింది. ఆ రోజే ఆయన మీడియా ముఖంగా మాట ఇచ్చారు. వచ్చే ఉత్సవాలకు ఈ ఆలయంను మరింత శోభయమానంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారమే ప్రభుత్వాధిపతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించి, ఆలయ అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులకు అంగీకారం ఇచ్చే విధంగా ఒప్పించి నియోజకవర్గ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గతంలో మాదిరిగా కాకుండా కూటమి సర్కారు వచ్చాక స్థానిక పండుగలకూ అలానే స్థానికంగా ఉన్న అమ్మవారి ఆలయాల అభివృద్ధికీ ఎంతో ప్రాధాన్యం ఇస్తూ భక్తుల మనోభావాలను గౌరవిస్తోంది. అలానే ఆలయ పరిసరాల సుందరీకరణ, ఆహ్లాదకరం అయిన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకూ తావు లేకుండా ఉత్సవాల నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలోనే మంత్రి అచ్చెన్న సంకల్పం నెరవేరింది. ఎప్పటిలానే తన నియోజకవర్గాన్ని అత్యంత ఉన్నత స్థితిలో ఉంచేందుకు అభివృద్ధి పరంగా ఎటువంటి లోటుపాట్లూ ఉండకుండా చూస్తున్నారు. ప్రభుత్వాధిపతిని ఒప్పించి నిధులు రప్పించడంతో.. త్వరలోనే పనులు షురూ కానున్నాయి. అమ్మవారి భక్తుల కలలు నెరవేరనున్నాయి.

# కార్పొరేట్ లకు అనుకూలంగా లేబర్ చట్టాలు సహేతుకం..

**- లేబర్ కోడ్ లు రద్దు చేసి, రైతంగా సమస్యలు పరిష్కరించాలి - గాంధీ విగ్రహం ఎదుట కార్మిక, రైతు సంఘాల నిరసన**




**పలాస, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** కార్పొరేట్ లకు అనుకూలంగా లేబర్ కోడ్ చట్టాలను చేయడం సహేతుకం అని, కనుక లేబర్ కోడ్ లను రద్దుచేసి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కార్మిక రైతు సంఘాలు కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం ఎదుట బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోటిఫై చేసి దేశమంతా అమలు చేసేందుకు సిద్ధం అవడాన్ని కార్మిక, రైతు సంఘాలు తప్పు పట్టాయి.సీఐటీయూ,ఏ పి రైతు సంఘం, సిపిఐ,ఏఐసిసిటియు ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి,రైతు సంఘం నాయకులు తెప్పల.అజయ్ కుమార్, సిపిఐ నాయకులు లండ వెంకటరావు, ఏఐసిసిటియు నాయకులు పి నాగేశ్వరావు లు మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చేసి కార్మికులను బానిసలుగా చెయ్యాలని ప్రభుత్వాలు చూస్తున్నాయని విమర్శించారు.కనీస వేతనాలు లేక స్కీమ్ వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండి పడ్డారు.కార్మిక చట్టాలు ఉన్నప్పుడే పూర్తి స్థాయిలో కార్మిక హక్కులు అమలు కాలేదని,ఈ కోడ్స్ వల్ల మరిన్ని హక్కులు కోల్పోవలసి వస్తుందని అన్నారు.అలాగే ఐదేళ్ళ క్రితం కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెస్తే వాటి రద్దు కోసం ఢిల్లీ కేంద్రంగా రైతులు పోరాడితే వాటిని రద్దు చేస్తూ,ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల రైతులకు ఎటువంటి న్యాయం జరగలేదని తెలిపారు.పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,ప్రభుత్వం ఇప్పటికైనా లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.స్కీమ్ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కార్మికులు అందరికి కనీస వేతనాలు అమలు చేయాలని, రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్ల సాధనకోసం పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు టి రాజు,యన్ ఢిల్లేశ్వరి, సుహాసిని, యం లావణ్య, కె రాజు, లోకనాదం, వెంకటేష్, ఆర్ దిలీప్ కుమార్,వి ముకుందరావు,బాగాది వాసు, టి భాస్కరరావు, పి సాంబమూర్తి, జ్యోతి, శశిరేఖ, రామయ్య, శాంతారావు తో పాటు కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం - దేశ ప్రజాస్వామ్యానికి పునాది



**- జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి**
**- ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం**

**శ్రీకాకుళం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** భారతదేశ రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగా పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించిన రోజును గుర్తుచేస్తు రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూభారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని, స్వేచ్ఛ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలతో నిండిన రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయం. ప్రజల హక్కుల పరిరక్షణలో, చట్ట పాలనను నిలబెట్టడంలో పోలీసులు రాజ్యాంగ స్ఫూర్తిని తమ పనితీరులో అలవర్చుకోవాలని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సి హెచ్ గోపినాథ్, డీఎస్పీ శేషాద్రి, ఆర్ఐ నరసింగరావు,సీఐలు దేముళ్ళ, శ్రీనివాస్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ప్రపంచానికి ఆహారాన్ని అందించే రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం నాడు నరసన్నపేట మండలం, మాకివలస గ్రామంలో నిర్వహించిన "రైతన్న.. మీకోసం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయం, మెలకువలు నేర్చుకోవాలని వ్యవసాయ పద్ధతులు రైతులు ముందుకు వెళ్లాలని కోరారు. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పొందర, కూరాకుల చైర్మన్ దామోదర నరసింహులు , వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్ , మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్ , మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , కత్తిరి వెంకటరమణ , పోలాకి పిఏసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, సర్పంచ్లు యాళ్ల వేణుగోపాలరావు , ఆర్.బి. రామన్న , క్లస్టర్ ఇంచార్జ్ రావాడ కృష్ణ, పొట్నూరు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 29 కిలోల గంజాయి స్వాధీనం..

**- ఇద్దరు వ్యక్తులు అరెస్టు**



**శ్రీకాకుళం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ఇచ్ఛాపురం పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం అక్రమ గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుండి సుమారు 29 కిలోల నిషేధిత గంజాయిను స్వాధీనం చేసుకున్నారు అని బుధవారం ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.చిన్నం నాయుడు కేసు వివరాలు వెల్లడించారు.అరెస్టు కాబడిన వారిలో ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా పటాపూర్ గ్రామానికి చెందిన సంజుక్త దాస్, అలాగే ఆమెతో కలిసి రవాణాలో పాల్గొన్న లోక్ నాథ్ ప్రధాన్ ఉన్నారు. విచారణలో సంజుక్త దాస్ తన భర్త మరణం తరువాత ఆర్థిక సమస్యల కారణంగా అక్రమ గంజాయి వ్యాపారంలోకి ప్రవేశించినట్లు. సంజుక్త దాస్ గుజరాత్ రాష్ట్రం సూరత్‌లో పాండెసర ప్రాంతంలో నివసిస్తున్న సమయంలో, తన భర్త స్నేహితుడు మరియు గంజాయి వ్యాపారం చేసే రంజాన్ ప్రధాన్, అలాగే సచిన్ గ్రామానికి చెందిన గంజాయి సరఫరాదారు కునిపండాతో పరిచయం ఏర్పడినట్టు తెలిపింది. అనంతరం పలుమార్లు కునిపండా వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి, సూరత్‌కు తీసుకువెళ్లి రంజాన్ ప్రధాన్‌కు విక్రయించినట్లు. ఈ పర్యాయం కూడా రంజాన్ ప్రధాన్ ఆర్డర్ మేరకు సుమారు 29 కిలోల గంజాయిని సూరత్‌కు తరలించి అందించేందుకు, సంజుక్త దాస్ మరియు లోక్ నాథ్ ప్రధాన్ ఇద్దరూ ఇచ్ఛాపురం వద్ద రైలులో ఎక్కేందుకు వచ్చిన సమయంలో, ఇచ్ఛాపురం టౌన్ పోలీసు స్టేషన్ ఎస్.ఐ సిబ్బంది పట్టుకున్నారు. కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది అని సీఐ తెలిపారు.

# పోలీసు కమిషనర్ 2.0..!!



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఎప్పుడు ప్రశాంతంగా కనిపిస్తూ, అందరితో కలివిడిగా ఉంటూ, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ, హద్దు దాటిన పోలీసు అధికారులకు చుక్కలు చూపిస్తూ తన మార్కు పాలన చూపిస్తున్న విశాఖ నగరం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి 2.0 కొత్త కోణాన్ని చూపిస్తున్నారు.ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా,తాను చేయాల్సిన కార్యక్రమాలను చేసుకుంటూ వెళ్తున్నారు.ఒకపక్క నేరాల నియంత్రణకు అహర్నిశలు శ్రమిస్తున్న సిపి మరోపక్క పోలీసు శాఖలో ప్రక్షాళనకు నడుం బిగించారు.ఇటీవల కొందరు ఎస్ఐలను బదిలీ చేసిన ఆయన నేడు తాజాగా 37 మంది ఏఎస్ఐలు అలాగే హెడ్ కానిస్టేబుల్స్ అదే విధంగా పోలీస్ కానిస్టేబుళ్లను ఒకేసారి బదిలీ చేశారు.వీరంతా వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు.ఇందులో కొందరిపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో శాఖాపరమైన విచారణ కూడా చేసినట్టు తెలుస్తుంది.పోలీసు శాఖకు చెడ్డ పేరు తీసుకొచ్చి ఎవరిని కూడా వదిలేస్తే లేదని ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేయడం జరిగింది.అయినప్పటికీ కొందరు పోలీసు సిబ్బంది ఆయన మాటను లెక్కచేయకుండా అవినీతి అలవాటు పడి అక్రమాసులు కూడ గడుతున్నారు.అయితే ఎక్కువగా టాస్క్ ఫోర్స్ మీద ఆరోపణలు వస్తుంది నేపథ్యంలో అక్కడ పనిచేసే సిబ్బందిపై కూడా సిపి దృష్టి సారించారు.టాస్క్ ఫోర్స్ సిబ్బంది కొందరు వద్ద నెల మామూళ్లు కూడా తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఏదైనా తమకు ముందస్తుగా తెలిసిన సమాచారాన్ని సంబంధిత నేరస్తులకు తెలియజేసి వారిని అప్రమత్తం చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ సిబ్బందిపై ఆరోపణలు ఉన్నాయి.ఇటీవల రెండు సంఘటనలో అది నిర్ధారణ కావడంతో సిపి టాస్క్ ఫోర్స్ సిబ్బందిపై మండి పడుతున్నారు.అందుకే ఎక్కువగా ఇక్కడ సిబ్బందిని బదిలీ చేయడం జరిగింది.టాస్క్ ఫోర్స్ ని సి పి ఎక్కువగా నమ్మారు.కానీ సిపి నమ్మకాన్ని ఒమ్ము చేస్తూ అక్కడ సిబ్బంది కూడా అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. దీనికి కారణం పెద్దగా అనుభవం లేని సిబ్బందిని కీలక పోస్టులలో నియమించడమే కారణమని తెలుస్తుంది.పోలీసులు ఇన్వాల్వ్ అయిన చాలా కేసులలో అవినీతి అక్రమాలు జరిగినట్టు సిపి దృష్టికి రావడంతో వాటిపై కూడా సిపి తన్నదైన శైలిలో విచారిస్తున్నట్లు తెలుస్తుంది.అదేవిధంగా ఆనందపురం పరిధిలో కోల్డ్ స్టోరేజ్ లో అక్రమంగా నిల్వ ఉంచిన గోమాంసం కేసు వ్యవహారంలో కూడా సిపి చాలా సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తుంది.అక్కడ కోడ్ స్టోరేజ్ నుంచి ఇతర ప్రాంతాల నుంచి భారీగా వచ్చిన గోమాంసాన్ని విశాఖ పోర్టు ద్వారా విదేశాలకు తరలిస్తున్నట్లు స్థానిక పోలీసులకు సమాచారం ఉన్నప్పటికీ కూడా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేసులు నమోదు చేయకుండా తమకు తెలియజేస్తున్నట్లు వ్యవహరించడంపై కూడా సిపి మండిపడుతున్నట్లు తెలుస్తుంది. అక్కడ గోమాంసం వ్యవహారం ఎప్పటినుంచో జరుగుతున్నప్పటికీ పోలీసులు ఎందుకు ముందుగా అలర్ట్ కాకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు అన్న దానిపై సిపి సీరియస్ గా ఉన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులకు కూడా ప్రమేయం ఉందా అన్న కోణంలో కూడా ఆయన ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.అయితే గోమాంసం కేసు విషయంలో ప్రభుత్వం నుంచి కూడా ఒత్తిళ్లు రావడంతో ఆయన పూర్తిస్థాయిలో సమగ్ర విచారణకు సమాయత్తమయ్యారు.ఇప్పటికే ఈ కేసు విషయంలో దర్యాప్తు కొనసాగుతుంది.

# సమాన వేతనాలు ఇప్పించండి



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ కి ముఖ్య అతిథిగా విచ్చేసి న మాజీ మంత్రి ఏం ఎల్ ఏ కొండ్రు మురళి ని కలిసి అతిథి అధ్యాపకులకు నెలవారి జీతాలు రాజ్యాంగం స్ఫూర్తితో ఇచ్చినటువంటి సమాన పనికి సమాన వేతనాన్ని అతిథి అధ్యాపకులు కూడా అమలయ్యేలా చూడాలని కోరడం జరిగింది. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి ఆంధ్ర యూనివర్సిటీ యాజమాన్యానికి ముఖ్యంగా వీసి ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ కి రెక్టార్ ప్రొఫెసర్ పులిపాటి కింగ్ కు, రిజిస్టర్ ప్రొఫెసర్ రాంబాబు ప్రిన్సిపల్స్ అంద రు కూడా ప్రత్యేకమైనటువంటి అభినందనలు ఈ సందర్భంగా అతిథి అధ్య పకులు తెలియజేస్తున్నామని డాక్టర్ సురేష్ మీనన్, డాక్టర్ ఏం. ప్రసాద రావ్,డాక్టర్ దాస్, డాక్టర్ రాయ్, డాక్టర్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించండి

**– ఈ నెల 30లోగా ఆస్తి ,ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీల బకాయిలను వసూలు చేయండి**

**– జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీల బకాయిలు కోట్ల రూపాయలలో ఉన్నందున వాటి వసూలు పై ప్రత్యేక దృష్టి సారించి, నవంబర్ 30వ తేదీలోగా పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, డి సి (ఆర్) ఎస్. శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మరో 4 నెలల్లో జీవీఎంసీ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఆస్తి, ఖాళీ జాగా పన్నులతో పాటు పాత బకాయిలను , నీటి చార్జీలను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి పన్నులను వసూలు చేయాలని ఆదేశించారు. కొన్ని జోన్ల లో తక్కువగా పన్నుల వసూళ్లు చేస్తున్నారని వాటిపై దృష్టి సారించి పాత బకాయిలను కలిపి పన్నుల వసూళ్లను చేయాలన్నారు. నూతనంగా నియమితులైన రెవెన్యూ ఆఫీసర్లు వారి విధులు పై పురోగతిని సమీక్షించి త్వరితగతిన పన్నుల వసూళ్లు చేయాలన్నారు. పన్నుల వసూళ్లకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల యొక్క పూర్తి సమాచారం కలిగి ఉండాలన్నారు. ప్రతిరోజు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో సమీక్షించి రోజుకో సచివాలయం పరిధిలోని ఇండ్లను సందర్శించి ఆస్తి, ఖాళీ జాగా పన్నులను వసూలు చేయాలన్నారు. పనులు చెల్లింపుకు ప్రత్యేకంగా అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆస్తి పన్నుల విషయంలో కోర్టు కేసులు ఉన్నప్పటికీ పన్నుల వసూళ్లను చేయాలని తెలిపారు. వ్యర్థాలు పేరుకుపోయి పరిశుభ్రత పాటించని ఖాళీ స్థలాలలో జీవీఎంసీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆస్తిపన్ను దారులు సకాలంలో పన్నులు చెల్లించని యెడల సంబంధిత ఆస్తులు జప్తు చేయబడతాయని, అలాగే వడ్డీలకు గురి కాకుండా వెంటనే పన్నులను చెల్లించేలా అవగాహన పరచాలని జోనల్ కమిషనర్లు నిత్యం వార్డులలో పర్యవేక్షిస్తూ సచివాలయాల వారిగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. సచివాలయాల పరిధిలో గల భవన నిర్మాణాలను గుర్తించి ఆస్తి పన్నులను విధించాలని, అలాగే భవనాలపై అదనంగా కట్టిన నిర్మాణాలను పరిశీలిస్తూ వాటికి ఆస్తిపన్నులను పెంచేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ జోనల్ కమిషనర్లకు ఆదేశించారు. అనంతరం అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి , డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్తగా నియమితులైన రెవిన్యూ ఆఫీసర్లు వారి కేటాయించిన విధులు పట్ల అంకితభావంతో పనిచేయాలని, కమిషనర్ రెవెన్యూ వసూళ్లకు సమర్థవంతమైన రెవెన్యూ అధికారులుగా మిమ్మల్ని నియమించారని తెలిపారు. అందరూ కలిసి జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి చురుకైన పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు , రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యంగ దినోత్సవ వేడుకులు



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం రాజనీతి ప్రభుత్వ పాలనా శాస్త్రాంలో రాజ్యంగ దినోత్సవ వేడుకలును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున యూనివర్సిటీ పూర్య వి సి ప్రొఫెసర్. రాజేంద్ర ప్రసాద్ హాజరై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పాఠానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ప్రపంచంతో అతిగొప్పదని రాజ్యంగంత ఉన్నా హక్కులను అనువదించ టంతో పాటు, రాజ్యం గాన్ని పొందుపరచిన విధులను కూడా పాటింది. రాజ్యంగ స్ఫూర్తిని పెంపోందించారన్నారు. అందరికి సమాన అవకాశాలు కల్పిస్తూ, పౌరులు అందరి అభివృదిత పాటు దశ అబివృద్ధికి ఎంతగానో సహాయ పడుతుందని తెలియజేసారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరిసింహారావు విభాగం హెడ్ ప్రొఫెసర్ పి. ప్రేమనందం తదితరులు వున్నారు.

# 26న భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఇ బీఈడీ కళాశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ఇ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నగరాజుకుమారి రాజ్యాంగ నిర్మాత యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు, ప్రొఫెసర్ చంద్రకళ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా,రాజ్యాంగం సవాళ్లు, ప్రవేశిక, ప్రాథమిక హక్కులు,ప్రాథమిక విధులు, ఆదేశ సూత్రాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అతిథులుగా డాక్టర్ ధర్మారావు సీనియర్ రీజినల్ డైరెక్టర్ ఇగ్నో సెంటర్ విశాఖపట్నం,రాజ్యాంగ ప్రవేశిక యొక్క అమలు చేసే విధానాన్ని వివరించారు. డాక్టర్ కృష్ణారావు అడిషనల్ డైరెక్టర్ ఇగ్నో రీజనల్ సెంటర్ విశాఖపట్నం, రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలు అభ్యున్నతి ఏ విధంగా సాధ్యం మో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యాంగం యొక్క పీఠికను విద్యార్థులు ఉపాధ్యాయులు ముఖ్య అతిధులు అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో క్విజ్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చురుకుగా పాల్గొన్నారు .

# టిడిపి తీర్థం పుచ్చుకున్న కాకి గంగరాజు

**- 200 మందిని టీడీపీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వెలగపూడి**



**ఆరిలోవ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** సామాజిక సేవలో ప్రతిష్ఠాత్మక పాత్రను పోషిస్తున్న కాకి గంగరాజు అలియాస్ క్యాటరింగ్ రాజు తెలుగుదేశం పార్టీలో అధికారికంగా చేరారు. క్యాటరింగ్ రాజు ఓం సాయిరాం క్యాటరింగ్, వి జ్యువెలరీ మార్ట్, కె ఎస్ డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కార్యక్రమాలలో విశేషంగా ప్రజలతో సాన్నిహిత్యం కలిగి ఉండడంతో బుధవారం తెలుగుదేశం పార్టీ లో అడుగుపెట్టారు. 11వ వార్డు రవీంద్రనగర్ 2, గాంధీనగర్ ఓం సాయి రామ్ క్యాటరింగ్ షెడ్ సమీపంలో అభిమానులు, గ్రామ ప్రజలు, మిత్రులు, బంధువుల కోలాహలం మధ్య ఆయన అధికారికంగా రాజు కు విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతోపాటు మరో 200 మంది యువత టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమం నాయకులు, కార్యకర్తల ఉత్సాహంతో, గంగరాజు కొత్త రాజకీయ ప్రయాణానికి వేడుకగా మారింది. తెలుగుదేశం పార్టీలో చేరిక 11 వార్డు తెలుగుదేశం అధ్యక్షులు ముగడ రాజారావు, ఇంచార్జి రాగతి అచ్యుతరావు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించగా, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడుమూరి గోవింద్, 9 వార్డు తెలుగుదేశం అధ్యక్షులు సుబ్బరాజు, 10 వార్డు తెలుగుదేశం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, ఇంచార్జి మద్దిల రాజశేఖర్ 12 వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, మాజీ అధ్యక్షులు గాడి సత్యం, 13 వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,కార్యదర్శి తు రకపూడి బాలస్వామి, సీనియర్ నాయకులు మోదీ అప్పారావు, ధర్మారావు, రేఖా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రత మనందరి భాద్యత

**– జోనల్ కమిషనర్ చక్రవర్తి.**




**అనకాపల్లి, నవంబర్ 26, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత మనందరి భాద్యత అని జోనల్ కమిషనర్ కె. చక్రవర్తి అన్నారు. పట్టణంలో బుధవారం ఉదయం ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించారు. స్థానిక లక్ష్మీనారాయణ నగర్ ప్రధాన రహదారి ప్రధాన కాలువ, ఎస్బీఐ ప్రధాన కార్యాలయం దగ్గర ఉన్న కాలువను పరిశీలించారు. అలాగే లక్ష్మీనారాయణ నగర్ లో ఉన్న మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడంతో నీరు వృధాగా పోతుండడంతో ఏఈ వాటర్ వర్క్స్ వారిని వెంటనే పైప్ లైన్ మరమత్తు చెయ్యవలసిందిగా ఆదేశాలు జారి చేసారు. అక్కడే కొత్తగా నిర్మించిన కాలువలను కూడా ఆయన పరిశీలించడం జరిగిందని, లక్ష్మీనారాయణ నగర్ ప్రధాన రహదారి వద్ద, ఎస్బీఐ దగ్గర నిలిచిన మురుగు నీటిని వెంటనే తొలగించి, ప్రధాన కాలువని కూడా శుభ్రం చెయ్యవలసిందిగా ఎస్.ఐ మాడుగుల అప్పారావు, శానిటేషన్ సెక్రెటరీస్ శివ, మూర్తిలను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి



**అచ్చుతాపురం, నవంబర్ 26, మేజర్ న్యూస్:** రాంబిల్లి మండలం లాలంకోడూరు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు , రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీ భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కసిరెడ్డి నర్సింగరావు, లాలం అభిరామ్, యాంద్ర అప్పలనాయుడు, లాలం సురేష్, కాళ్ళ రాజబాబు, లాలం మురళి, లాలం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అంకురారార్పణలో
## పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 26, మేజర్ న్యూస్:** మారేడుపూడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నూకాలమ్మ,మొదకొండమ్మ సహిత దుర్గాలమ్మ దేవాలయం ప్రతిష్ఠ మహొత్సవ అంకురారార్పణ మహొత్సవం లో పాల్గొని పుర విధుల్లో అమ్మవారి విగ్రహ ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించిన గ్రామస్తులతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ.

## ఓవర్ లోడుతో పట్టణంలోకి వస్తే వాహనాలు సీజ్

**– డీఎస్పీ శ్రావణి**




**అనకాపల్లి, నవంబర్ 26, మేజర్ న్యూస్:** ఓవర్ లోడుతో క్వారీ వాహనాలు నడపకూడదని, ఓవర్ లోడుతో పట్టణంలోకి వస్తే వాహనాలు సీజ్ చేయబడతాయని అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి అన్నారు. స్థానిక పోలీసు గెస్ట్ హౌస్ లో డీఎస్పీ శ్రావణి అధ్యక్షతన అనకాపల్లి పరిధిలో గల క్వారీ యజమానులు, లారీ ఓనర్స్ తో ట్రాఫిక్ అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. అధిక లోడుతో వాహనాలు నడపకూడదని ఓవర్ లోడ్ తో వాహనాలు నడిపి అనకాపల్లి టౌన్ లోకి వచ్చినట్లయితే సదరు వాహనాన్ని సీజ్ చేయబడునని హెచ్చరికలు జారీ చేస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ సీఐ ఎం. వెంకటనారాయణ, పట్టణ టౌన్ సిఐ జీ. ప్రేమ్ కుమార్, అనకాపల్లి రూరల్ సీఐ జీ.అశోక్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ రాజన్, క్వారీ, క్రషర్ లారీ యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ కార్డుదారులకు బియ్యం బదులు మూడు కిలోల రాగులు పంపిణీ

**– జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 26, మేజర్ న్యూస్:** జిల్లాలోని రేషన్ కార్డుదారులకు రేపటి నుంచి డిసెంబర్ నెల కోటాలో బియ్యం బదులుగా మూడు కిలోల వరకు రాగులు పంపిణీ చేయనున్నట్టుగా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . ప్రజలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ కార్డుదారులకు డిసెంబర్ కోటాలో బియ్యంకు బదులుగా మూడు కిలోల వరకు ఉచితంగా రాగులు అందించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డిసెంబర్ నెల కోటాగా ప్రతి రైస్ కార్డు కుటుంబానికి మూడు కిలోల బియ్యంకు బదులుగా మూడు కిలోల రాగులు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఒక కుటుంబానికి మూడు కిలోల బియ్యంకు బదులుగా మూడు కిలోల వరకు రాగులు అందజేయ బడుతుందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి రేషన్ దుకాణంలో రాగులు పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, లబ్ధిదారులు తమ రేషన్ కార్డులతో సంబంధిత దుకాణాలకు వెళ్లి ఈ ప్రయోజనాన్ని పొందవచ్చని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. అన్ని రైస్ కార్డు కుటుంబాలు ఈ సదవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## చింతపాక లో పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్



**బుచ్చయ్యపేట, నవంబర్ 26, మేజర్ న్యూస్:** మండలంలో చింతపాక గ్రామంలో స్థానిక సర్పంచ్ గొలజాన శ్రీను, కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వచించారు. ముందుగా గ్రామంలో ఉన్న వీధులన్నీ శుభ్రం చేసి, కాలంలో ఉన్న పూడికతీత చేపట్టారు. వీధుల్లో దోమల నివారణ కోసం మందు స్ప్రే చేశారు. ప్రజలందరూ పారిశుద్ధి సిబ్బందికి సహకరించి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి అందించాలని అన్నారు. అనంతరం గ్రామ చివరిలో ఉన్న డంపింగ్ యార్డ్ ను జెసిబి తో క్లీనింగ్ చేశారు.

## అప్పుల బాధ భరించలేక
# మందు తాగి మృతి



**అచ్చుతాపురం, నవంబర్ 26, మేజర్ న్యూస్:** ఖాజీపాలెం గ్రామంలో బుధవారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో మృతుడు బద్ది నాగేశ్వరరావు తండ్రి వెంకటరమణ 34 సంవత్సరాలు కాపు కులం వ్యవసాయం ఖాజీపాలెం విలేజ్ అచ్చుతాపురం మండలానికి సంబంధించిన అతను కాజీ పాలెం గ్రామంలో తన గ్రామంలో ఇల్లు నిర్మాణం అవసర నిమిత్తం అప్పులు చేసినట్లు మరియు అప్పులు ఏ విధంగా తీర్చాలని మనస్థాపనతో పాయిజన్ తీసుకొని అపస్మారక స్థితిలోనికి వెళ్లగా ఆయనను అచ్యుతాపురం ప్రైవేట్ ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమించడంతో ఆయనను అచ్యుతాపురం నుండి కేజీహెచ్ కు తరలించడం జరిగిందిని అచ్చుతాపురం సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆయన గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.


## రద్దు చేసిన జర్నలిస్టు చట్టాల పునరుద్దరణ చేయాలి

**– ఏపీడబ్ల్యు జే ఎఫ్ జిల్లా జర్నలిస్టులు డిమాండ్**




**అనకాపల్లి, నవంబర్ 26, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టు చట్టాలను పునరుద్ధరించాలంటూ బుధవారం అనకాపల్లిలో ఏపీడబ్ల్యు జే ఎఫ్ యూనియన్ జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. నవంబరు 26 దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో జర్నలిస్టులు కూడా సంఘీభావం తెలుపుతూ ఆర్డీవో కార్యాలయం వద్ద నిరశన కార్యక్రమం చేపట్టి వినతీపత్రం అందజేసారు. కేంద్రం రద్దు చేసిన చట్టాలలో వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ 1955, పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్ 1958 జర్నలిస్టులకు సంబంధించినవి. జర్నలిస్టుల స్థితిగతులు జీతభత్యాలు ఇతర సదుపాయాల గురించి ఈ చట్టాలు ప్రస్తావిస్తాయి. వీటి రద్దుతో జర్నలిస్టుల ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రద్దు చేసిన చట్టాలను పునరుద్ధరించకుంటే ఆందోళన కార్యక్రమాలు మరింత ముమ్మరం చేస్తామని ఏపీడబ్ల్యు జే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్, జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి కె. గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వై. నాగు, సురేష్ , కోన లక్ష్మణ్, సంజీవ్, బి. అప్పారావు, గోపాల్, దేముడు బాబు, వి.రమణ, చోడవరం పాత్రికేయులు పాల్గొన్నారు.

## రేపు పెద్ద మదిన విద్యుత్ ఫీడర్ గల గ్రామాలలో విద్యుత్ అంతరాయం



**బుచ్చయ్యపేట, నవంబర్ 26, మేజర్ న్యూస్:** మండలంలో పెద్ద మదిన విద్యుత్ ఫీడర్ లో 28వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టనున్నారు. అందువలన విద్యుత్ కి అంతరాయం ఏర్పడుతుంది అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆడారి వెంకట నాగ అప్పారావు తెలిపారు. పెద్ద మదిన విద్యుత్ ఫీడర్లో గల పెద్ద మదిన, చిన మదిన, గున్నెంపూడి, అయితంపూడి, కొండపాలెం, కేపీ అగ్రహారం, పైడం పేట గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు ఆ సమయంలో విద్యుత్తుతో కూడిన పనులు వాయిదా వేసుకోగలరని తెలిపారు.




## సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి ,నవంబర్ 26, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో సుబ్ర హ్మణ్య షష్టి సందర్భముగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, పాలాభిషేకం,తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం సుదర్శన హెూమములతో పాటు శ్రీఅనగా దేవి సహిత జయ గురుదత్త హెూమాలను నిర్వహించారు.హెూమములు కార్యక్ర మంలో మక్కువ, రాయగడ, బొబ్బిలి తదితర ప్రాంతాలకు చెంది న భక్తులు పాల్గొన్నారు.పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

## మెరుగైన ఆరోగ్య సూత్రాలను విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలి

### – ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్



**సీతానగరం, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** మెరుగైన ఆరోగ్య అంశాలపై విద్యార్థి దశ నుండే అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం అధికారి డాక్టర్ టి.జగన్ మోహన రావు పేర్కొన్నారు. సీతానగరం జెడ్.పి ఉన్నత పాఠశాలను బుధవారం వైద్య బృందంతో సందర్శించారు. ఆర్.బి.ఎస్.కె లో బాగంగా విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఎంత మందికి స్క్రీనింగ్ పూర్తి చేశారు, 4డిలు ఏమైనా గుర్తించారా అడిగి తెలుసు కొని యాప్‌లో ఆన్లైన్ నమోదు పరిశీలించారు.పిహెచ్సీ పరిధిలో మొత్తం ఎన్ని స్కూల్స్‌లో స్క్రీనింగ్ ఏమేరకు జరిగింది అని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. 4డిలు గుర్తించడంలో దృష్టి సారించాలన్నారు. కిశోర బాలికల్లో రక్తహీనత తో ఎవరైనా ఉన్నారా అని సిబ్బందిని ఆరా తీసి విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. ఆరోగ్యం అంశాలపై విద్యార్థులకు గల ప్రతిభను పరీక్షించారు.హెల్త్ స్క్రీనింగ్‌తో పాటు విద్యార్థులకు ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఐఈసి, ఫ్లిప్ చార్ట్‌లు ఉపయోగించాని సూచించారు. ఆరోగ్యానికి ప్రధానమైనది పరిశుభ్రత,పోషకాహారం అని తద్వారా రోగనిరోధకశక్తి వృద్ధి చెంది వ్యాదులు దరి చేరకుండా ఉంటాయన్నారు. విద్యార్థులందరిచే చేతుల పరిశుభ్రతపై డెమో చేయించారు. ఆరోగ్యం మెరుగు పడే సూత్రాలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని హితవు పలికారు. వైద్య, విద్యా శాఖలు సమన్వయంతో ఉంటూ విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.

## ప్రపంచంలోనే అతిగొప్ప రాజ్యాంగం

### పెట్రోలియం&సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ, కలెక్టర్ డా ఎన్.ప్రభాకర రెడ్డి






**సీతంపేట, నవంబరు 26 (మేజర్ న్యూస్) :** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిగొప్పదని పెట్రోలియం&సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ, జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. బుధవారం ఐటీడీఏలో డాక్టర్అం బేద్కర్ చిత్రపటానికి పూల మాలతో సత్కరించారు. ప్రతీఒక్కరూ భారత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాక్ అసెంబ్లీ ద్వారా రాష్ట్రస్థాయికి ఎంపికైన మరో 7 మంది జిల్లా విద్యార్దులను కూడా ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విశిష్టతను వివరించారు. మన రాజ్యాంగ పరిషత్ 1949 నవంబరు 26వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదించిందని, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని చెప్పారు. ఈ రాజ్యాంగాన్ని దేశప్రజలమైన మనము మనకే సమర్పించుకోవడం జరిగిందని వివరించారు. అందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను, అంతస్తు (హెూదా)లోను, అవకాశము లోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను మరియు అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ఠాపూర్వకముగా తీర్మానించుకొని 26 నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము అని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవర్ స్వప్నిల్ జగన్నాథ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు తోటపల్లి ఐటిడిఏ పార్క్ ప్రారంభం

### – ప్రారంభించనున్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి
### – జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి
### – హాజరుకానున్న ఎంపీపీ రామారావు తదితరులు – ఐటీడీఏ జె ఈ తిరుపతిరావు వెల్లడి






**గరుగుబిల్లి, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** తోటపల్లి కుడిమట్టి కట్ట ఆనుకుని పార్వతీపురం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన పార్కును గురు వారం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రారంభించను న్నారు. అదేవిధంగా ఈప్రారంభోత్సవ కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హాజరుకాను న్నారు. తోటపల్లి ప్రాజెక్టు కుడిమట్టి కట్ట ఆనుకుని పార్వతీపురం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్కును ఏర్పాటు చేశారు.అయితే పర్యాటకులను మరింతగా ఆకట్టుకునేలా పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి సంబంధిత అధికారులను



ఆదేశించారు. ఈ నేపథ్యంలో పార్వతిపురం ఐటిడిఏ అధికారులు పర్యాటకులను మరింత ఆకట్టుకు నేందుకు ప్రస్తుతం పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు పునరుద్ధరణ పనులు పూర్తి చేయడం జరిగిందని పార్వతిపురం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ విభాగం జూనియర్ ఇంజనీర్ తిరుపతి రావు తెలిపారు. పార్కు ప్రారంభోత్సవంతో పాటు ఆవరణలో నూతనంగా నిర్మాణం చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందని జె ఈ తిరుపతిరావు వెల్లడించారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మక్కువ, నవంబర్ 26, (మేజర్ న్యూస్) :** మక్కువలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మక్కువ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో, ఎన్ అర్జునరావు ఆధ్వర్యంలో కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం గొప్పతనం గురించి వివరించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎంపిడిఓ, ఎన్.సూర్యనారాయణ , మండల వ్యవసాయాధికారి చింతల భారతి, ఏపిఓ – శంబంగి ఈశ్వరమ్మ, మక్కువ పంచాయితీ కార్యదర్శి, బి.శ్రీనివాసరావు, పి.విలాస్, మండల పరిషత్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎన్ఆర్ జి ఎస్. సిబ్బంది, మక్కువ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** వీరఘట్టం మండల పరిధిలోని ఎంపీయుపీ స్కూల్ పాలమెట్టలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభ వెలికి తీశారు. వాళ్లకు మెమెంటోలు సర్టిఫికెట్లు ఇచ్చి ప్రోత్సహించారు అలాగే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని కొంచాడ లక్ష్మీకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ మరియు ఇతర ఉపాధ్యాయులు పద్మావతి, లక్ష్మీ, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మైనారిటీలపై దాడులు

## – రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రేగాన



**భోగాపురం, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని, కేవలం అధికార దాహంతోనే ఇలాంటి పనులు చేయడం తగదని రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం భోగాపురం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పేదవారికి వైద్య సదుపాయం కల్పించాలనే మంచి దృక్పథంతో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తే, నేడు వాటిని ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లడం ఈ కూటమి ప్రభుత్వ కుళ్ళు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎలా వేధించాలనే తపనతో ఉన్నారే తప్ప.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా నెల్లిమర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పచ్చిపాల గురునాథరావు, భోగాపురం వైస్ ఎంపీపీ పచ్చిపాల నాగలక్ష్మి. గ్రామ సర్పంచ్ ఊడికల అప్పయ్యమ్మ, మాజీ ఎంపీటీసీ ఊడికల గురువులు, పోతల సూరిపైడితల్లి, సన్యాసప్పడు, ముసలయ్య, శేషగిరి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**తెర్లాం నవంబర్ 26 (మేజర్ న్యూస్) :** 76వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు స్థానిక గ్రంథాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 49 నవంబరు 26 న రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతి ఏటా ఘనంగా వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. అందులో భాగంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ప్రతి పౌరుడు తమ స్వేచ్ఛ స్వాతంత్రయాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రతి పౌరుడు తమ బాధ్యతగా రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు .అలాగే రాజ్యాంగం నిర్మాణ కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు.

వ్యక్తి రాజ్యాంగానికి కేంద్ర బిందువు స్వేచ్ఛ సమానత్వం సౌ భ్రా తత్వం ఎదగాలని ఆత్మగౌరం కలిగి జీవిస్తూ తామే పాలకులుగా మారాలని దేశ సమగ్రత ఔ నిత్యం సాధించాలన్నది మార్గ దర్శకం రాజ్యాంగం ఎలాంటి చెడ్డవాడు చేతిలో ఉన్న అది చెడ్డగానే మారుతుందని అందుకు రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు నెమలం క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె విష్ణు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# లౌకిక వాదానికి ప్రతీక భారత రాజ్యాంగం

## – వైకాపా నెల్లిమర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పచ్చిపాల గురునాథరావు



**భోగాపురం, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని భోగాపురం మండల కేంద్రంలో నిర్వహించారు. వైకాపా నెల్లిమర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పచ్చిపాల గురునాథరావు ఆధ్వర్యంలో రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగం దేశ సార్వభౌమాధికారం, స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుతుందన్నారు. లౌకికవాదమే పునాదిగా రాజ్యాంగాన్ని డా.బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించారని తెలిపారు. భిన్న సంస్కృతులు కలిగిన వ్యక్తులను, మతాలను ఒక తాటిపైన నడిపించిన ఘనత భారత రాజ్యాంగానిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం వైస్ ఎంపీపీ పచ్చిపాల నాగలక్ష్మి. గ్రామ సర్పంచ్ ఊడికల అప్పయ్యమ్మ, మాజీ ఎంపీటీసీ ఊడికల గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు

## – మానవహక్కుల సంఘం నేషనల్ చైర్మన్ ఆర్.ప్రసాదరావు

**రామభద్రపురం, నవంబరు 26 (మేజర్ న్యూస్) :** మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మానవహక్కుల సంఘం నేషనల్ చైర్మన్ ఆర్. ప్రసాదరావు హెచ్చరించారు. మండల పరిధిలోని ఆరికతోట గ్రామంలో బుధవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మహిళల హక్కులకు భంగం కలిగితే తక్షణమే మానవహక్కుల కార్యకర్తలు రక్షణగా ఉంటారన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందించడంలో తాము ముందుంటామని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం డ్రగ్స్ పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామన్నారు. పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా మానవహక్కుల సంఘం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రానున్న రోజుల్లో మానవహక్కుల సంఘం ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మానవహక్కుల సంఘం సెక్రటరీగా భోగి సాయికుమార్ను నియమించారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల సంఘం ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ జి.సత్యనారాయణ, జనరల్ సెక్రటరీలు వెంకట్, ఎస్సీ, ఎస్టీ ప్రెసిడెంట్ కళ్యాణ్కుమార్, మహిళా వైస్లెసిడెంట్ సిహెచ్. సుభాషిణి, మండల హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు కనకల ధర్మారావు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, మానవహక్కుల నాయకులు శ్యామసుందర్, భీష్మా పాల్గొన్నారు.



# ప్రతి మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

## – డిఆర్డిఎ పీడీ శ్రీనువాస్ పాణి



**నెల్లిమర్ల, నవంబరు 26, మేజర్ న్యూస్ :** ప్రతి మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలని ప్రభుత్వం లక్ష్యంతో పని చేస్తోందని డిఆర్ డిఎ పీడీ శ్రీనివాస్ పాణి చెప్పారు. నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో మోడల్ సమైఖ్యలకు బుధవారం విజన్ బిల్డింగ్ పై మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రూ.11 కోట్లు రుణాలిచ్చినట్లు వెల్లడించారు. మహిళల ఆలోచన విధానంలో మార్పురావాలని లక్ష్యాన్ని సాధించడానికి సమయపాలన ముఖ్యమని చెప్పారు. మండల సమాఖ్యలను ఆదర్శవంతంగా తయారు కావాలంటే సరైన వ్యూహాలు అమలు చేసి వాటికి అవసరమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. సంస్థలకు కావాల్సిన అప్పులు ఎంసిపి పద్ధతిలో సభ్యులకు కావాల్సిన సమయంలో అవసరం మేరకు అందించనున్నట్లు చెప్పారు. ఇది వరకూ అవసరం లేకున్నా రుణం ఇవ్వడం జరిగేదని ప్రస్తుతం అలా కాకుండా కొత్త పద్ధతిలో అప్పులు ఇచ్చే విధానం ఈ సంవత్సరం నుంచి అమలు చేస్తున్నట్లు చెప్పారు. అందరూ చిత్తశుద్ధితో పనిచేసి ఈ ప్రణాళికలు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ డిఎ అదనపు సంచాలకులు కె సావిత్రి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎ.చిరంజీవి, వెలుగు ఎపిఎంలు విశ్వేశ్వరరావు, సురేష్, పద్మ, ఎపిఎంఎస్లు, సిసిఎస్లు, ఎల్ సిలు, అకౌంటెంట్స్ పాల్గొన్నారు.

# 200 మంది డ్రైవర్లకు ఉచిత యూనిఫారంల పంపిణీ



**బాడంగి, నవంబర్ 26 (మేజర్ న్యూస్) :** మండలంలోని కామన్నవలస గ్రామ పరిధిలోని ఐఓసీఎల్ శ్రీ సోమేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ వద్ద బుధవారం ఆటో డ్రైవర్లకు ఉచిత యూనిఫారంల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐఓసీఎల్ పెట్రోల్ బంక్ ప్రోప్రైటర్, గజరాయుని వలస ఎంపీటీసీ మరియు రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.రామభద్రపురం–బాడంగి మార్గంలో నడిచే ఆటో స్టాండ్ డ్రైవర్లు, అలాగే బాడంగి నుంచి రామభద్రపురం వైపు వెళ్లే ఆటో డ్రైవర్లకు కలిపి 200 మందికు పైగా యూనిఫారంలు పంపిణీ చేశారు. డ్రైవర్ల ఉపాధి, ప్రతిష్ట పరిరక్షణ కోసం ప్రతి సంవత్సరం దసరా పండగ సందర్భంగా యూనిఫారంల పంపిణీ చేపడుతున్నట్టు పాలవలస గౌరు తెలిపారు.డ్రైవర్ల సంక్షేమం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంపై స్థానిక ఆటో డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేస్తూ పెట్రోల్ బంకు యజమాని పాలవలస గౌరుకు కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మీపురం గ్రామంలో రైతన్న–మీకోసం ఇంటింటి ప్రచారం



**బాడంగి, నవంబర్ 26 (మేజర్ న్యూస్) :** రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు సూచించేందుకు లక్ష్మీపురం గ్రామంలో రైతన్న–మీకోసం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని బుధవారం ఎంపీటీసీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ రైతులతో నేరుగా సర్వే నిర్వహించి పంటల పరిస్థితులు, సాగు విధానాలు, అవసరమైన సేవలను అధికారులుతో కలిసి ఆయన తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. రాబోయే రబీ సీజన్లో ఆర్డిఎస్ కిట్స్ వినియోగం, ఏటీఎం మోడల్, ఏ –గ్రేడ్ విధానాలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శి, వీఏఏ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు హర్షిత ఎంపిక




**పూసపాటిరేగ, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి కబాడీ పోటీలకు మండలంలోని మండలంలోని రెల్లివలస జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన ఇజ్రోతు హర్షిత ఎంపికైంది. ఈ మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బలివాడ అప్పారావు విలేకరులకు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెల్లివలస జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఇజ్రోతు హర్షిత విజయవాడలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనగా, ఆ జట్టులో హర్షిత కూడా వీరోచితంగా జట్టు తరుపున ఆడి, గెలుపునకు జట్టులో ఒకరిగా నిలిచారు. దీనితో జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన హర్షితను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బలి వాడ అప్పారావు తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా హర్షిత కబడ్డీ టీం విజయం సాధిస్తున్న ఆశాభావాన్ని ప్రధానోపాధ్యాయుడు బలివాడ అప్పారావు వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం



**బాడంగి, నవంబర్ 26 (మేజర్ న్యూస్) :** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సిహెచ్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్యాంగ విలువలు, హక్కులు మరియు బాధ్యతల ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. దీనిలోభాగంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించగా, రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి మూల్యాలను కాపాడే బాధ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. విజయ్ కుమారి తో పాటు ఎన్ఎస్ఎస్2 ప్రోగ్రాం ఆఫీసర్ డి.సూర్యనారాయణ తదితర అధ్యాపకులు సమన్వయం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సుబ్రహ్మణ్య షష్టి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, నవంబర్ 26: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణం కోవెల సెంటర్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) పాల్గొని సుబ్రహ్మణ్య స్వామి, వల్లి–దేవసేన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. నక్షత్ర మండలి ఆధ్వర్యంలో సామూహిక సుబ్రహ్మణ్య మాల మంత్రావళి జరిగినది. ఆలయ అర్చకులు వేమకోటి ప్రసన్నకుమార్ నేతృత్వంలో పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజలు, విశేష నైవేద్యాలు సమర్పించారు. ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాలు, తేనె, పసుపు, గంధంతో అభిషేకాలు చేశారు.పూజ అనంతరం తీర్థప్రసాదం పంపిణీ చేసి, స్వామి వారి చిత్రపటాన్ని ఎమ్మెల్యే బేబీనాయనకు ఆలయ అర్చకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక శాంతికి, సంస్కృతి నిలబెట్టేందుకు ప్రధాన కేంద్రాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాలూరు శంకరరావు, పి. వెంకట రావు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా న్యాయ దినోత్సవంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రోహిణి రావు



**బొబ్బిలి, నవంబర్ 26 :** బొబ్బిలి కోర్టు ఆవరణ లో బుధవారం జిల్లా న్యాయ అధికార సంస్థ వారి ఆదేశానుసారం చైర్మన్, మండల న్యాయ సేవా కమిటీ, బొబ్బిలి వారి ఆధ్వర్యం లో బొబ్బిలి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, శ్రమతి ఎం.రోహిణి రావు ఆద్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ నెల నవంబర్ 26 తేదీ ని మొదట "న్యాయ దినోత్సవం"గా 1979లో ప్రకటించారు. అయితే, 2015 నుండి దీనిని అధికారికంగా "రాజ్యాంగ దినోత్సవం"గా ప్రకటించారు. దీనికి రాజ్యాంగ రూపకల్పనలో ముఖ్య పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు గౌరవం ఇవ్వడం కూడా ఒక కారణం. ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడం, దాని ప్రాముఖ్యతపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించడం, హక్కులు తో పాటు బాధ్యత లు ఉన్నాయని అన్నారు. అలాగే ఇదే రోజును వరకట్న వ్యతిరేక దినోత్సవం రోజు గా కూడా జరుపుకుంటారు. వరకట్న వ్యతిరేక చట్టం 1961 భారతదేశంలో వరకట్నం ఇవ్వడం లేదా తీసుకోవడం చట్టవిరుద్ధం. వరకట్న నిషేధ చట్టం రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం వివాహానికి సంబంధించి వధువు లేదా వరుడు, వారి తల్లిదండ్రులు లేదా బంధువులు ఒకరికొకరు ఇచ్చే లేదా ఇవ్వడానికి అంగీకరించే ఆస్తి, విలువైన వస్తువులు లేదా నగదు వంటివి వరకట్నం కిందకు వస్తాయి. వరకట్నం అడగడం, ఇవ్వడం లేదా తీసుకోవడం వంటివి చట్టరీత్యా నేరం. ఈ నేరానికి పాల్పడిన వారికి జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుంది. కేవలం వరకట్నం తీసుకోవడం/ఇవ్వడం మాత్రమే కాకుండా, అదనపు కట్నం కోసం భర్త లేదా అత్తింటివారు వేధింపులకు గురిచేస్తే, వారికి వ్యతిరేకంగా కఠినమైన చట్టపరమైన చర్యలు (ఐపిసి సెక్షన్ 498 ఎవంటివి) తీసుకునే అవకాశం ఉంది. ఈ సదస్సు నందు న్యాయవాదులు ఆర్‌విఎస్ఎస్ ప్రసాద్, బిఎస్ఆర్ మూర్తి, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాలి ఆదర్శ పాఠశాలలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**తెర్లాం నవంబరు 26 మేజర్ న్యూస్ :** 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు పెరుమాలి ఆదర్శ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు ముఖ్యంగా తొలిత రాజ్యాంగ రచన కమిటీ సభ్యులు చిత్రపటాలను గుర్తు చేస్తూ విద్యార్థులు ఆయా దేశ నాయకుల వేషధారణలో కనిపించిన రీతు అద్భుతం రాజ్యాంగ లక్ష్యాలు సార్వభౌమత్వం సమానత్వం స్వేచ్ఛ సోదర భావం ప్రజాస్వామ్యం సౌమ్యవాదం లౌకికవాదం గణతంత్ర రాజ్యాంగ వారు చేసిన విశిష్ట సేవలను విద్యార్థులు ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది అదేవిధంగా రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ పీఠికలో గల అంశాలను వివరించి ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం రాజ్యాంగ నిర్మాణం పై అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై తన ప్రసంగంలో కలికితురాయిలాంటి పదాలను వల్లించి అందరిని అలరించారు. అలాగే ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి రాజ్యాంగం పైన పలు ప్రసంగాలను చేశారు. స్థానిక సర్పంచి ప్రతినిధి కుచ్చర్లపాటి అప్పల నరసింహరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు స్కూలు కమిటీ చైర్మన్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి పురపాలక సంఘం-అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, నవంబర్ 26: మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బేబినాయన ఆదేశాలతో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ బాబు బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు 11 వ వార్డు కురుమెళ్ల వీధి యందు కురుమెళ్ల మనోహర్ ఇంటి నుండి ఎం. మాధవ రావు ఇంటి వరకు సి సి రోడ్డు నిర్మాణం చేయుటకు అంచనా వ్యయం 10 లక్షలు( 15 వ ఫైనాన్స్ నిధులు), 29వ వార్డు బిగ్ సి షో రూమ్ నుండి రమణమ్మ ఇంటి వరకు మరియు షైక్ బీబీ ఇంటి వరకు సి సి రోడ్డు నిర్మాణంచేయుటకు 2.90 లక్షలు( జనరల్ ఫండ్ నిధులు),27 వార్డు ఆల్వార్ వీధి యందు ఎస్. జగన్నాధం ఇంటి నుండి డి.అప్పయ్యమ్మ ఇంటి వరకు సి సి డ్రైన్ నిర్మాణం చేయుటక 2.95 లక్షలు (జనరల్ ఫండ్ నిధులు) మంజూరయ్యాయి. బొబ్బిలి పట్టణ అభివృద్ధికి శంఖుస్థాపన చేసిన పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్లు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కిరణ్ కుమార్,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ.ఎస్.కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్‌లు, ఇతర వార్డు పెద్దలు మరియు టి.డి.పి నాయకులు హాజరయ్యారు.

## ఏపీఎన్‌జిఓ నెల్లిమర్ల తాలుకా యూనిట్ అధ్యక్షులుగా దనుంజేయ్




**నెల్లిమర్ల, నవంబరు 26, మేజర్ న్యూస్ :** ఏపీ గెజిటెడ్ అండ్ నాన్ గెజిటెడ్ అఫీసర్స్ అసోసియేషన్ నెల్లిమర్ల తాలుకా యూనిట్ అధ్యక్షులు కె ధనుంజేయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెల్లిమర్ల మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం సంఘం కార్యవర్గానికి ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అధికారిగా వై.ఆనంద్, సహాయ ఎన్నికల అధికారులుగా ఎం.శ్రీనువాసరావు, పరిశీలకులుగా స్వప్న, ఆదిలక్ష్మి వ్యవహరించారు. తాలుకా యూనిట్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులు కె.ధనుంజేయ్, ప్రధాన కార్యదర్శి ఎం మోహన్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్ సురేష్, వైస్ ప్రెసిడెంట్లు సూర్యనారాయణ రాజు, కె.రామకృష్ణ, జి ఉమామహేశ్వర రావు, ఎం.నారాయణరావు, వి.చందన, సహాయ కార్యదర్శులు ఎం హరిప్రసాద్, ఎం శ్రీను, ఎం శ్రీనువాసరావు, ఎ మాధవి, ఎ అశోక్, సిహెచ్ వాసుదేవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఏపీఎన్ జీఓ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు రాజగోపాల్ మాట్లాడుతూ సంఘం ఏర్పాటు ఆవశ్యకత గురించి వివరించారు. ఉద్యోగులు సంఘటితంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చని చెప్పారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి ఐఆర్, పిఆర్ సి ప్రకటించలేదన్నారు. మన అసోసియేషన్ గెజిటెడ్ అధికారులు కలవడం శుభపరిణామమని చెప్పారు. సంఘం ద్వారా అన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కెబి శ్రీను, మెడికల్ ఆఫీషర్ శిరీష, ఆక్వబ్, సబ్ రిజిస్టర్ కె.రాజు, ఎస్ టిఓ వాసు, లెంక తౌడు, బంగారురాజు, యర్రా రమణ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలి




**చీపురుపల్లి నవంబర్ 26 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ అభివృద్ధి అధికారి కొత్తకోట హేమసుందరరావు కోరారు. గరివిడి మండలం కొండ లక్ష్మీపురం గ్రామంలో అనంతరం గ్రామంలో బుధవారం జరుగుతున్న రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీలు, పథకాలను వివరించారు. కాగా గ్రామంలో ఐవిఆర్ఎస్‌శానిటేషన్ పంచాయతీ సందర్శనలో భాగంగా పంచాయతీని సందర్శించారు. గ్రామంలో త్రాగునీరు సరఫరా, ఓహెచ్ఆర్ఎస్‌లు నిర్వహణ, ఎస్‌డబుల్యాపీసి షెడ్ నిర్వహణ పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న రోజువారి చెత్త సేకరణ జరుగుతున్న విధానాన్ని ప్రజలను అడిగి తెలుసుకన్నారు. అనంతరం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం ను సందర్శించి పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నట్టు ఆయన తెలిపారు. సచివాలయంలో రికార్డులు, రిజిస్టర్ లు నిర్వహణ చేస్తున్న విధానం, ఏవేవి ఎలా చేస్తున్నారు, ఇంకా హౌసింగ్ కావలసిన వారి వివరాలు సర్వేను వేగవంతం చేయమని సూచించినట్టు చెప్పారు. ఆయనతో పాటు ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్లో ఇద్దరికి జైలు శిక్ష



**రామభద్రపురం, నవంబరు 26 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఇద్దరికి జైలు శిక్ష విధించినట్టు ఎస్ఐ వెలమల ప్రసాద్ తెలిపారు. ఆరికతోట గ్రామానికి చెందిన పి. అచ్యుతరావుకు ఏడు రోజులు, జిలికవలస గ్రామానికి చెందిన పాపారావుకు మూడు రోజులు జైలు శిక్ష విధిస్తూ సాలూరు మ ఎన్సిఫ్ మెజిస్ట్రేట్ హర్షవర్ధన్ తీర్పు వెళ్లడించినట్టు తెలిపారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





చీపురుపల్లి నవంబర్ 26 మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని దళిత సంఘాల నేతలు, తెలుగుదేశం, వైసీపీ నాయకులు పలుచోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని లావేరు రోడ్డు సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు, మండల వైసీపీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత సంఘాల నేతలు రాజకీయ నేతలు పాల్గొన్నారు.

**మెట్టపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో... :** ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే రాజ్యాంగ విలువలను తెలుసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మెట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులంతా మానవహారంగా ఏర్పడి వేడుకల్లో భాగంగా నినాదాలు చేసి, ప్రత్యేక లోగోలతో పలువురుని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పెదనడిపల్లిలో రాజ్యాంగ దినోత్సవ మానవహారం :** మండలంలోని పెదనడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యార్థులు మానవహారంగా ఏర్పడిన దృశ్యం పలువురిని ఆకట్టుకుంది. ఇంచార్జ్ హెచ్ఎం వి వి ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం 76వ ఆకృతిని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, ఎస్సే రైటింగ్, డివైడ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఘనంగా సుబ్రమణ్యం స్వామి సస్టి పూజలు





**తెర్లాం, నవంబరు 26 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని టెక్కలి వలసలో వెలిసిన సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి పూజలు బుధవారం ఘనంగా జరిగాయి. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి తండోప తండాలుగా భక్తులు తరలి వచ్చారు. ఆలయ ధర్మకర్త ఎస్.సాసిభూషణా రావు కల్యాణి దంపతుల అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేద పండితులు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ మంత్రోచ్చారణ ద్వారా సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలను ప్రతిష్టించి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. తొలుత భక్తుల తాకిడి అధికం కావడం.తో స్థానిక ఏ.ఎస్.ఐ. భాస్కర రావు తమ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా భక్తులను అదుపు చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ప్రతిఏటా కార్తీక మాసం ముగిసిన వెంటనే జరుగు సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భక్తజనుల కోర్కెలు తీర్చే తండ్రిగా సుబ్రహ్మణ్య స్వామి కొలిచి వారి మ్రొక్కులను తీర్చుతున్న నమ్మకంతో భక్తుల సందడే సందడి మారిందని చెప్పక తప్పదు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన జేసీ

**ఈ అవకాశం సంతృప్తిని ఇచ్చింది : జే సీ సేతు మాధవన్.!**

**విగ్రహ ఆవిష్కరణపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్వో, ఆర్డీఓ.!**



**మెరకముడిదాం నవంబర్ 26 మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయనిపుణుడు, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మెరకముడిదాం మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని ఉన్నారు. ఈ అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఎమ్మార్వో ఆకుల. సులోచన రాణి, ఆర్డీఓ సత్య వాణి మాట్లాడితూ అంబేద్కర్ విగ్రహావిష్కరణ లో తాము పాల్గొనడం పట్ల హర్షం చేశారు. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా తెలియజేశారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని జన్మించిన అంబేద్కర్ బాల్యం నుంచే సామాజిక వివక్షత, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారు. బొంబాయి వెళ్లి విశ్వవిద్యాలయం నుండి పట్టబద్రులై భారతదేశంలో న్యాయ శాస్త్రం, రాజకీయాలు, ఆర్థిక శాస్త్రం, సామాజిక శాస్త్రాలపై లోతైన అధ్యయనం చేసి 32 డిగ్రీలను పూర్తి చేసారు. అనగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ జీవితాన్ని అంకితం చేశారు. అంటరానితనం కులతత్వం సామాజిక అసమానతలను వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేశారు. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర చాలా ముఖ్యమైనది. బాబాసాహెబ్ అంబేద్కర్ మొట్టమొదట న్యాయశాఖ మంత్రి గానూ, భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గారు పనిచేశారు. దళితులు ఆరాధ్య దైవంగా కొలిచే ఈయన అస్పృశ్యతకు, సామాజిక అసమానతులకు వ్యతిరేకంగా జీవితాన్ని అర్పించారు. ఆయన నాయకత్వంలో రూపొందించిన" భారత రాజ్యాంగం "పౌరులందరికీ సమాన హక్కులు కల్పించింది. 1990లో ఆయనకు భారతరత్న పురస్కారం లభించింది. ఇంతటి మహనీయుని విగ్రహావిష్కరణలో పాల్గొనడం సంతృప్తినిచ్చిందని ఉపాధ్యాయులు మిరియాల. కృష్ణారావు మాస్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ఆకులు సులోచన రాణి రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి సత్యవాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు, ఉప తహసిల్దార్ బి. ప్రేమ్ కుమార్, సి యస్ డి టి నాగలక్ష్మి, ఆర్ యస్ డిటి బిటిఆర్ నాయుడు ఏఎస్ఓ యు. సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు మిరియాల కృష్ణారావు మాస్టారు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, అందరు వీఆర్వోలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఘన నివాళులు

**– పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంభంగి**



**బొబ్బిలి, నవంబర్ 26: మేజర్ న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరిస్తూ బుధవారం మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు నివాళులు అర్పించారు.ఈ మేరకు రాజ్యాంగ దినోత్సవాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, మాజీ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ చోడిగంజి రమేష్ నాయుడు కౌన్సిలర్‌లు పాలవలస ఉమా,రాములు వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగమే దేశానికి అత్యున్నతం

**ప్రతివారు రాజ్యాంగాన్ని గౌరవించాలి : కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు**



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** దేశానికి రాజ్యాంగమే ఉన్నతమైనదని ప్రతివారు రాజ్యాంగాన్ని గౌరవించాలని ఆంగ్ల భాష ఉపాధ్యాయులు ,కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు బుధవారం నాయుడువలస పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రచనా శిల్పి డాక్టర్ బి అర్ అంబెడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కారుణ్య సంస్థ చైర్మన్ జె సి రాజు విద్యార్థులకు సంభందించి సమకూర్చిన సంక్షిప్త రాజ్యాంగ ప్రతులను విద్యార్థులకు పంపిణీ చేశారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ 1949 నవంబర్ 26 న రాజ్యాంగ ముసాయిదా ను ఆమోదించిన రోజుగా భారత రాజ్యాంగం దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు..అనంతరం హెచ్ ఎమ్ వేణు విద్యార్థులు ,ఉపాధ్యాయులచే రాజ్యాంగ పీఠికను చదివించి ,ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజమ్మ, జగదీశ్వరి, కృష్ణం నాయుడు, ఎన్వి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు



**భోగాపురం, మేజర్ న్యూస్ :** భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పూసపాటిరేగ మండల పరిధిలో ఉన్న గతంలో గొలుసు దుకాణాలలో పట్టుబడిన నిందితులను, అదేవిధంగా గొలుసు దుకాణాలకు కారకులైన అనుమానిత వ్యక్తులను స్థానిక కార్యాలయంలో ఉన్న తాసిల్దార్ ఎన్.వి.రమణ వద్ద బుధవారం హాజరు పరిచినట్లు ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ కార్యాలయ సమాచారం మేరకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాథుడు ఆదేశాల మేరకు మండలంకు చెందిన ఇది వరలో బెల్ట్ షాపులు నిర్వహించి కేసులు నమోదైన వ్యక్తులను అదేవిధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారన్న అనుమానిత 10 మంది వ్యక్తులను అండర్ సెక్షన్ 128, 129 చట్టం 2023 ప్రకారం ఒక సంవత్సర కాల పరిమితిలో మరలా బెల్ట్ షాపులు నిర్వహించి కేసులు నమోదైనచో లక్ష రూపాయల అపరాధ రుసుము చెల్లించుట లేదా జైలు శిక్ష అంగీకారం పై బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ స్పష్టం చేశారు.

## మీడియా ప్రతినిధులకు ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం



**పార్వతీపురం,నవంబర్ 26, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి సూచనల మేరకు మీడియా ప్రతినిధులు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ఎస్. భాస్కరరావు ప్రకటనలో తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ పర్యవేక్షణ లో పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రేపు అనగా గురువారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక ఉచిత వైద్య శిబిరంలో నేత్ర పరీక్షలు నిర్వహించి దృష్టి దోషం,అంతరకుసుమం (కేటరాక్ట్), టెరీజియం (కొయ్యకండ), గ్లకోమా (నీటికాసులు) ఇతరత్రా కంటివ్యాధులకు పరీక్షలు నిర్వహించి దృష్టి దోషం ఉన్నవారికి ఉచితంగా కళ్లజోళ్లు మరియు కేటరాక్ట్, టెరీజియం వున్న వారికి ఉచితంగా జర్నలిస్టు ఆరోగ్య స్కీమ్ ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డా సూర్య కౌశిక్, నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి కార్యక్రమ ఏర్పాట్ల పర్యవేక్షణ చేస్తారన్నారు.

## శ్రీ సూర్య పీఠంలో భారీ అన్న సమారాధన ఇరుముడి కార్యక్రమాలు





**పార్వతీపురం, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** శ్రీ సూర్య పీఠం సన్నిధానంలో మండల దీక్ష పూర్తి చేసుకున్న శ్రీ అయ్యప్ప స్వామి దీక్షాపరులైన భక్తులచే ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 2000 మందికి శ్రీ సూర్య పీఠం ముందు భాగాన గల సయోధ్య మైదానంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్థాన మంటపంలో ఇరుముడి కార్యక్రమం బాల భాస్కర ఋషి వాటికలో పూజా దీక్ష కార్యక్రమాలు నిర్వహించారు. అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆశీస్సులతో నాగేశ్వర స్వామి గురు స్వామి, శ్రీనివాస గురుస్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.వై. సంతోష్ స్వామి, రాగోలు శ్రీనివాస స్వామి దీక్ష వసరులు సమకూర్చగా అన్నదాన కార్యక్రమం స్వాములందరూ సమిష్టిగా నిర్వహించారు. అనంతరం శబరిమలేశుని దర్శనానికి యాత్రగా బయలుదేరారు.

## గ్రంథాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**– గ్రంథాలయ నిర్వాహకులు మధుసూధనరావు**



**గరుగుబిల్లి, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో బుధవారం 76 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి శాఖ గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో గ్రంథాలయ నిర్వాహకులు మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం మనందరికీ స్ఫూర్తిదా యకమని విద్యార్థులకు తెలియజే శారు.అదే విధంగా భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనని విద్యా ర్థులకు వివరించారు.విద్యార్థులు చక్కగా చదువుకుని ఇటు పాఠశా లకు అటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం





**పార్వతీపురం, నవంబరు 26, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగింది. ముందుగా ఎఓ ఎన్.చిన్నారావు, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ జి.శ్రీరామామూర్తి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ వై .జయలక్ష్మి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయ ఎఐఐఇ గజపతి రావు, వివిధ శాఖల సిబ్బంది భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సూపరింటెండెంట్ జి.శ్రీరామా మూర్తి, అందరిచేతాప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను, అంతస్తు (హోదా)లోను, అవకాశములోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను,అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ఠాపూర్వకముగా తీర్మానించుకొని 26 నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఐ&పీఆర్ కార్యాలయపు సిబ్బందిపాల్గొన్నారు.

# ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** శాఖా గ్రంథాలయం లో భారత రాజ్యాంగ 76వ దినోత్సవం ఘనంగా జరిగింది.స్థానిక శాఖా గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు మరియు అడ్మిన్ శివ కుమార్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్ర పటం నకు పూల దండ వేశారు.అంబేద్కర్ గారు రాజ్యాంగం భారత దేశం లో సాధారణ పౌరుడు నుంచి రాష్ట్రపతి వరకు, గ్రామ వార్డ్ మెంబర్ మొదలు కొని దేశానికి ప్రధానమంత్రి వరకు,న్యాయ వ్యవస్థ లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వరకు ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిందే , ప్రపంచంలోనే అత్యంత ఉన్నత మైన భారత రాజ్యాంగం రూప శిల్పి భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని స్మరించుకుంటూ 76 వ రాజ్యాంగ దినోత్సవం స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగము ముసాయిదాని 1949 నవంబరు 26 న ఆమోదించింది.

ఈ రాజ్యాంగం అమలు లోకి వచ్చింది 1950 జనవరి 26 ఆరోజుని మనం ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం. రాజ్యాంగ దినోత్సవాన్ని ముగిసే వేడుకగా మిగిలిపోకుండా నిరంతరం మన మదిలో మెదిలేలా చర్యలు చేపట్టాలి. రాజ్యాంగ లోని ప్రధాన అంశాలైన పీఠిక, ప్రాథమిక హక్కులు ,ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలను పాఠ్యాంశాలుగా చేర్చాలి. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ శివకుమార్,సీనియర్ పాఠకులు ఉరిటి పకీరు రావు, శ్యామల రావు, మధుసూదన రావు, సింహాచలం, ఇంచార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రావివలస సచివాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావి వలస గ్రామంలోని సచివాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటంకు పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు.అనంతరం పంచా యతీ కార్యదర్శి శశి భూషణ రావు తోపాటు గ్రామ సచివాలయం సిబ్బంది భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని,సర్వసత్తాక, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవ దానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను అంతస్తు (హోదా)లోను అవకాశంలోనూ సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవ మును జాతి ఐక్యతను అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్య నిష్ఠా పూర్వకముగా తీర్మానించుకుని 26 నవంబర్ 1949లో మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటు న్నామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తవలసలో పొలం పిలుస్తుంది





**సీతానగరం నవంబర్ 26 మేజర్ న్యూస్ :** మండలం కొత్తవలస గ్రామం లో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మేరకు వేప నూని ఉపయోగం గురించి రసాయన ఎరువుల . పురుగు మందుల వాడకం తగ్గించేందుకు అవగాహన రైతులకు కల్పించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పంటలో రసం పీల్చే పురుగులు, లద్దె పురుగులు, కాండం తొలుచు పురుగుల నివారణకు వేప నూనె ఎంతో ప్రయోజనం చేకూర్చుతుంది. లీటరు నీటికి 5 మిల్లీ లీటర్ల వేప నూనెను కలిపి మొక్కలపై స్ప్రే చేస్తే ఆ వాసనకు ఆడ రెక్కల పురుగులు గుడ్లు పెట్టడానికి అవకాశం లేకుండా చేయడంతో పాటు పెట్టిన గుడ్లను పొదగకుండా చేస్తుంది. గుడ్డు నుంచి వచ్చే లార్వాను సమర్థవంతంగా అరికడుతుంది. పంటలో రెక్కల పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలి. పురుగు ఉధృతిని బట్టి స్ప్రే చేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చునని అధికారులు సూచిస్తున్నారు. పంటలను ఆశించే గొంగళి పురుగుపైన స్ప్రే చేస్తే ఆ పురుగు తర్వాత దశను చేరుకోలేక చనిపోతుంది. మొక్కజొన్న పంటలో వచ్చే కత్తెర పురుగు పంటలను ఆశించి తీవ్రంగా నష్ట పరుస్తుంది. దీని నివారణకు పది వేల పీపీఎం అజాడిరక్టిన్ను స్ప్రే చేస్తే పరుగు అదుపులోకి వచ్చి దిగుబడి తగ్గకుండా ఈ వేప నూనె ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక రైతుల తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఘనంగా జరిగిన రాజ్యాంగదినోత్సవ కార్యక్రమం



**పార్వతీపురం రూరల్ నవంబర్ 26 మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బుదవారంనాడు ఉన్నత విద్యా మండలి ఆదేశాలు మేరకు కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవంను నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షత ఏడుగురు సభ్యులతోఏర్పడిన డ్రాఫ్టింగ్ కమిటీ ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు సేకరించి రాసిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభచే ఆమోదించబడినదని, 1950 జనవరి 26 నుండి అమలలోకి వచ్చిందన్నారు.

భారతరాజ్యాంగం ప్రవేశకతో ప్రారంభమైనదని తెలిపారు. భారతరాజ్యాంగం ప్రపంచంలో అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగమని, అత్యున్నతమైన వ్యవస్థగా కొనియాడారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కళాశాల అధ్యాపకులతోనూ, విద్యార్థిని విద్యార్థులతో "భారత ప్రజలమైన మేము భారతదేశంలో సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రరాజ్యముగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయన్యాయాన్ని ఆలోచనలోనూ, భావప్రకటనలోను, విశ్వాసములోనూ, నమ్మకంలోనూ, ఆరాధనలోను, స్వేచ్ఛను స్థితిగతులలోనూ, అవకాశాలలోనూ, సమానత్వాన్ని చేకూర్చుడానికి, అందరిలో వ్యక్తిగౌరవాన్ని జాతీయసమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతత్వాన్ని పెంపొందించడానికి 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌లో తీర్మానం చేసుకొని శాసనముగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము" అని ప్రతిజ్ఞ చేయించారు.

రాజ్యాంగఅంగాలైన ప్రజలు,ప్రదేశం,ప్రభుత్వం, సార్వభౌమాధికారం గూర్చి వివరించారు.లిపారు. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రరాజ్యముల గూర్చి, ప్రపంచ దేశాలనుండి రాజ్యాంగాల నుండి సేకరించిన ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు,ఆదేశిక సూత్రాలు, అత్యవసర పరిస్థితులు తదితర అంశాలను గూర్చి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి భారత రాజ్యాంగ దినోత్సవ ఆవిష్కతను, ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం గుండెవంటిదని చెప్పారు.

వైస్ ప్రిన్సిపాల్&ఐక్యూఏసి కో ఆర్డినేటర్ బలగ శాంతకుమారి ,సీనియర్ లెక్చరర్ కె రోజా,అధ్యాపకులు ఎన్.సత్యనారాయణ,కొత్తాడ శంకరరావు, ఎం.సౌజన్య, పొలిటిక్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు బంకురు తిరుపతిరావు, ఎం.రమేష్,వైకుంఠరావు, ఎం.ఎల్లం నాయుడు, గుప్తా, కె.శ్రీనివాసరావు,శంకరరావు, పల్గునరావు, ఎన్ వెంకటరమణ, ఉమామల్లేశ్వరి, గౌరీశంకర్రావు, టి కిషోర్ కుమార్,నరేంద్ర, జగదీశ్వరరావు, హేమసుందరరావు, డాక్టర్ శంకరరావు, గణేశ్ కుమార్, మాధవనాయుడు, వాసు, సురేష్, నవీన్ కుమార్లు,కళాశాలవిద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను, పలు రకాల పోటీలను నిర్వహించారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు : రీజనల్ టెక్నికల్ అధికారి జి.హేమసుందర్





**గరుగుబిల్లి, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవ సాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధిం చవచ్చని రీజనల్ టెక్నికల్ అధికారి జి హేమసుందర్ అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలో రబీ సీజన్ కు సంబంధించి డ్రై సోయింగ్ విధానంలో మినుము పంటలో బహుళ పంటలు సాగుపై ప్రకృతి వ్యవసాయ గ్రామాల రైతుల పొలాల్లో రైతులకు అవగాహన కల్పించారు. రబీ డ్రై షోయింగ్ విధానంవలన, నేలలో సేంద్రియ కార్బనం పెరుగుతుందన్నారు.నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని మరియు బహుళ పంటలు వలన నేలను కప్పి ఉంచి 365 రోజులు పంటలు సాగు సులభం మరియు అదనపు ఆదాయం వస్తుందని రీజనల్ టెక్నికల్ అధికారి జి హేమసుం దర్ తెలిపారు.రైతులు అందరికి ఈ విధానంలో సాగు చేయాలని తెలి పారు.అలాగే నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్ లో భాగంగా ఈ సంవత్సరం తీసుకోవటం జరిగింద న్నారు. రైతులకు రబీ డ్రై షోయింగ్ గూర్చి వివరించడం కిట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రైతన్న సేవలో మీ కోసం అనే కార్యక్రమంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన కొత్త గ్రామాలలో ప్రతి రైతు తమకున్న విస్తీర్ణం లో కనీసం 0.50 సెంట్లు అయిన ప్రకృతి వ్యవ సాయం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ గొల్లు అన్నపూర్ణ, తిరుపతిరావు, పోలినాయుడు,వెంకటనాయుడుతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మా బ్రతుకులు మారేదెప్పుడు..?

- కొటికిపెంట నిర్వాసితుల తీవ్ర ఆందోళన
- రాజకీయాలకు అతీతంగా ఆదుకోవాలి
- మంత్రిని కోరిన సర్పంచ్ అప్పలనాయుడు



**పాచిపెంట,నవంబర్ 26, మేజర్ న్యూస్ :** గత రెండు దశబ్దాలు క్రితం పెద్దగెడ్డ జలాశయం నిర్మాణంలో సర్వస్వం కోల్పోయిన మా పంచాయతీ ప్రజలకు న్యాయం చేయాలని కొటికి పెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, నిర్వాసితులు కలిసి గ్రామ సమీపములో తీవ్ర ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చే ప్రభుత్వం ఇచ్చే లక్షా 80000 రూపాయలు చాలదని మరో లక్ష రూపాయలు అదనంగా కలిపి పక్కా గృహాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారంతా అధికారులను కోరారు. బుధవారం నాడు ఆయన సుమారు 100 నిర్వాసితులతో కలిసి వారి సమస్యలపై ఎంపీడీఓ బీ వి జే పాత్రో కు మెమోరాండం అందించారు.

అనంతరం తీవ్ర ఆందోళన చేపట్టారు. 2005 సంవత్సరంలో జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయామని దాని నిమిత్తం మాకు వేరే దగ్గర 18 ఎకరాలు స్థలము ఇల్లులు నిర్మాణం కోసం చూపించారని, కానీ ఇంతవరకు వాటిలో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని నిర్వాసితులు అధికారులకు తెలియజేశారు. 19 ఏళ్ల క్రితం నుంచి తాము నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వాలు మారినా మా సమస్యలు తీరలేదని మా సమస్యలు తీరాలంటే తెలుగుదేశం ప్రభుత్వం మంత్రి సంధ్యారాణి స్పందించి తగు న్యాయం చేయాలని కోరారు. ఇల్లులు నిర్మించే స్థలం వద్ద నిర్వాసితులు ఆందోళనకు దిగారు. వెంటనే మంచినీటి సౌకర్యము, పాఠశాల భవన నిర్మాణము, రహదారులు నిర్మాణం చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో రోడ్లు, సచివాలయ భవనం నిర్మాణం, వెల్నెస్ సెంటర్, రైతు భరోసా నిర్మాణం చేపట్టారని కానీ నిర్వాసితులు ఇల్లు నిర్మాణం కోసం 1,50,000 రూపాయలు మంజూరు చేస్తామంటే నిర్వాసితులతో కలిసి తానే అడ్డుకున్నాని స్పష్టం చేశారు. ముఖ్యంగా హరిజన ప్రజలు పాత కొటిక పెంట గ్రామంలో పురిపాకలు శిథిలావస్థకు చేరుకున్నాయని విషసర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయని వెంటనే నిధులు మంజూరు చేసి ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని నిర్వాహస్తులు తోపాటు సర్పంచు విలేకరులు ముందు తమ గోడు వినిపించారు. మాకు ఎవరు మంచి చేస్తే వారి వెంటే ఉంటామని ప్రస్తుత ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని వారంతా మంత్రి సంధ్యారాణిని కోరారు. ఇటీవల ఒక మీటింగులో మంత్రి సంధ్యారాణి నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఆమె స్పందించి మా బ్రతుకులు మారే విధంగా చర్యలు చేపట్టాలని సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురులో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ వి.హరగోపాల్ పుష్పమాల అలంకరణ చేసి నివాళి అర్పించారు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెలమల అప్పారావు రాజ్యాంగ పీఠికను చదివి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పడడానికి గల కారణాలు వివరిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీ నవంబర్ 26ను ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పైలా శంకర్రావు గోవిందరావు విజయ్ కుమార్ నాయుడు,గిరిబాబు ఇతర అధ్యాపకులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**సీతానగరం నవంబర్ 26 మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలో దాదాపు అన్ని ప్రభుత్వ పాఠశాలల. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కళా శాల ప్రిన్సిపాల్ దాలి నాయుడు అలాగే సీత నదుల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఇల్లా ప్రసన్న లక్ష్మి పుష్పమాల అలంకరణ చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి విద్యార్థులు చే ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి తో డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ వేషధారణప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అధ్యాపకులు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పడడానికి గల కారణాలు వివరిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీ నవంబర్ 26 ను ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం గా నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్



**పాచిపెంట, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** పాచిపెంట మండలం పెద్దవలస పంచాయతీ చెందిన మంచాల లక్ష్మణరావు ఫీల్డ్ అసిస్టెంట్ బుధవారం గుండుపోటుతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పెద్దవలస పంచాయతీ పెద్దవలస ఫీల్డ్ అసిస్టెంట్ గా మంచాల లక్ష్మణరావు గత కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం యధావిధిగా ఉపాధి హామీ పథకం పనులు నిమిత్తం జీడిమొక్కల సర్వే కోసం వెళ్లి విధుల్లో ఉంటుండగా ఆకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈయనకు భార్య కుమార్తె ఉన్నారు. కుమార్తె ఇంజనీరింగ్ నాలుగవ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. భర్త మంచాల లక్ష్మణరావు మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. భార్య కుమార్తె మరియు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరు అయ్యారు. మృతుడు మంచాల లక్ష్మణరావుకు పాచిపెంట మండల ఎంపీడీవో బివిజె పాత్రో, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ఏపీవో సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు నివాళులు అర్పించారు.

## విచారణా అధికారి మణికుమార్ని మార్చండి

### – దళిత సంఘాలు డిమాండ్



**సీతంపేట నవంబర్ 26, మేజర్ న్యూస్ :** ఏపిఓ చిన్నబాబు, డిడి అన్నం దొర లను రక్షించాలని చూస్తున్న విచారణ అధికారి మణికుమారి ట్రాకర్ జనరల్ మేనేజర్ తక్షణమే మార్చాలి.దళిత ఆదివాసీ ప్రజా సంఘాలకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విచారణ వాయిదా వేయడం అంటే ఇరువురు అధికారులను రక్షించాలని దుర్బుద్ధితో విచారణ అధికారి ప్రయత్నిస్తున్నారని దళిత నాయకులు ఆరోపిస్తున్నారు. ఐటీడీఏలో అవినీతి, అక్రమ బదిలీలు, నిధులు దుర్వినియోగంపై దళిత ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు సీతంపేట ఐటిడిఎ లో విచారణ కోసం దళిత ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో హాజరైన నాయకులను ఎటువంటి ముందస్తు సమాచార లేకుండా విచారణ వాయిదా వేయడం అంటే ఒకరకంగా దళితులను అవమానించడమే అవుతుందని దళిత సంఘాల జెఎసి నాయకులు అభిప్రాయపడ్డారు, ట్రైకర్ జెనరల్ మేనేజర్ మొదటి నుంచి ఏపీఓ , డిడి లను ఎలా కాపాడాలో అని ఊహరచనలో బాగానే పథకం ప్రకారం విచారణ వాయిదా వేయడం జరిగినదని అన్నారు, మాకు మణికుమార్ పై మాకు నమ్మకం లేదని, వేరే అధికారితో విచారణ చేపట్టాలని, వారం రోజుల తర్వాత విచారణ వేయాలని దళిత సంఘాల డిమాండ్ చేశారు ఎటువంటి టెండర్ నోటిఫికేషన్ లేకుండా లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారని, అలాగే జునైల్ కోర్టు ఉత్తర్వులు వ్యతిరేకంగా ఆశ్రమ పాఠశాలల్లో ముఖ్యంగా బాలికలు పాఠశాలలో మగ ఉపాధ్యాయులను నియామకాలు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.... ఈ కార్యక్రమంలో దళిత ఆదివాసీ ప్రజా సంఘాల జెఎసి జిల్లా కన్వీనర్ దుర్గాసి గణేష్ కులనిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు రాకోటి రాంబాబు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కోత ధర్మారావు అంబేద్కర్ చైర్ సాధన సమితి జిల్లా కన్వీనర్ టి.రమణ పాల్గొన్నారు.

## జోగంపేట గ్రామంలో రైతన్న-మీకోసం ఇంటింటి ప్రచారం



**సీతానగరం, నవంబర్ 26 (మేజర్ న్యూస్) :** రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు సూచించేందుకు జోగంపేట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ బొమ్మినయిని లక్ష్మణరావు ఆధ్వర్యంలో మంగళవారం రైతన్న-మీకోసం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ రైతులతో నేరుగా సర్వే నిర్వహించి పంటల పరిస్థితులు, సాగు విధానాలు, అవసరమైన సేవలను అధికారులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. రాబోయే రబీ సీజన్లో ఆర్డీఎస్ కిట్స్ వినియోగం, ఏటీఎం మోడల్, ఏ-గ్రేడ్ విధానాలను అమలు చేయాలని సూచించారు. ప్రకృతి అసోసియేటర్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం అవలంబించడం ద్వారా పెట్టుబడులు గణనీయంగా తగ్గి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు గ్రామ పెద్దలు. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**సీతానగరం నవంబర్ 26 మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని పాఠశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారని ఎంఈఓలు సూరిదేముడు వెంకటరమణలు తెలిపారు. ముందుగా రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షులు, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగం దినోత్సవం గురించి,అంబేద్కర్ సేవలు గురించి వక్తలు తెలిపారు. రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల వ్యవధిలో పూర్తిచేసి 1949 నవంబర్ 26న ఆమోదించి, 1950జనవరి 26నుండి అమలులోకి తెచ్చారని తెలిపారు. రాజ్యాంగ పీఠకను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసిప్రతిజ్ఞను చేయించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంతోపాటుమాక్ అసెంబ్లీ, క్విజ్ కార్యక్రమాలను నిర్వహించామని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇళ్లా ప్రసన్న లక్ష్మి తెలిపారు.

## పనితీరు మెరుగు పరుచు కుంటారా... పక్క మండలాలు వెళతారా

**– అధికారులకు పరోక్షంగా హెచ్చరించిన ఎమ్మెల్యే జగదీశ్వరి – ఎంఎల్ఏ జగదీశ్వరి ఆగ్రహంతో ఉపాధి హామీలో ప్రక్షాళన**

**– టెక్నికల్ అసిస్టెంట్ ను దుమాకు సరెండర్ చేసిన ఎంపీడీవో – అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎమ్మెల్యేకు తెలియజేసిన..ఎంపీపీ రామారావు**



**గరుగుబిల్లి, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి మండలంలోని పలు శాఖల అధికారులు ఆడిందే ఆటగా... పాడిందే పాటగా వ్యవహరి స్తున్నారని ఇకపై పనితీరు మెరుగు పరుచుకుంటారా లేదా పక్క మండ లాలు వెళతారో మీరే తేల్చుకోవాలని కురుపాం నియోజకవర్గం శాసనస భ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పరోక్షంగా అధి కారులకు హెచ్చరికలు జారీ చేశారు.గడిచిన మూడు రోజుల క్రితం మండల పరిషత్తు అభివృద్ధి కార్యాల యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశములో ప్రజా ప్రతినిధులు అంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), సంతోషపురం సర్పంచ్ అంబటి తవిటి నాయుడు (రాంబా బు)తదితరులు తీసుకువెళ్లారు. పలు శాఖల అధి కారులు పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులు అంటే లెక్క లేనితనంగా ఉన్నారని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ జగదీశ్వరి మండల అధికారులు ప్రజా సమస్య ల పరిష్కారంపై దృష్టి సారించాలి... ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజల మన్ననలను పొందాలని తప్ప ఏదో మొక్కుబడిగా మరియు కాలక్షేపంగా ఉద్యోగాలు చేస్తామంటే ఇకపై కుద రదు.అధికారులు పనితీరు బాగుం టేనే ఇక్కడ పని చేస్తారు...లేదంటే ఏమండలంకు వెళతారో మీరే తేల్చు కోవాలని కురుపాం నియోజ కవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మండల స్థాయి అధికారులకు హెచ్చరించారు. ఉపాధి హామీ పథ కంలో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించేందుకు అధికారులు పట్టిం చుకోవడంలేదని సంతోషపురం సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) ఎమ్మె ల్యే దృష్టికి తీసుకు వచ్చారు. సంవత్సరాల కొలది బిల్లులు చెల్లించకపోతే తమ పరిస్థితి ఏమిటని పేర్కొన్నారు.ఈవిషయ మును తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే జగదీశ్వరి పనులు చేపట్టిన సర్పంచులకు బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గరుగు బిల్లి మండల ఉపాధి హామీ పథకం అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పెండింగ్ బిల్లులు వివరాలను తక్షణమే తన క్యాంపు కార్యాలయం తీసుకురా వాలని ఆదేశించారు.ఉపాధి హామీలో ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టిన అధికారులు టెక్నికల్ అసిస్టెంట్ ను దుమాకు సరెండర్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం లో అధికారులు ప్రతిభ కనబరచని యెడల ఇకపై ఊరుకునే ప్రసక్తి లేదని అదే విధంగా అధికారులు పని తీరు,పద్ధతి మార్చుకోకపోతే పరిస్థితి ఇంకోలా ఉంటుందని వేరే మండలం కు వెళతారో ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తారో మీరే తేల్చుకోవాలని ఉపాధి హామీ పథకం సిబ్బందికి సూచించారు.మండల వ్యవసాయ శాఖకు సంబంధించిన రైతు సేవా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్లు ప్రజా ప్రతినిధులను కనీసం పట్టించు కోవడంలేదని ఏ సమాచారము రైతులకు తెలియజేయడం లేదని ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ సత్తిబాబు ఎమ్మెల్యే జగదీశ్వరి దృష్టికి తీసుకు వెళ్లారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేయడం జరుగు తోందని అయితే రైతులకు సకాలం లో సమాచారం అందించడంలో మరి యు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిం చిన వ్యవసాయ శాఖ అధికారులపై ఉపేక్షించే ప్రసక్తి లేదని సంబంధిత అధికారులకు హెచ్చరించారు. అగ్రి కల్చర్ అసిస్టెంట్లు పనితీరును గాడి లో పెట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారికి తెలియజేశారు. మండల పరిధిలోని పలు శాఖల అధికారుల పనితీరు పట్ల పలువురు ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మండల అధికారుల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారు.పనితీరు మెరుగుపరచుకోని అధికారుల విష యంలో తీవ్రంగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలి : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



**గరుగుబిల్లి నవంబర్ 26 మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం కు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద గొప్పదని పేర్కొన్నారు. మన రాజ్యాంగ పరిషత్తు 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని, అదేవిధంగా జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది బెంకిలి శ్రీనివాసరావు, వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు,వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎన్జీజీఓ పార్వతీపురం తాలూకా యూనిట్ సెక్రటరీగా జొన్నాడ విక్టర్



**పార్వతీపురం నవంబర్ 26 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియ గెజిటెడ్ అధికారుల సంఘం, పార్వతీపురం తాలూకా యూనిట్ ఎన్నికలు బుదవారం ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారి ఆర్. ఈశ్వరరావు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ఎస్.ఎస్ ప్రకాష రావులు ప్రకటించారు. సుమారు 1500 మంది ఉద్యోగులు సభ్యులుగా ఉన్న ఈ యూనిట్ , ప్రెసిడెంట్గా సువ్వాడ దుర్గా ప్రసాద్ (మెడికల్) సెక్రెటరీగా జొన్నాడ విక్టర్ (పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్, బలిజిపేట) కోశాధికారిగా జి వినయ్ కుమార్ (మున్సిపాలిటీ )అసోసియేట్ ప్రెసిడెంట్, వైవి సత్యనారాయణ (ప్లానింగ్),ఆర్గనైజింగ్ సెక్రెటరీ, బి.పుష్ప (మెడికల్) వైస్ ప్రెసిడెంట్గా మధు శంకర్,(మెడికల్), ఉడమాల వెంకట నాయుడు, (పంచాయతీ శాఖ,) హెమేష్, (అగ్రికల్చర్) రమణమ్మ (ఐసిడిఎస్) భాస్కర పట్నాయక్, (వెల్ఫేర్) అసిస్టెంట్ జాయింట్ సెక్రటరీ సాంబ మూర్తి,(వార్డ్ సెక్రటరి) రామకృష్ణ (నీటి పారుదల శాఖ) సంతోష్ కుమార్ (ట్రెజరి) విజయ ప్రభాకర్ రావు (అగ్రికల్చర్ ) మారడా శంకర రావు (ఆడిట్), వీ.జయంతి (ఎడ్యుకేషన్) మొత్తం 16 మంది ఎన్నిక అయ్యారు. అంతకు ముందు రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జివి ఆర్ఎస్ కిషోర్ సెక్రటరీ రంగచారి అధ్యర్యం లో సుమారు 650 ఉద్యోగులతో బిఆర్ అంబేద్కర్కు పూల మాల వేసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కిషోర్ గారు మాట్లాడుతూ ఉద్యోగులు అందరు కలసి ఏకగ్రీవమ్ చేయడం ఐక్యత సూచిస్తుంది అని అంటూ భవిష్యత్తులో సంఘ పిలుపు కు అందరు సిద్ధం గా ఉండాలన్నారు. అబ్జర్వర్గా బి.పద్మాలత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో నాయకులు సంగమేశ్వర రావు, సూర్యనారాయణ, వెంకట నాయుడు, ఎస్వి రమణ, రామ కృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పంచకర్ల రమేశ్ బాబును కలిసిన జనసేన నాయకులు



**నర్సీపట్నం, నవంబరు 26, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ బాబును శాలువతో సత్కరించారు. అనంతరం నర్సీపట్నం నియోజకవర్గంలో పార్టీ కోసం చేస్తున్న కార్యక్రమాలను సూర్యచంద్ర వివరించారు. పార్టీ నిర్మాణంలో భాగంగా త్వరలో నర్సీపట్నం నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు రమేష్ బాబు తెలియజేశారని సూర్యచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న నిరోధక చట్టంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు

**- సదస్సులో పాల్గొన్న న్యాయమూర్తులు**



**నర్సీపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వరకట్న నిరోధక చట్టంపై బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయమూర్తులు ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ ( జూనియర్ డివిజన్) డి శ్రీభరణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం రోహిత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, వరకట్న నిషేధిత చట్టం 1961 ప్రకారం వరకట్నం అడిగినా, వరకట్నం ఇచ్చినా నేరమేనాన్నారు. వరకట్న నిరోధక చట్టంపై పాఠశాలలు, కళాశాలలలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలో వరకట్న దురాచారాన్ని రూపుమాపడానికే 1961లో ఈ చట్టం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం

**- బీమరశెట్టి శ్రీనివాస్**



**మునగపాక, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామం లో రైతన్న మీకోసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని భీమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు ఈ కార్యక్రమం లో అన్నదాత సుఖీభవ, పి ఎం,కిసాన్ వికాస్ ద్వారా వచ్చిన 7000/-రూపాయలు రైతులకు పెట్టుబడి నీమీత్తం మరియు యూరియ వాడకంతగ్గించి సేంద్రియ ఎరువులు వాడి అధిక లాభం పొందే లాగా వ్యసాయం చేయాలనీ %ూణ% సుబ్రహ్మణ్యం ఏవోజ్యోత్స్న కుమారి రైతులతో మమేకమై రైతులకు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టిశ్రీనివాసరావు పాల్గొని రైతులకు స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, బీవీ రమణ, సూరిశెట్టి రాము, భాస్కర్ రామాజోగినాయుడు, నర్సింగరావు రైతులు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లక్ష్మీసరిత పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన డిఎస్పి శ్రీనివాసరావు

**నర్సీపట్నం, నవంబరు 26, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కస్ ఇన్స్పెక్టర్ గోవిందరావు మరియు రిటైర్డ్ జడ్జి పైలా సన్నిబాబు ఎన్జీవో సంస్థ దాసు తో కలిసి నర్సీపట్నంలోని అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 300 మంది విద్యార్థులకు చట్టాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగ అవగాహన, కొత్త క్రిమినల్ చట్టాలు (బిఎన్ఎస్ , బి ఎన్ ఎస్ ఎస్. బి ఎన్ ఎ ) మహిళలపై నేరాలు, పోక్సో చట్టం నిబంధనలు మరియు సంబంధిత నివారణ చర్యల గురించి విద్యార్థులకు డి.ఎస్.పి అందరికీ అర్థమయ్యేలాగా విద్యార్థులకు తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు పోలీసు సహాయం ఎలా పొందాలో కూడా విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. విద్యార్థిని విద్యార్థులు అనవసరమైన కేసుల్లో ఇరుక్కోవద్దని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని తెలిపారు. ఎవరైనా ఒకసారి కేసులు ఇరుక్కుంటే భవిష్యత్తు నాశనం అవుతుందని తల్లిదండ్రులకు సమాజంలోనూ చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. మంచివారితో స్నేహం చేయాలని చెడి స్నేహాలు చేయొద్దని తెలిపారు. ఎన్జీవో దాసు బృందం కారులో మాదకద్రవ్యాల దుర్వినియోగ అవగాహన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు అని అన్నారు




# గ్లోబల్ స్కూల్ చైర్మన్ ను స్కూలు విధులకు దూరం చేయాలి

**- సంస్కృతి గ్లోబల్ స్కూల్ అనుమతులు రద్దు చేయాలి**
**- విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి**
**- విదసం ఐక్యవేదిక సభ్యులు డిమాండ్**



**అనకాపల్లి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** జిల్లాలోని పరవాడ మండల పీఎస్ బోనంగి గ్రామంలో గల సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిపై పరవాడ పోలీసు స్టేషన్ లో ఇటీవల పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన నేపథ్యంలో స్కూలు విధులకు చైర్మన్ ను దూరం చేయాలని, సంస్కృతి గ్లోబల్ స్కూల్ అనుమతులు రద్దు చేయాలని, విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విదసం(విస్తృత దళిత సంఘాల) ఐక్యవేదిక సభ్యులు బుధవారం జిల్లా విద్యా శాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ ఈ ఏడాది ఆగష్టు 8వ తేదీన ఎస్ బోనంగి లో సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో ఇంటర్ చదువుతున్న దళిత బాలిక పై స్కూల్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి లైంగిక తప్పిదానికి పాల్పడినందున అతనిపై పరవాడ పోలీసు స్టేషన్ లో పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిందన్నారు. నిందితుడు ఆర్థికంగా, రాజకీయంగా చాలా బలమైన వాడు, నేరాన్ని కప్పి పుచ్చుకోవడానికి బాధితులపై వత్తిడి తెచ్చి సాక్ష్యాలను తారుమారు చేసి పథకం ప్రారంభించినట్టు మాకు తెలిసిందన్నారు. నిందితుడు ఇప్పటికే స్టేషన్ బెయిల్ పై ఉన్నాడని, బెయిల్ నిభందనలు ఉల్లంఘించి బాధిత కుటుంబం పై వత్తిడి చేస్తున్నాడని, కావున సదరు నిందితుడు సూర్యనాయన రెడ్డిని స్కూల్ బాధ్యతల నుండి తప్పించాలని, స్కూలు రిజిస్ట్రేషన్/రికాగ్నైజేషన్ను రద్దు చేసి విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో విదసం సభ్యులు పాల్గొన్నారు.

# బాలికలు బాగా చదువుకొని ఆర్థికంగా స్థిరపడా

**- సి ఎస్ ఆర్ నిధులు ద్వారా విద్యార్థునులకు 426 సైకిళు**
**- పంపిణి కార్యక్రమంలో కలెక్టర్ విజయ క్రిష్ణన్, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**





సబ్బవరం, నవంబర్ 26, మేజర్ న్యూస్: బాలికలు బాగా చదువుకొని ఆర్థికంగా స్థిరపడాలి, ఆర్థిక అవసరాల కోసం ఎవరి మీద ఆధారపడకూడదని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విధార్థునులకు సూచించారు. బుధవారం సబ్బవరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగం దినోత్సవం వేడుక కార్యక్రమన్ని నిర్వహించారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘనంగా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ నివాళులు అర్పించారు. ముందుగా విద్యార్థులు సభికులతో భారత రాజ్యాంగ ఫిఠీకాను కలెక్టర్ ప్రతిజ్ఞ చెయించారు .అనంతరం కార్పొరేట్ సామజిక బాధ్యత నిధి ( సి ఎస్ ఆర్ ) క్రింద జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో ఎన్ కె సి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుర్గామ్ హర్యానా వారి సహకారంతో బుధవారం సబ్బవరం స్థానిక పప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెందుర్తి నియోజకవర్గంలో జూనియర్ కళాశాల మరియు వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 426 మంది బాలికలకు 426 సైకిళ్ళ పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, స్థానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హాజరయ్యారు. సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 306 మంది విద్యార్థునులకు, సబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 68 మంది విద్యార్థునులకు, రావులమ్మ పాలెం, మల్లు నాయుడు పాలెం, తవ్వావాని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 52 మంది విద్యార్థునులకు మొత్తం 426 సైకిళ్లను జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ మరియు జాతీయ రహదారుల సంస్థ పథక సంచాలకులు రోహిత్ కుమార్ చేతులు మీదుగా పంపిణి చేశారు. కార్యక్రమం అనంతరం సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సబ్బవరం ముఖ్య రహదారి మీదుగా జోడుగుల్లు వరకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ సైకిల్ తొక్కుతూ జిల్లాలో డ్రగ్స్ భూతన్ని తరిమి కొడదాం, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ని సాకారం చేద్దాం, డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతం అనే నినాదాలతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జాతీయ రహదారులు సంస్థ పథక సంచాలకులు రోహిత్ కుమార్, జిల్లా విద్యా, ఇంటర్మీడియట్ విద్యా అధికారులు జి అప్పారావు నాయుడు, వినోద్ బాబు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు రామమణి, అనిత, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి మంజుల వాణి, తహసీల్దార్ చిన్ని కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ శిరీషా రాణి, ఎంపీడీఓ పద్మజ, ఏం పి పి బొకం సూర్య కుమారి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున కళాశాల విద్యార్థులు కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్



**మునగపాక, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాలపై వేకువ జామున ఉదయం నుంచి పారిశుద్ధ్య కార్మికులతో దగ్గరుండి మండల ఇంచార్జ్ ఎంపీడీవో ఎం సోమరాజు, పంచాయతీ కార్యదర్శి రమణ క్లీనింగ్ పనులు చేయించి, పనులను పర్యవేక్షిస్తున్నారు, బుధవారం నాగులపల్లి గ్రామంలో టీచర్స్ కాలనీ, హనుమాన్ జంక్షన్ గణేష్ నగర్పలు వీధులలో,రోడ్లను క్లీన్ చేయించి, బ్లీచింగ్ పౌడర్ తో వీధులను సుబ్ర పరుస్తున్నారు, ప్రజలు కూడా పంచాయతీ కార్మికులకు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించాలని,ఇంటిముందు న చెత్త వెయ్యరాదని, మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని, అన్నారు

## అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయండి



**దేవరాపల్లి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలం అభివృద్ధి పనుల కోసం సమీక్ష చేసి నిధులు మంజూరు చేయాలని విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లుపల్లి సుభద్రమ్మ ను దేవరాపల్లి జడ్పీటీసీ కర్రి సత్యం కోరారు. విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏ. కొత్తపల్లి, వాకపల్లి, తామరబ్బ సర్పంచ్ లు చింతల సత్య వెంకట రమణ, బుగత వెంకటరమణ, టోకూరు రామకృష్ణ, వైస్ సర్పంచ్ గుమ్మడి మహేష్ తదితరులు ఉన్నారు.

## అవురాజ్యం గ్రామములో రైతన్న మీకోసం అనే కార్యక్రమం



అచ్చుతాపురం నవంబర్ 26 మేజర్ న్యూస్.. అచ్చుతాపురం మండలం ఆవరాజాం గ్రామంలో లిరైతన్న- మీకోసం, అనే కార్యక్రమం లో భాగముగా వియ్యపు నానాజీ సర్పంచ్ సచివాలయం సిబ్బంది లోకేష్ గారు తో లిప్రభుత్వం ప్రకటించిన పంచ సూత్రాలు, అనగా 1)నీటి భద్రత,2) డిమాండ్ ఆధారిత పంటలు,3) అగ్రిటెక్,4) ఫుడ్ ప్రాసెసింగ్, 5) ప్రభుత్వాల ప్రకటించిన మద్దతు అనే పంచ సూత్రాలపై అన్నదాతకు అవగాహన కల్పించేందుకు, కూటమి ప్రభుత్వం రైతన్న నీకోసం అనే ఈ కార్యక్రమం ఊరులో ప్రతి ఒక్కరి ఇంటింటి టికీ వెళ్లి అవగాహన కలిపించటం జరిగింది అన్నారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు

## మృతి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ భార్యకు దహన ఖర్చులు అందజేత



**చోడవరం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ అనకాపల్లి పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ఇటీవల హఠాత్తుగా మృతి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ స్వగ్రామానికి జీవీఎంసీ అనకాపల్లి జోనల్ ఏపీడి వెల్ఫేర్ మరియు ఇతర సెక్రటరీలు దహన సంస్కార కర్చులు అందించారు. ఈనెల 20వ తేదీన మృతి చెందిన మాటూరీ నూకరాజు వెల్ఫేర్ సెక్రెటరీ క్రిమిసన్ చార్జెస్ (దహన ఖర్చులు) కి సంబంధించిన చెక్కును నూకరాజు భార్య మాటూరీ అరుణ కి మాడుగుల మండలం సత్యవరం గ్రామానికి వెళ్లి 25000/ చెక్కుని వారి ఇంటికి తీసుకెళ్లి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నూకరాజు స్నేహితులు సాహు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కె.బి రోడ్డు లో మరమ్మతు పనులు చేస్తున్న ఆర్ అండ్ బి అధికారులు



**బుచ్చయ్యపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో కసింకోట బంగారుమెట్ట రోడ్ లో ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతు పనులు చేస్తున్నారు. ప్రధానంగా దిబ్బిడి ఆంజనేయ స్వామి గుడి దగ్గర ప్రమాదకరమైన గుంతలు పూడ్చుతున్నారు. ఒక వ్యక్తి ఇదే గుంతలో రెండు రోజుల క్రితం టూ వీలర్ తో వచ్చి గుంతలో పడి ప్రమాదానికి గురయ్యాడు. ఈ మరమ్మతు పనులను లను గమనించిన స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న వెలగపూడి ప్రతాపరుద్ర



**ఆరిలోవ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10 వ వార్డు డైరీ ఫారం మెయిన్ రోడ్ జంక్షన్ లో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో సుబ్రహ్మణ్యం షష్టి ఘనంగా నిర్వహించారు. ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిలుగా వెలగపూడి ప్రతాపరుద్ర బాబు, 10వ వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్ పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో 10 వ వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు, ఎస్ డి వి ప్రసాద్ , అప్పల రాజు , ఎల్ కృష్ణారావు, తలాడ లక్ష్మణరావు, ధనలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో చిన్న శ్రీను



**పద్మనాభం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రజా వైద్యం ప్రజల హక్కు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైసిపి పార్టీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం పద్మనాభం మండలం రెడ్డిపల్లి పంచాయతీ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం కి విచ్చేసిన మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)రెడ్డిపల్లి లో అడుగడుగునా నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఘనమైన సాదర స్వాగతం తో బ్రహ్మరథం పట్టారు. స్థానికంగా ఉన్న ప్రజల వద్ద నుంచి మజ్జి శ్రీనివాసరావు సంతకాలు సేకరించారు. నేటి మీ పిల్లల ఉన్నత విద్యే రేపటి వారి ఉజ్వల భవిష్యత్తు అలాంటి ఉన్నతమైన విద్య మీకు దూరం అయితే బ్రతుకు చీకటి మయం అవుతుంది కనుక మీరంతా ఇకనైనా మేలుకోవాలని ప్రజలకు చిన్న శ్రీను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు సుంకరి గిరి బాబు భీమిలి నియోజకవర్గం యస్సి సెల్ అద్యుక్షులు ఈర్ల ఈశ్వర్రావు, బంగారప్పుడు,సర్పంచ్ ఆది బాబు, సత్యనారాయణ, తధితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పలాస ఎంపీపీ వివాహ వేడుకలు

**- నూతన దంపతులు ప్రవీణ మధుబాబు ను ఆశీర్వదించిన ప్రముఖులు**

**- వధూవరులను ఆశీర్వదించిన ధర్మాన ప్రసాదరావు,డాక్టర్ అప్పలరాజు**

**- జన సాగరంగా మారిన టెక్కలి పట్నం - ఆహ్లాదకర వాతావరణంలో పెళ్లి సందడి**

**పలాస, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** పలాస ఎంపీపీ,యాదవ సామాజిక వర్గ ఆణిముత్యం ఉంగ ప్రవీణ- మధుబాబు వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. పలాస రూరల్ మండలం టెక్కలి పట్నం సమీపంలో గల మోదుగుల పుట్టి గ్రామంలో పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ - మధుబాబులకు బుధవారం ఉదయం ముహూర్తంలో వేదమంత్రాల ఉచ్చరణతో.. జరిగిన ఈ పెళ్లికి బంధుమిత్రులతో పాటు



రాష్ట్ర మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు,డాక్టర్ సిదిరి అప్పలరాజు మరియు వైయస్సార్ సిపి నేతలు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు మధ్య మేళ తాళాలు,వేద పండితులు,పురోహితుల వేద మంత్రోచ్ఛరణతో అంగరంగ వైభవంగా కళ్యాణం కమనీయంగా జరిగింది. పెళ్లి భాజాలు మ్రోగే వరకు వధూవరులను ఒకే చోటుకి తీసుకురావడం అక్కడి సాంప్రదాయం. ముహూర్తానికి ఒక గంట ముందు పెళ్లి కుమారుని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు నృత్యాలు చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు,డాక్టర్ సీదిరి. అప్పలరాజు వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పెళ్లి రిసెప్షన్ తో పాటు వివిధ ఈవెంట్ వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగి ఆహుతులను అలరించాయి. ఎంపీపీ ఉంగ ప్రవీణ - మధుబాబు నూతన వధూవరులు పెళ్లి పందిరిలో పురోహితుల వేదమంత్రాలు సాక్షిగా మూడు ముళ్ళ బంధంతో ఒకటయ్యారు. ఈ వివాహ వేడుకలకు జిల్లాస్థాయి,మండల స్థాయి అధికారులు,రాజకీయ నేతలు,పలాస పట్టణ ప్రముఖులు,బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలకు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి,పేరాడ తిలక్,మామిడి శ్రీకాంత్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి. దుర్యోధనరావు,జడ్పీ వైస్ చైర్ పర్సన్ ప్రతినిధి పాలిన శ్రావణి శ్రీనివాస్,మందస ఎంపీపీ డొక్కరి దానయ్య,వైఎస్ఆర్సిపి పలాస రూరల్ మండల నేతలు దువ్వాడ రవి,పట్టణ నేతలు శిష్టు గోపి,మద్దిలి హరినారాయణ యాదవ్,బత్తిన లక్ష్మణ్, మడియ రామకృష్ణ,సౌర్ర ఢిల్లేశ్వరరావు, అందాల శేషగిరిరావు తదితరులు హాజరయ్యారు.

# కొత్త పార్ట్స్ సెంటర్‌ను ప్రారంభించిన టయోటా కిర్లోస్కర్ మోటార్

**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) విశాఖపట్నంలో తన కొత్త టయోటా జెన్యూన్ పార్ట్స్ సెంటర్‌ను బుధవారం టికెఎం స్ట్రాటజిక్ బిజినెస్ యూనిట్ వైస్ ప్రెసిడెంట్ వైస్‌లైన్ సిగమణి, సేల్స్, సర్వీస్, యూస్డ్ కార్ బిజినెస్ ఎనేబ్లింగ్ వైస్ ప్రెసిడెంట్ తాకేషి గోటో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సదుపాయం, వినియోగదారులకు నిజమైన, నమ్మదగిన మరియు అధిక నాణ్యత గల టయోటా భాగాలను త్వరితంగా అందించాలనే టికెఎం యొక్క నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందన్నారు. అదనంగా, ఇది సంస్థ యొక్క ప్రాంతీయ పార్ట్స్ పంపిణీ నెట్వర్క్‌ను గణనీయంగా విస్తరించి, మెరుగైన సేవా అనుభవానికి మార్గం సుగమం చేస్తుందని చెప్పారు. ఈ సదుపాయాన్ని ఈ కార్యక్రమంలో టికెఎం సీనియర్ నాయకత్వ బృందం మరియు డీలర్ భాగస్వాములు కూడా పాల్గొన్నారు. పార్ట్స్ పంపిణీ కేంద్రంగా సేవలందించడం మాత్రమే కాకుండా, ఈ సదుపాయం ప్రాంతీయ ప్రాంత కార్యాలయంగా కూడా పనిచేస్తుందని, దీనివల్ల ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా రాష్ట్రాల బృందాలు ఒకే కేంద్రం నుండి కార్యకలాపాలు నిర్వహించగలుగుతాయన్నారు. తద్వారా కస్టమర్ మద్దతు మరియు



కార్యాచరణ సామర్థ్యంపై టికెఎం యొక్క ప్రాంతీయ దృష్టి మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. విశాఖలో ప్రారంభించిన కొత్త పార్ట్స్ సెంటర్, వేగవంతమైన మరియు విశ్వసనీయమైన నిజమైన భాగాల లభ్యతను నిర్ధారించడం ద్వారా ఈ ప్రాంతంలో వినియోగదారుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేసే కీలక మైలురాయిగా నిలుస్తుందని, ప్రాంతవ్యాప్తంగా మా డీలర్ మరియు సర్వీస్ నెట్‌వర్క్‌కు మరింత త్వరిత సరఫరా అందించడంతో, వినియోగదారుల సౌలభ్యాన్ని పెంపొందించి, ఈ ప్రాంతంలో టయోటాపై ఉన్న విశ్వాసాన్ని మరింత పటిష్టం చేయడమే మా లక్ష్యం అని చెప్పారు.

## రైతులు ఆర్థికంగా ఎదగాలి



**మెలియాపుట్టి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారుల సూచనలు ,సలహాలు రైతులు ఎప్పటికప్పుడు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలో పెద్ద పద్మాపురం లో జరుగుతున్న రైతన్నా నీకోసం కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. రైతుల అభివృద్ధి సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పశుసంవర్ధక శాఖకు సంబంధించి పశు గ్రాస పెంపకం, సెక్స్ సార్టెడ్ సేమన్, మినీ గోకులాలు ,పశుదాన, పశు గ్రాస విత్తనాలు మొదలగు పథకాల గురించి ఖచ్చితమైన అవగాహన ప్రతి పాడి రైతుకు ఉండాలన్నారు. దాన ఖర్చు తగ్గించుకోవడానికి కచ్చితంగా ప్రతి పాడి రైతు తనకున్న భూమిలో 10 సెంట్లు పశుగ్రాస పెంపకం కోసం ఉపయోగించాలన్నారు .సెక్స్ సార్టెడ్ సేమన్ ఉపయోగించుకొని మేలు జాతి ఆడదూడలను అభివృద్ధి చేసుకోవాలన్నారు . పశు దాన పథకం ఉపయోగించుకొని పాల ఉత్పత్తి పెరిగేలా చర్యలు చేసుకోవాలన్నారు. మినీ గోకులాల నిర్మాణాలు చేపట్టి ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రతి పాడిపశువు పెంచేలా చర్యలు తీసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి మాలతి శ్రీధర్, పశువైద్య సహాయకుడు సంపత్ కుమార్, మహిళా పోలీస్ శ్రావణి ,ప్రకృతి వ్యవసాయ కార్యకర్త కృష్ణవేణి , రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

**- ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్ఈఆర్**



**రణస్థలం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండల కేంద్రం లో జరిగిన కార్యక్రమం లో శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు( ఎన్ ఈ ఆర్ ) రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులు పొందిన దేశ ప్రజలకు ప్రశ్నించే హక్కు, ఓటు హక్కు ప్రధానమైనవని, ప్రాథమిక హక్కులను కాలరాయాలని ప్రయత్నిస్తే రాజ్యాంగం అనే ఆయుధం ప్రతిఘటిస్తుందన్నారు. దేశంలోని అన్ని వర్గాల హితం, అట్టడుగు వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాజ్యాంగాన్ని దూరదృష్టితో రచించారని కొనియాడారు. అంబేద్కర్ కృషి వల్లనే నేడు బడుగు, బలహీన వర్గాల ప్రజలు హక్కులు, సంక్షేమ పథకాలను పొందుతున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా యువత పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు

**- భూమి పూజ చేసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు భాను**

**రణస్థలం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ లో బుధవారం జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే లక్ష్యంగా భూమి పూజను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఎం ఈ ఓ పిన్నింటి సూర్యనారాయణ, ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకట్రావు, జనసేన నాయకులు సువ్వాడ రామారావు, పిన్నింటి పైడితల్లి నాయుడు, రామారావు, నీలకంఠం, రమణ, వెంకటరమణ, మహంతి గురు నాయుడు, సువ్వాడ రమణ, శంకర్, సూరిబాబు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, పెద్దలు, పాల్గొన్నారు.



## అసమానతలను రూపుమాపి రాజ్యాంగ విలువలను కాపాడాలి



**రణస్థలం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రణస్థలం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో రూపొందిన భారత రాజ్యాంగం, వేల ఏళ్లుగా నెలకొని ఉన్న అసమానతలను రూపిమాపి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పునాదులుగా గొప్ప ఘనతంత్ర భారత ప్రజాస్వామ్యాన్ని అందిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎపి దళిత మహాసభ మండల అధ్యక్షులు పల్ల నీలయ్య, సీనియర్ నాయకులు దుక్క ఆదినారాయణ, కుప్పిలి పైడిరాజు, నడుపూరి ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లండ చిన్నబాబు, ఉపాధ్యక్షులు బోనేలా పరశురామ్, మామిడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం



**మెలియాపుట్టి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం సేవలు అందిస్తుందని ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్ అన్నారు. మెలియాపుట్టి మండలం రట్టిని గ్రామములో రైతన్న మీకోసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రైతుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలు పాటించాలని కోరారు.నేలకు తగ్గ పంటలు పండించాలని సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు ఆరోగ్యం లభిస్తుందన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీంద్ర జెన్మ ,లింగరాజు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## భవితలో భారత రాజ్యాంగ దినోత్సవం



**సరుబుజ్జిలి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలోని భవిత హైస్కూల్లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాలలో ప్రభుత్వం తరఫున భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను కరస్పాండెంట్ సువారి మురళీధర్ రావు విద్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్. సునీత, హెచ్ఎం కె. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భరతముని నాట్యశాస్త్రి అవార్డు అందుకున్న భువిక



**నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** క్యాపిటల్ అమరావతి కల్చరల్ సొసైటీ విజయవాడ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కూచిపూడి నృత్య ప్రదర్శన 25/11/2025 పి.బి సిర్దార్థ ఆడిటోరియం విజయవాడ నందు ఘనంగా నిర్వహించారు ఈ నృత్య ప్రదర్శనం లో పోలాకి మండలం గొల్లలవస గ్రామానికి చెందిన నీలంరాజు భువిక కు భరతముని నాటిన శాస్త్ర అవార్డు దక్కింది భువిక ఎస్టి.క్లార్ట్ స్కూల్ లో 9వ తరగతి చదువుతుంది 5 సంవత్సరములగా విజయవాడకు చెందిన డా: సి.హెచ్ అజయ్ కుమార్ వద్ద కూచిపూడి నృత్యం అభ్యసిస్తుంది ఈ అవార్డు రావడం పట్ల ఎస్టీ క్లారెట్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలా కుమార్, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గొల్లలవలస గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## రావిపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో మాక్ పార్లమెంట్..



**జలుమూరు, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం రావిపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ బమ్మిడి మాధవరావు హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన మాక్ పార్లమెంట్ సమావేశాలను ఆద్యాంతము తిలకించి, విద్యార్థులకు ప్రేరణ కల్పించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. భారత రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు నిర్వహించిన కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిపాలనపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అద్భుతంగా ఉందని ఎం ఈ ఓ కితాబ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీతాంజలి పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్. శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షులు శివప్రసాద్, ప్రిన్సిపాల్ కె.కోటి బాబు మేనేజ్మెంట్ సభ్యులు మల్లికార్జున శాస్త్రి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాజ్యాంగ విశిష్టతను తెలియజేస్తూ వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ స్వేచ్ఛ హక్కులు ,సమాన అవకాశాలు కల్పించిందని ప్రపంచంలో ఏ దేశానికైనా ఒక ప్రతిష్ట రాజ్యాంగం అవసరం ఉంది అని అన్నారు.

## భారతదేశానికి రాజ్యాంగం పునాది వంటిది




**నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం పునాది వంటిదని, ప్రతి పౌరుడు రాజ్యాంగ సూత్రాలను పాటించడం తన బాధ్యతగా భావించాలని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువైన స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర ఉపాధ్యాయులు టి. త్రినాధరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులు,బాధ్యతలు, విధులు, ప్రజాస్వామ్య విలువలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు రాజ్యాంగ ప్రవేశికను పటించి రాజ్యాంగం పట్ల తమ విధేయతను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అధ్యాపకులు త్రినాధరావు, డిల్లేశ్వరరావు, శ్రీ విద్యా, పూజా భరద్వాజ్, నాగరాజు, పవిత్ర ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం సామాన్యుల రక్షణ గోడ




**నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రాజ్యాంగం అంటే స్వేచ్ఛ , సమానత్వం, సోదర భావాలు మూల స్తంభాలుగా దేశ ప్రజల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించే సమున్నత ఆశయమని పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ముకళ్ళ శ్రీనివాసరావుఅన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాజ్యాంగం సామాజిక , ఆర్థిక ,లింగ భేదాలకు అతీతంగా దేశ ప్రజల జీవితాల్నీ ప్రభావితం చేస్తూనే ఉంది. పేద, ధనిక అని తేడా లేకుండా ఓటు హక్కు, భావప్రకటన స్వేచ్ఛ మన రాజ్యాంగం వలన వచ్చిందే అని తెలిపారు. దేశ ప్రజలను ఒక జాతిగా నిలిపి దేశంగా కలిపి ఉంచుతున్న రాజ్యాంగం ఒక రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ కె రాము ,అధ్యాపకులు రమణ మూర్తి, పద్మనాభం, లక్కోజు గౌరీ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెస్ ఆహార నాణ్యతలో రాజీ లేదు



**ఎచ్చెర్ల, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** విద్యార్థుల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మెస్ ఆఫీసు నిరంతరంగా చేస్తున్న కృషి శ్లాఘనీయమని, ఇటువంటి చర్యల వలన విద్యార్థులకు ఇంటి వాతావరణాన్ని గుర్తు చేసే అనుభూతి కలుగుతోందని ఐఐఐటీ శ్రీకాకుళం డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ అన్నారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణంలో మెస్ కమిటీ ఆధ్వర్యంలో 'మెస్ ఆఫీసు సేవలు – విద్యార్థుల ఆరోగ్యానికి మా కృషి' అనే నినాదంతో బుధవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. మెస్ నిర్వహణలో విద్యార్థుల సూచనలను ముఖ్యంగా పరిగణిస్తూ, నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించేందుకు మెస్ ఆఫీసు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యమే మా ప్రాధాన్యత అని, మెస్ వ్యవహారాల్లో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతూ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నవీకరణలు చేపట్టాలని డైరెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, వెల్ఫేర్ డీన్ డాక్టర్ గెదల రవి, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, క్యాంపస్-2 ఇన్‌చార్జి సాగర్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ కలిసి మెస్ లో భోజనం చేసి నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## తిలారులో "రైతన్న మీకోసం" కార్యక్రమం



**కోటబొమ్మాళి, నవంబరు 26, మేజర్‌న్యూస్:** మండలంలోని తిలారులో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎస్ గోవిందరావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయ సాంకేతికత జోడించడం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి వివిధ పథకాల ద్వారా రైతులకు అండగా నిలబడటం, రైతులను సంక్షేమం వైపు నడిపించడం వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ ఎం మాధవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ చెల్లింపులు మరింత సులభతరం చేస్తూ

### - భీమ్ యూపీఐ సర్కిల్ డెలిగేషన్

**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పీసీఐ) యొక్క పూర్తిగా సొంతంగా ఉన్న సబ్సిడియరీ, ఎన్ పీసిఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ బీఎస్ఎల్ ) భీమ్ పేమెంట్స్ యాప్‌లో యూపీఐ సర్కిల్ పూర్తి డెలిగేషన్ పరిచయం చేసినట్లు ఎన్‌బీఎస్ఎల్ డైరెక్టర్ లలితా నటరాజ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం జరిగిన నూతన ఫీచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫీచర్ వినియోగదారులు విశ్వసనీయ వ్యక్తులకు తమ ఖాతా నుంచి ముందుగా నిర్ణయించబడిన నెలవారీ ఖర్చు పరిమితిలో యూపీఐ చెల్లింపులు చేయడానికి అనుమతించడానికి వీలు కల్పిస్తుందన్నారు. యూపీఐ సర్కిల్ పూర్తి డెలిగేషన్‌తో, ప్రైమరీ వినియోగదారు సెకండరీ వినియోగదారుని ప్రత్యక్షంగా ప్రైమరీ ఖాతా నుండి యూపీఐ చెల్లింపులు ప్రారంభించి పూర్తి చేయడానికి అనుమతించవచ్చు అని చెప్పారు. ప్రైమరీ వినియోగదారు నెలవారీ ఖర్చు పరిమితిని రూ. 15,000 వరకు, గడువు వ్యవధిని 5 సంవత్సరాలవరకు నిర్ణయించవచ్చు అన్నారు. ఇది కుటుంబాలు, ఆధారపడే వ్యక్తులు లేదా సిబ్బంది మధ్య రోజువారీ డిజిటల్ చెల్లింపులను సులభతరం చేస్తుందని, అదే సమయంలో అన్ని లావాదేవీలపై స్పష్టమైన పర్యవేక్షణను కల్పిస్తుందన్నారు. పూర్తి డెలిగేషన్‌తో యూపీఐ సర్కిల్ విశ్వసనీయ వినియోగదారులు తమకు స్వంత బ్యాంక్ లింక్డ్ యూపీఐ లేదా బ్యాంక్ ఖాతా లేకుండానే సురక్షితంగా డిజిటల్ చెల్లింపుల్లో పాల్గొనడానికి అవకాశాన్ని కల్పిస్తూ ఆర్థిక సామర్థ్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఎన్ పీసిఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ బీఎస్ఎల్ ) ఇలాంటి ప్రయోజనకరమైన ఫీచర్ల ద్వారా భీమ్ పేమెంట్స్ యాప్ ప్రతి సామాజిక విభాగానికి డిజిటల్ లావాదేవీలను సులభతరం, సురక్షితం మరియు సమానత్వంతో అందించడం కొనసాగిస్తుందని అన్నారు.

## నందిగాం లో భారత రాజ్యాంగ దినోత్సవం

### – అంబేద్కర్ గారి ఆశయ సాధనే అందరి బాధ్యత

### : తిలక్



**నందిగాం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** 76వ భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని నందిగాం మండల కాంప్లెక్స్ ఆవరణలోను, అంబేద్కర్ జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంప్లెక్స్ ఆవరణలోని అంబేద్కర్ గారి విగ్రహానికి వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ గారి ఆశయసాదన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ప్రస్తుతం రాజ్యాంగానికి ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్న దృశ్య రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తిలక్ అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎర్ర చక్రవర్తి, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షులు తమరి ఫల్గుణ రావు, జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జడ్యాడ జయరాం,మాజీ జడ్పీటీసీ సభ్యులు కింతల ధర్మారావు, వైఎస్ఆర్సిపి నాయకులు పోలాకి మోహనరావు, అంబోడి విష్ణు, అక్కురాడ లోకనాథం, బొమ్మాలి గున్నయ్య సంభాన దానయ్య అంబొడి సురేష్, బట్టేరు బాబ్జి, పాము శ్రీరాములు, కనితి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



**నరసన్నపేట, నవంబరు 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, వైయస్సార్ జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రచనతో భారతదేశంలోని ప్రజలందరికీ హక్కులు బాధ్యతలు పంచి సమన్యాయం కోసం కృషి చేశారని, స్వేచ్ఛ జీవితానికి అవకాశం కల్పించి, అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగాన్ని దిక్సూచిలా నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ పార్టీ నాయకులు కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ అరంగి మురళీధర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, పాగోటి రాజారావు, వైశ్యరాజు కేశవరాజు, కోటిపల్లి శ్రీనివాసరావు, బొబ్బది ఈశ్వరరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సత్యవరం ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ




**నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించి, శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు వకుళ రత్నమాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం



**సరుబుజ్జిలి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వ్యవసాయ శాఖ ఏడి బగ్గు రజిని తెలిపారు. ఆమదాలవలస మండలం దివంజిపేట, చిట్టివలస, పీర్ సాహెబ్ పేట గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రైతుల ఇంటి వద్దకెళ్ళి ప్రభుత్వం రైతులు కోసం చేపడుతున్న కార్యక్రమాలను బుధవారం వివరించారు. రైతులకు పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ నిధుల ద్వారా పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనస్థానం శాస్త్రవేత్త డాక్టర్ చిట్టిబాబు, కే వి కే శాస్త్రవేత్తలు, ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, సర్పంచ్ లక్ష్మణరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రెవెన్యూ, ఇంజనీరింగ్, విద్యుత్, పశు సంవర్ధక సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులలో పెంపొందించాలి

### – కోడూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుండియే పిల్లలలో రాజ్యాంగ స్ఫూర్తి ని కల్గించి ప్రజాస్వామ్య విలువలను పెంపొందించాలని జిల్లా పరీక్షల విభాగం సహాయ కమీషనర్ చంద్రభూషణరావు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు లో ప్రధానోపాధ్యాయులు జి.శాంతి అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవం, సాంఘిక శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత రాజ్యాంగ పిత అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల లో సాంఘిక శాస్త్ర బోధనలో విశిష్ట సేవలందిస్తున్న ఉపాధ్యాయులు బి.వి.రమణ, బాడాన రాజు లను జిల్లా పరీక్షల విభాగం సహాయ కమిషనర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో శాంతి మాట్లాడుతూ ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగము భారత రాజ్యాంగం కావడం గర్వకారణమన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రాజ్యాంగం పట్ల అవగాహన ఏర్పచుకొని హక్కులతో పాటు బాధ్యతలు కూడా గుర్తెరిగి జీవించాలని సూచించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బి.వి.రమణ మాట్లాడుతూ విద్యార్థులు భావి భారత పౌరులు గా ఎదిగేందుకు రాజ్యాంగంలో అంశాలు తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన రాణి రుద్రమ దేవి ఏకపాత్రాభినయం, ఆడపిల్లల జాగృతం చేసే నాటిక,శాస్త్రీయ భరత నాట్యం, జాలరి పాట, కోలాటం వంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తయారుచేసిన సాంఘిక శాస్త్ర నమూనా ప్రదర్శన చూసి విద్యాశాఖాధికారులు ప్రశంసించారు.లిఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, మోహిని, వెంకటరమణ, నారాయణరావు ,శ్రీహరి రావు, శాంతి, హేమలత ,జగన్ , బాడాన రాజు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, రఫీ ,కళావతి, డోల వసంత రావు, తమరాపు రాంబాబు, సూర్య కుమారి, రమణమ్మ, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు కొనసాగించాలి



**నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దూకులపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ, సాంఘిక శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని కింజరాపు ప్రభావతి ను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరము భారత రాజ్యాంగ రూపకల్పనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డ్రాఫ్టింగ్ కమిటీ చేసిన సేవలను, భారత రాజ్యాంగ నిర్మాణంలో భారత ప్రజల హక్కుల పరిరక్షణకు ఏర్పాటు చేసిన నిబంధనలను, రాజ్యాంగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాతలు ఆశయాలు కొనసాగించాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య, గణిత ఉపాధ్యాయులు పి. అప్పల నాయుడు, హిందీ ఉపాధ్యాయులు హెచ్.బి బేగం, ఉపాధ్యాయులు డి. కల్పన, పి త్రినాధరావు , వి. అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఐఐఐటీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**ఎచ్చెర్ల, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ స్ఫూర్తితోనే నేడు ప్రజల్లో సామాజిక చైతన్యం గణనీయంగా పెరిగిందని, ఒకప్పుడు దేశంలో ఉన్న పేదరికం, వివక్ష వంటి సమస్యలను రాజ్యాంగం అందించిన మార్గదర్శకత్వంతోనే అధిగమించే దిశగా మార్పులు వచ్చాయని ఐఐఐటీ శ్రీకాకుళం డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ అన్నారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమ అధికారి డా. ముని రామకృష్ణ, డీన్ శివరామకృష్ణ, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా. పెద్దింటి ముకుందరావు కూడా ఈ వేడుకల్లో ప్రసంగించారు. భావప్రకటనా స్వేచ్ఛ, విభిన్నతలో ఏకత్వం, సామాజిక సమానత్వం ఆవశ్యకతను వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ డా. వాసు, వెల్ఫేర్ డీన్ రవి, క్యాంపస్ ఇన్‌చార్జి వి. సాగర్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## వీల్ చైర్ అందజేత...



**నరసన్నపేట, నవంబరు 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట లెప్పర్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన ఒక కార్యక్రమం లో అమ్మ ఆసరా సేవా సంఘం అధ్యక్షులు సదాశివుని క్రిష్ణ, కార్యదర్శి ఎం. జి. ఎస్. రామచంద్ర రావులు వ్యాధి గ్రస్తునికి వీల్స్ కుర్చీ బహూకరించారు. అదేవిధంగా సుమారు 50 మంది వ్యాధి గ్రాస్తులకు ఆహారం అందచేశారు. కార్యక్రమం లో ఫాస్టర్ ఎలీసా, వార్డెన్ వెంకటేశ్వరరావు, అతిధి ఎం. వి. జె. మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజ్యాంగ దినోత్సవం



శ్రీకాకుళం, నవంబరు 24, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ వారి సౌజన్యంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) శ్రీకాకుళం యందు రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసితిరి. ముఖ్య అతిథిగా స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకుంటారని, ఈ రోజున భారతదేశ రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ చేత ఆమోదించబడిందని, రాజ్యాంగ దినోత్సవాన్ని "సంవిధాన్ దివస్" అని కూడా పిలుస్తారని. దీనిని జాతీయ న్యాయ దినోత్సవంగా కూడా పరిగణిస్తారు. 2015 నుండి ఈ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుంటున్నారని అన్నారు కళాశాల పౌరశాస్త్రం అధ్యాపకులు టి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును గుర్తుచేసుకోవడం, రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషిని గౌరవించడం, మరియు ప్రజాస్వామ్య విలువలు, ప్రాథమిక హక్కులు, దేశం యొక్క పాలనా విధానం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం. నవంబర్ 26న జరుపుకునే ఈ రోజు, రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను మరియు అది దేశానికి ఎలా పునాదిగా నిలిచిందో తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల NSS ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాస పాత్రో పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం ద్వారా, ప్రజలలో రాజ్యాంగంలోని సూత్రాలు, ప్రాథమిక హక్కులు, విధులు మరియు దేశం యొక్క ప్రజాస్వామ్య విలువలు గురించి అవగాహన కల్పించబడుతుందన్నారు. యువజన సర్వీసులు శాఖ సెట్‌శ్రీ సూపరింటెండెంట్ ఎల్.రేఖ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ పాలన వ్యవస్థకు పునాది వంటిదని, ఇది భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక మరియు ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా స్థాపిస్తుంది. ఈ రోజున ఆ ఆర్టికల్స్ ఉన్న ప్రాముఖ్యతను గుర్తు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు డి పాల్గుణరావు, హిస్టరీ అధ్యాపకులు పి.ప్రసాదరావు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ యస్ సత్యనారాయణ మేరా యువ భారత్ వాలంటీర్లు అరుగుల దిలీప్ కుమార్, మట్ట ప్రియాంక యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది




**– మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు ఎస్. వాణీ**

శ్రీకాకుళం, నవంబరు 26, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని మండల లీగల్ సెల్ కమిటీ అధ్యక్షులు ఎస్. వాణీ తెలిపారు. గురువారం కోర్టులోని బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం అంటే: ఒక దేశం యొక్క ప్రాథమిక నియమాలు, సూత్రాల సమాహారమన్నారు. ఒక దేశాన్ని పాలించబడాలి అనే దానికి సంబంధించి ప్రాథమిక సూత్రాలు ప్రభుత్వం ఎలా పనిచేయాలో స్వేచ్ఛలను రక్షిస్తుందని వివరించారు. చట్టాలు రూపొందించడానికి ఒక చట్టాన్ని అందిస్తుందన్నారు. దీనిని 1949 నవంబరు 26న రాజ్యాంగ సభ ఆమోదించిందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించారన్నారు. ప్రభుత్వ స్వరూపాన్ని, దాని కార్యకలాపాలను, విధానాన్ని తెలిపి చట్టాల సముదాయం, రాజ్యాంగం ఒక దేశానికి వెన్నెముక లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భారత రాజ్యాంగం గుర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. కొండలరావు, సీనియర్ న్యాయవాదులు డి. రాజ్ కుమార్, ఆర్ కె నాయుడు, జి. అప్పారావు, వి. శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో యువ నాయకులు

శ్రీకాకుళం, నవంబర్ 26, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధి 21వ డివిజన్ చాపురం లో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో యువనాయకులు ధర్మాన రామ్ మనోహర్ నాయుడు పాల్గొన్నారు. వారితో పాటు పట్టణ అధ్యక్షులు సాధు వైకుంఠం , చాపురం మాజీ సర్పంచ్ అల్లు లక్ష్మీనారాయణ, అనిల్, మౌళి, అఖిల్, వినోద్, చిన్న,రాజుకుమార్ సోమేష్, మల్లేసు, ఢిల్లీ, రాజు, శేఖర్, నాయుడు, వేణు, కలగ రాము, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు ,మహిళలు యువత అందరూ పాల్గొన్నారు.



## అల్టిమేట్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5తో

**– ఐక్యూ 15 ఆవిష్కరణ**

విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్: అత్యుత్తమ పనితీరుకు ప్రసిద్ధి చెందిన ఐక్యూ ఈరోజు తన ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 15ను ఆవిష్కరించింది. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లో అత్యుత్తమ సామర్థ్యాలతో రూపొందించిన ఈ ఐక్యూ 15 మరింత వేగం, స్థిరత్వం, మల్టీటాస్కింగ్ సామర్థ్యం కోరుకునే యువ ప్రొఫెషనల్స్ కోసం రూపొందించబడింది. భారతీయ ఫ్లాగ్‌షిప్ ఫోన్లకు కొత్త ప్రమాణాలతో ఐక్యూ 15లో పరిశ్రమలోనే అత్యుత్తమమైన శామ్‌సాంగ్ 2కె ఎం14 ఎల్ఈపీడీ ఓఎల్ఈడీ డిస్ప్లేను అందించారు. ఇది ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లో తొలిసారి అందుబాటులోకి వస్తోంది. ఫోన్ 2600 నిట్స్ (హెచ్‌బీఎం) ప్రకాశంతో భారతదేశంలోనే అత్యంత ప్రకాశవంతమైన డిస్ప్లేను అందిస్తుంది. 6000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్‌నెస్‌తో ఏ లోపలి లేదా బయటి వాతావరణంలో అయినా అత్యద్భుత స్పష్టతను ఇస్తుంది. పనితీరు విషయానికి వస్తే ఐక్యూ 15లో భారతదేశంలోనే వేగవంతమైన స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 ప్రాసెసర్ ప్రత్యేకమైన సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ3ను ఉపయోగించారు. ఇది అసమానమైన వేగం, ఎఫిషెన్సీని అందిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద 8కె సింగిల్ లేయర్ వీసీ కూలింగ్ సిస్టమ్ ఫోన్‌ను అధిక పని భారం ఉన్న సమయంలో కూడా చల్లగా ఉంచుతుంది. ఇందులో భారీ 7000ఎంఏహెచ్ సిలికాన్ అనోడ్ బ్యాటరీను అమర్చారు.

## జ్ఞాన జ్యోతిలో రాజ్యాంగ దినోత్సవం



నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణం మారుతి నగర్ లోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాతల ఆశయాలకు విద్యార్థులు అందరూ కృషి చేయాలని, భారత రాజ్యాంగం సమానత్వ భావనతో ప్రజలందరికీ హక్కులను పంచిందని, స్వేచ్ఛ జీవితాన్ని కల్పించిందని యాజమాన్య ప్రతినిధులు అన్నారు. విద్యార్థులకు రాజ్యాంగ స్ఫూర్తిని రగిలించే వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనము, క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులకు రాజ్యాంగ విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులు వెలమల భాస్కరరావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి ఆదాయం రూ.6.91లక్షలు



కోటబొమ్మాళి, నవంబరు 26, మేజర్‌న్యూస్: స్థానికంగా కొలువైయున్న కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో ధర్మహుండీలు లెక్కించగా, 60 రోజులుగాను రూ. 6.91.975 లు ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖాధికారులు, భక్తులు సమక్షంలో ధర్మ హుండి లెక్కించారు. ఈ కార్యక్రమంలో రావివలస ఈవో జి. గురునాధ్, ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, సభ్యులు మంచాల వెంకటరావు, దేవాది లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్‌కు అంతరాయం

కోటబొమ్మాళి, నవంబరు 26, మేజర్ న్యూస్: మండలంలో గల నిమ్మాడ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిమ్మడ, చిన్నబమ్మిడి, పెద్దబమ్మిడి, వాంద్రాడ, ఎత్తురాళ్లపాడు, గట్లపాడు, తులసిపేట, చవితిపేట, చిట్టివలస, హరిశ్చంద్రపురం, రాజపురం, నర్సింగపల్లి, వెంకటాపురం, పంతులపేట మొదలగు గ్రామాలకు అలాగే పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలుపు చేయబడునని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్‌కు ఎమ్మెల్యే ఎంజీఆర్ ఘన నివాళి



పాతపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజకవర్గంలో ఎల్ ఎన్ పేట మండలంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవింద .ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ దృష్టి భారత ప్రజా సంపత్తిని బలోపేతం చేసింది అని కొనియాడారు.అంబేద్కర్ చూపించిన సమానత్వ, న్యాయం మార్గంలో అందరం నడవాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా రాజ్యాంగం దినోత్సవం



**ఎల్ ఎన్ పేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** లక్ష్మీ నర్సు పేట గ్రామానికి చెందిన మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మోడల్ ప్రాథమిక పాఠశా, లయన్స్ క్లబ్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక,శ్రీకాకుళం జిల్లా సక్షంబీ గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ మరియు ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వక్తలు భారత రాజ్యాంగం గూర్చి మరియు రాజ్యాంగం విలువలు కాపాడాలి అని తెలిపారు మరియు రాజ్యాంగం పీఠిక ను అందరూ కలసి ప్రతిజ్ఞ చేశారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి, సక్షం జిల్లా కన్వీనర్, గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి, ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక మండల గౌరవ అధ్యక్షులు,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు లయన్.డా.ఎం.కె.మిశ్రోబీ ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి, ఉపాధ్యాయులు ఎన్.రామరావు,పి.లక్ష్మణరావు,అంగన్వాడీ టీచర్లు ఆరుద్రబీ విజయ లక్ష్మి మరియు విద్యార్థి –విద్యార్థీనీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల మరియు కెజిబివి లలో రాజ్యాంగం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీలో - కాశీబుగ్గ విద్యార్థిని లాల్య



**పలాస, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో 8,9,10వ తరగతి లో చదువుకుంటున్న విద్యార్థులకు మూడు స్థాయిలలో పోటీలు నిర్వహించి మొదటి స్థానం పొందిన విద్యార్థినికి బుధవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఆర్ సి హెచ్ లాల్య హాజరయ్యారు.రాష్ట్రం మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రతిభ పరీక్షలు నిర్వహించి అందులో మొదటి స్థానం పొందిన వారిని మాక్ అసెంబ్లీలో పాల్గొనే అవకాశాన్ని కల్పించారు. ఇందులో పాల్గొనే సభ్యులు ఎంతో అనుభవం ఉన్నవారిగా వ్యవహరించడం ఆనందదాయకం అని లాల్య సంతోషం వ్యక్తం చేసారు.

## శాంతి నగర్‌లో 'అర్చన కలెక్షన్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలోని శాంతి నగర్‌లో 'అర్చన కలెక్షన్' స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలుపుతూ, వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో కొర్లకోట విద్యార్థిని ప్రతిభ

### - కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**సరుబుజ్జిలి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం కొర్లకోట హై స్కూల్ పదో తరగతి విద్యార్థిని కిల్లి సంధ్య వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచటంతో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొందారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యాశాఖ అధికారులు మండల స్థాయిలో భారత రాజ్యాంగం, పార్లమెంటు వ్యవస్థ అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అలాగే మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయిలో జరిగిన రాష్ట్ర రచన పోటీల్లో, కొర్లకోట హైస్కూల్ విద్యార్థిని కిల్లి సంధ్య ప్రతిభ కనబరచడంతో బుధవారం శ్రీకాకుళంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని సంధ్యకు కలెక్టర్ మెమొంటో ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు శివరాం శ్రీనివాసరావు తోపాటుగా గ్రామస్తులు అభినందించారు.

## మద్భగవద్గిత - జ్ఞాన యజ్ఞం కార్యక్రమం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు



**పాతపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ఈ రోజు పాతపట్నం మండలం శ్రీ శివానంద కుటీర్ కె. గోపాలపురం గ్రామస్తులు ఆహ్వానం మేరకు వారి ఆధ్వర్యంలో "శ్రీ మద్భగవద్గిత –జ్ఞాన యజ్ఞం కార్యక్రమం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ స్వామి శ్రీనివాసనంద సరస్వతి, కమలానంద స్వామి జీ , శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ కే. గోపాలపురం గ్రామాన్ని ఆధ్యాత్మిక గ్రామంగా తీర్చిదిద్దిన సిద్ద పురుషుడు పడాల శ్రీనివాసరావు సేవలు శిరస్మరణీయమని కొనియాడారు.భగవంతుని అనుగ్రహం తోనే ఈ గ్రామం నేడు ఆధ్యాత్మిక గ్రామం గా పరిపూర్ణత చెందుతోంది. కే. గోపాలపురం గ్రామం ఇందుకు నిదర్శనం గా నిలుస్తుంది అన్నారు.ఇటువంటి భగవత్ సేవా కార్యక్రమం లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. 18 రోజులపాటు ఈ గీతాయజ్ఞ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం వెనుక స్వామి వారి ఆదేశం ఉందని ఆయన పేర్కొన్నారు.అనంతరం శివానంద కుటిర్ సభ్యులు జిల్లా అధ్యక్షులకు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆధ్యాత్మికవేత్త తూలుగు తిరుపతిరావు మాస్టర్,శివానంద కుటిర్ సభ్యులు,భక్తులు, బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**పలాస, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది.నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం పలాస జూనియర్ కోర్టులో మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మరియు జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.న్యాయవాదులు,కోర్ట్ సిబ్బంది మరియు కక్షిదారులతో రాజ్యాంగ పీఠిక ను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ సార్వభౌమ, సాంఘిక లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర విలువలను కాపాడుతూ పౌరులందరికీ సమన్యాయం చేయడం రాజ్యాంగం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు.ఈ సందర్భంగా జడ్జి మాధురి మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.అంతే కాకుండా ఈరోజు వరకట్న వ్యతిరేక దినోత్సవం అని వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం రెండు నేరమని అన్నారు.వివాహ మనేది ఎంతో పవిత్రమైనదని,ఇరువురి జీవితాలు,రెండు కుటుంబాలు కలిసి ప్రయాణం చేసే ఒక ప్రక్రియ అని ఇటువంటి విషయాలలో వరకట్నం ముడిపెట్టరాదని నైతిక విలువలు పాటించాలని జడ్జి మాధురి కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీపీ రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులుఫయాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు బికేఆర్ పట్నాయక్,జాయింట్ సెక్రెటరీ జిఎంఎస్ అనిల్ రాజ్, ఏ.జి.పి పిండి వెంకటరావు, సీనియర్ న్యాయవాదులు జి ప్రభాకర్, శ్యాంసుందర్, తేజేశ్వరరావు, కోత. రజిని కుమార్,చిట్టిబాబు, లోకేశ్వరరావు, హనుమంతు. దివ్య, శ్రీనివాసరావు, సూపరెండెంట్ కే కృష్ణ, కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా. అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన రెడ్డి శాంతి



**పాతపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, పాతపట్నం మండలంలోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులతో కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రెడ్డి శాంతి మాట్లాడుతూ, దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయులు డా. బి.ఆర్. అంబేద్కర్ గారిని ఈ పవిత్రమైన రోజున స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఆయన అందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం. సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మహోన్నత ఆశయాలకు మన రాజ్యాంగం ప్రతీకగా నిలుస్తోంది, అన్నారు. ప్రజలందరూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు.

## రైతంగ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ తుడుము, సుబ్బారావు

**దుంబ్రిగుడ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రైతన్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి సుబ్బారావు అన్నారు. మండలంలోని సొవ్వ పంచాయితీలో పంచాయితీ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో రైతు ఇంటికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో రైతులను మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గిరి రైతులు నూతన సాగు విధానాలను ఆచరించడంతోపాటు రసాయన ఎరువులు వినియోగం తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించడం, నీటి లబ్ధిదారుగా పంట సాగులో నూతన సాగు పద్ధతులు అవలంబించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచిన రైతంగ పథకాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ ఎంపీపీ దన్నే రావు, సొసైటీ బ్యాంక్ మాజీ అధ్యక్షులు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమార్కుల కబంధహస్తాలలో విధ్వంసానికి గురైన ప్రభుత్వాస్తులను ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడేదెప్పుడు?

**పాతపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** శాసనసభ్యుడు మామిడి గోవింద గారికి ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి సూటి ప్రశ్న ఆక్రమణలకు గురైన ఎర్ర చెరువును అధికారులతో కలిసి పరిశీలించి ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మనది అని ఆక్రమణలు తొలగించాలని శాసనసభ్యుడు మామిడి గోవిందరావు అధికారులను ఆదేశించి ఇంతకాలం అవుతున్నప్పటికీ కూడా ఎటువంటి ఆక్రమణలు తొలగించలేదు అని అందువలన ఆ కార్యక్రమము ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడడం కోసం చేసినది కాదు అని అది ప్రచారము ఆర్భాటం కోసం చేసినదిగా భావించవలసి వస్తుంది అని ప్రభుత్వాస్తులను చెరువులను నీటి వనరులను ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడాలని పోరాడుతున్న సమాజ సేవకుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి అన్నారు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన ఈ పాతపట్నం అభివృద్ధికి అవసరమైన ఈ ప్రాంతానికి అనుకొని ఉన్న ఈ ప్రభుత్వ భూములను మరియు పర్యావరణానికి అవసరమైన సహజ వనరులను కూడా కొంతమంది ఆక్రమణదారులు అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ అధికారులతో కలిసి ఆక్రమించుకొని అమ్ముకుంటూ ఉన్నారు పంచాయతీ అధికారులు బాధ్యతారాహిత్యం గా ప్రవర్తిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఈ వనరులను ప్రకృతిని పర్యావరణాన్ని విధ్వంసం కలిగించే విధంగా భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం వీరు చేస్తున్న ఈ విధ్వంసకర కార్యక్రమాలు వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తుల కోసం స్వార్థ ప్రయోజనాలను ఆశించిన పిల్లలు జన్మనిచ్చిన తమ కన్న



తల్లిదండ్రులను దారుణంగా హత్య చేసినట్లుగా భావించవలసి వస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమాల వలన ఈ ప్రాంత అభివృద్ధి ఆగిపోవడంతో పాటు భూగర్భ జలాలు కూడా ఎండిపోయి ఈ ప్రాంతమంతా ఎడారిగా మారిపోయి ప్రజలు మరియు జీవరాసులు తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉన్నందున ఈ ఆస్తుల తో పాటు ఈ వనరులను కూడా కాపాడాలని సుదీర్ఘ కాలము నుండి అవమానాలను దాడులను సైతం ఎదుర్కొని అనేక విధాలుగా పోరాడుతున్నాను అని ఈ విషయాన్ని మీరంతా గమనించాలి అని అన్నారు ఆనాడు జరిగిన పరిస్థితులను ప్రస్తుతం జరుగుతున్న ఈ వాస్తవ పరిస్థితులను మరియు భవిష్యత్తులో జరగబోయే దారుణ పరిస్థితులను ప్రజలు ఊహించుకొని ఆనాడు నన్ను విమర్శించిన ఈ మానవ సమాజం ప్రస్తుతం అభినందిస్తూ ఉండడం ఇది ఈ ప్రాంత అభివృద్ధికి సంకేతముగా భావించవలసి వస్తుంది అని అన్నారు ప్రజలు ఇచ్చిన ఈ ధైర్యంతో ఆక్రమణలకు గురై అన్యాక్రాంతమైన ఈ వనరులను అక్రమార్కుల కబంధహస్తాల నుండి విడిపించే వరకు అవిశ్రాంత పోరాటం చేయడం జరుగుతుంది అని తమ నిర్ణయాన్ని తెలియజేశారు ఈ సామాన్యుడికి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాను. అన్న శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ఎర్ర చెరువు ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఆదేశించిన ఆక్రమణలకు గురైన ప్రభుత్వ ఆస్తులను మరియు నీటి వనరులను కాపాడాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాన సత్య ప్రసాద్ గారికి అదేవిధంగా ఆ శాఖకు సంబంధించిన అత్యున్నత అధికారి అయిన శ్రీ ఆర్. పి సిసోడియా ఐ ఏ యస్ కూడా ఫిర్యాదుల ద్వారా కోరినప్పటికీ కూడా ఇంతవరకు ఎక్కడ కూడా ఒక ఇంచి ప్రభుత్వ భూమిని గాని ఒక నీటి బిందువుని గాని కాపాడిన దాఖలాలు లేవు అని అందువలన ఈ కార్యక్రమం ప్రభుత్వాస్తులను ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడడం కోసం చేసినది కాదని ప్రచార ఆర్భాటం కోసం మరియు వ్యక్తిగత ప్రయోజనం కోసమే చేసినదిగా భావించవలసి వస్తుంది అని అన్నారు నీటి వనరులను కాపాడాలని చట్టాలు చెబుతున్నప్పటికీ న్యాయస్థానాలకు కూడా స్పష్టమైన మార్గదర్శకాలు ఆదేశాలను జారీ చేసినప్పటికీ మరియు సామాజిక బాధ్యత కలిగిన సంస్థలు కూడా పోరాడుతున్నప్పటికీ కూడా ఈ ఎర్ర చెరువును ఉద్యానవనముగా ఎలా తయారు చేస్తారు అని ప్రశ్నిస్తూ అది మీ అవగాహన రహిత్యానికి ఒక నిదర్శనముగా భావించవలసి వస్తుంది అని విమర్శించారు ఎర్ర చెరువు ఆధునికీకరణకు మీ ఆదేశాల మేరకు కొంతమంది సమాజ సేవకుల ముసుగులో ఉన్న మీ పార్టీ నాయకులు ఎటువంటి ఆక్రమణలు తొలగించకుండా అక్రమ నిర్మాణదారులకు సహకరించే విధముగా ఆగమేఘాల మీద ఆ చెరువు గర్భాన్ని కొంత చదును చేసి ఇంత కాలం అవుతున్నప్పటికీ కూడా పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించకపోవడం వలన పలు అనుమానాలకు తావు ఇస్తున్నందున పర్యావరణ పరిరక్షకుడైన శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉంటుంది అని అన్నారు ఈ ప్రాంతంలో ఉన్న ఆక్రమణలకు గురైన ప్రభుత్వ ఆస్తులను సహజ వనరులను అక్రమార్కుల కబంధహస్తాల నుండి పూర్తిగా విడిపించి ఈ విధ్వంసానికి కారకులైన ప్రతి ఒక్కరి చేతులకు సంకెళు వేసే వరకు అవిశ్రాంత పోరాటం చేయడం జరుగుతుంది అని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి హెచ్చరించారు.

# రాజ్యాంగ రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

## – రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా వ్యక్తృత్వం పోటీలు



**కోటబొమ్మాలి, నవంబరు 26, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడు బాధ్యతని కోటబొమ్మాలి టిడిపి పట్టణ నాయకుడు నౌగాపు నాగరాజు అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదం దినోత్సవ సందర్భంగా బుధవారం కోటబొమ్మాలిలో గల నలంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు " భారత రాజ్యాంగం– పరిరక్షణకై ప్రజలు భాగస్వామ్యం " అనే అంశంపై తలగాపు ఝాన్సీ మెమోరియల్ ఆధ్వర్యంలో వ్యక్తృత్వం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం రాజ్యాంగం ద్వారా సంక్రమించినవేనని, సమాజంలోని ప్రతి వ్యక్తి– చదువు లేని వాడు, విద్యాధికుడు , కూటికి లేని నిరుపేద , ధనవంతుడు ఎవరైనా ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పరిధిలో మనుగడ సాగించిన వారేనని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలతో దేశ ప్రజలు నేడు స్వేచ్ఛ యుత జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. నలంద పాఠశాల కరస్పాండెంట్ మంచాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, దేశంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి రచించిన భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26వ తేదీన జాతికి అంకితం చేసి రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలిచారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ విలువలను పరిరక్షించే క్రమంలో విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు విద్యాసంస్కరణలో మార్పులు చేస్తే, మంచి క్రమశిక్షణ కలిగిన సమసమాజ స్థాపనకు మార్గదర్శక నిలిచే అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అనంతరం డిబేటింగ్ పోటీల్లో విజేతులైన కె. కార్తీక్, పి. కరుణాకర్, కె. జయశ్రీ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎర్నాగుల మురళీమోహన్, నెమలిపురి నగేష్, హనుమంతు మాధవరావు, దుర్గారావు, గాంధీ సేవా సమితి ప్రతినిధులు సకల భక్తుల శ్రీనివాసరావు, సకల భక్తుల త్రినాధరావు, సుసరాపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ పార్లమెంట్

**పెదబయలు, నవంబర్ 26, మెజన్యూస్:** మండలం కేంద్రం లోగాల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు వన్ పెదబయలు లో విద్యార్థులకు మాక్ పార్లమెంటును ఏ రుపాటు చేసి అవగానాకల్పించారు. బుధవారం పాఠశాల లో మాక్ పార్లమెంట్లో విద్యార్థులకు ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల ద్వారా చట్టాలను బిల్లులను ఏ విధంగా పాస్ చేస్తారో విద్యార్థులు చేసి చూపడం జరిగింది. స్పీకర్ గా ఆనంద్, ప్రధానమంత్రిగా గౌతం, ప్రతిపక్ష నాయకులుగా భరత్ కుమార్, వీరితోపాటు పార్లమెంటేరియన్లుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండన్న తో పాటు రవికుమార్, బాలకృష్ణ, మందన్న, చిరంజీవి, సాధురం, సంతోష్, రామ్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొని మాక్ పార్లమెంటును విజయవంతం చేశారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - ఉపాధ్యాయుడు రామకృష్ణ

**దుంబ్రిగుడ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పాఠశాల ఉపాధ్యాయుడు రామకృష్ణ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులు పొందిన దేశ ప్రజలకు ప్రశ్నించే హక్కు, ఓటు హక్కు ప్రధాన మైనవని, ప్రాథమిక హక్కులను కాల రాయాలని ప్రయత్నిస్తే రాజ్యాంగం అనే ఆయుధం ప్రతిఘటిస్తుందన్నారు. దేశంలోని అన్ని వర్గాలహితం, అట్టడుగు వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాజ్యాంగాన్ని దూరదృష్టితో రచించారని కొనియాడారు. అంబేద్కర్ కృషి వల్లనే నేడు బడుగు, బలహీన వర్గాల ప్రజలు హక్కులు, సంక్షేమ పథకాలను పొందుతున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా యువత పాటుపడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ విశిష్టతపై అవగాహన



**అరకులోయ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని పాఠశాలలు,కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు,గ్రామాలలోని నిరక్షరాస్యులైన గిరిజనులకు భారత రాజ్యాంగ విశిష్టత, రాజ్యాంగం కోసం మహానుభావులు చేసిన కృషిలపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగ 76వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వేర్వేరుగా బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు ఆధ్వర్యంలో, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ నేతృత్వంలో,స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో ఎ. లవరాజు సారధ్యంలో, జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన యువ నాయకుడు పాచిపెంట. చిన్నస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి,విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు వ్యాసరచన,క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో గ్రామ సచివాలయ ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు,స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, ఎంపీడీవో ఎ.లవరాజు, కాంగ్రెస్ యువ నాయకుడు పాచిపెంట. చిన్నస్వామి విడివిడిగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ,సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ,బాధ్యత గల పౌరులుగా మెలుగుదామని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అందరికీ స్ఫూర్తి అని వారు పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులు,విధులు, భావ ప్రకటన,స్వేచ్ఛ వంటి ఎన్నో వరాలను రాజ్యాంగం ప్రసాదించినట్టు వారు వివరించారు. ఈ నేపథ్యంలో మనమంతా రాజ్యాంగ సమస్యలను కాపాడేందుకు కట్టుబడి ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చార్ట్ ఎగ్జిబిషన్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల అధ్యాపకులు డాక్టర్ ఎం. కృష్ణ మోహన్, పి. నాగబాబు, వై. విజయలక్ష్మి, ధర్మారావు, స్వర్ణలత, నాగేశ్వరరావు, గణేష్, సుందరీ రాణి, రాజు, లచ్చన్న, అప్పారావు, సోంబాబు, అంబిక, సునీల్, రామన్న, భవాని, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎకనామిక్స్ గెస్ట్ ఫ్యాకల్టీ భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**పలాస, నవంబర్ 26, మేజర్ న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ గెస్ట్ అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ డాక్టర్ జె వెంకట లక్ష్మి బుధవరం ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ 55 శాతానికి పైగా మార్కులతో పూర్తిచేసి ఉండాలని,నెట్,ఏపీసెట్,పి హెచ్ డి వంటి అదనపు అర్హత ఉన్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల(నవంబర్)28 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నవంబర్ 29 న డెమో,ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

## సుంకరమెట్ట సర్పంచ్ పై ఆరోపణలు అవాస్తవం



**అరకులోయ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి. చిన్నబాబు పై కొందరు చేస్తున్న ఆరోపణలు, విమర్శలలో వాస్తవం లేదని ఆ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,పలు గ్రామాల ఆదివాసీ గిరిజనులు స్పష్టం చేశారు. నిస్వార్థంతో ప్రజలకు సేవ చేస్తున్న సర్పంచ్ చిన్న బాబు పై గిట్టని కొందరు వ్యక్తులు చేస్తున్న నిరాధారణమైన ఆరోపణలు, విమర్శలను ప్రత్యేక గ్రామ సభలో గిరిజనులు బుధవారం ఖండించారు. ఈ ప్రత్యేక గ్రామసభలో పంచాయతీ పాలకులు,వివిధ గ్రామాల గిరిజనులు మాట్లాడుతూ సర్పంచ్ పై అవాస్తవ ఆరోపణలు,విమర్శలు చేసిన వ్యక్తులపై మండిపడ్డారు. నిజానిజాలు తెలుసుకోకుండా బాధ్యతగల సర్పంచ్ పై బురద జల్లడం తగదంటూ వారంతా ఆ ఆరోపణలు,విమర్శలను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి. చిన్నబాబు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో తాను చేపట్టిన అభివృద్ధి కార్యకలాపాలను చూసి ఓర్వలేక కొంతమంది తనపై బురద జల్లుతున్నారన్నారు. సుంకరమెట్ట పంచాయతీ లో 2014వ సంవత్సరంలో సంభవించిన హుదూద్ తుఫాను వల్ల కొండ చరియలు విరిగిపడడంతో పిరిబంద, బోయిగడ తదితర గ్రామాల గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు. బాధిత గిరిజనులను ఆదుకునేందుకు ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేసిందన్నారు. 109 బాధిత గిరిజన కుటుంబాలకు సుంకరమెట్ట పంచాయతీ హెడ్ క్వార్టర్లలో మోడల్ కాలనీ నిర్మించడానికి అప్పటి ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈ నూతన గృహాల నిర్మాణాల కోసం అవసరమైన ఆరు ఎకరాల భూమిని సేకరించి గుర్తించడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులతో కలిసి తాము గుర్తించిన భూమి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో పీఎం జన్ మన్ లో భాగంగా సామాజిక భవన నిర్మాణం కోసం భూమిని కేటాయించినట్టు ఆయన తెలిపారు. అయితే ఈ భూముల గుర్తింపు, కేటాయింపులలో అవకతవకలు జరిగాయని, అవినీతికి పాల్పడ్డారని, కొందరు అవాస్తవ ఆరోపణలు, విమర్శలు చేసి రాజకీయంగా దెబ్బ కొట్టాలని ప్రయత్నిస్తుండడం తగదన్నారు. ప్రజాధరణ పొందుతున్న తనను అభాసుపాలు చేయడానికి చూస్తే సహించేది లేదని సర్పంచ్ గెమ్మెలి. చిన్న బాబు హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు గురుమూర్తి,నాని బాబు, తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెట్టెలి. రాము,కె. గాసి,పిరిబంద గ్రామ పెద్దలు, పలువురు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకుంటున్న జనసేన ప్రమాద బీమా

**– అనకాపల్లి నియోజకవర్గం లోని ఇప్పటివరకు 12 మంది కుటుంబ సభ్యులను ఆదుకున్న బీమా**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన మొదటి రోజు నుంచి కష్టకాలంలో కార్యకర్తకు అండగా నిలబడాలని ఉద్దేశంతో జనసేన పార్టీ ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టిన తరుణంలో అనకాపల్లి నియోజకవర్గం, అనకాపల్లి మండలం, కసింకోట మండలం, అనకాపల్లి పట్టణం లో ప్రమాదవశాత్తు మరణించిన 12 మంది క్రియాశీల కార్యకర్తల కుటుంబానికి జనసేన పార్టీ ప్రమాద బీమా 5,00,000/- రూపాయల చొప్పున 60,00,000 లక్షలు రూపాయలు ప్రమాద బీమా విజయవాడలో జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా అందుకున్న కుటుంబ సభ్యులు. బుధవారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో కుటుంబ సభ్యులందరూ మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ తమ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన కార్యకర్తలు మృతి చెందగా కుటుంబాలకు భీమా సొమ్ము పార్టీ నుండి అందించారని అయినప్పటికీ అవసరమైతే వారి కుటుంబాలకు అండగా నిలబడతామని హామీ ఇచ్చారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో నూతన వ్యవసాయ మార్గదర్శకాలు

**– రైతులకు ఐదు సూత్రాలతో అవగాహన**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** జిల్లాలో నవంబర్ 24 నుండి 29 వరకు జరుగుతున్న "రైతన్న మీకోసం" కార్యక్రమం భాగంగా మునగపాక మండలం తిమ్మరాజుపేట ఆర్.ఎస్.కె కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, మునగపాక మండల వ్యవసాయ అధికారి రంగా రావు హాజరై రైతులతో నేరుగా మాట్లాడి పంటల నిర్వహణ, శాస్త్రీయ సాగు పద్ధతులు, ఎరువుల వినియోగం, పంటల రక్షణ వంటి అంశాలపై వివరంగా సూచనలు అందించారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా ఉత్పాదకత పెరగడం, ఖర్చులు తగ్గడం, మట్టి ఆరోగ్యం మెరుగుపడటం వంటి ప్రయోజనాలను అధికారులు వివరించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో రైతులకు ఐదు ముఖ్య సూత్రాలను తెలియజేసారు. మట్టి ఆరోగ్యాన్ని పరీక్షించుకుని అవసరమైన ఎరువులు మాత్రమే వినియోగించడం, నీటి నిర్వహణలో మెరుగైన పద్ధతులను అనుసరించడం, పురుగు–వ్యాధుల నియంత్రణలో శాస్త్రీయ మార్గాలను పాటించడం, మరియు మార్కెట్ అవగాహనతో పంటల ప్రణాళికను రూపొందించడం వంటి ఈ ఐదు సూత్రాల అమలు వల్ల రైతుల దిగుబడులు, ఆదాయం స్థిరంగా పెరుగుతాయని అధికారులు గుర్తించారు. రైతుల సమస్యలు, సందేహాలను అధికారులు సమగ్రంగా వినిపించి వెంటనే పరిష్కార మార్గాలను సూచించారు. జిల్లాలో ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 1,06,000 మంది రైతు కుటుంబాలకు సేవలు అందించబడినట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో రైతులను చేరుకుని వారి వ్యవసాయ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు.

# పరవాడలో ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమం

**పరవాడ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అక్షర ఆంధ్రా(ఉల్లాస్) కార్యక్రమం లో భాగంగా బుధవారం వాలంటీర్ టీచర్స్ కి శిక్షణ ఇచ్చి పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంపిడిఓ రమేష్ నాయుడు మాట్లాడుతూ వయోజనలకు, అక్షర ఆంధ్రా కార్యక్రమం లో భాగంగా చదువు నేర్పించుటకు గాను ఈ సంవత్సరం పరవాడ మండలం కి వెలుగు డిపార్ట్మెంట్ ద్వారా 1500 ల మంది మహిళలు కి మరియు ఎన్ఆర్ఈజీఎస్ డిపార్ట్మెంట్ ద్వారా 800 ఉపాధి కూలీలు (మగ వారికి)కి మొత్తం 2300మందికి చదువు నేర్పించి, అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి 10మంది అభ్యాసకులు కు ఒక వాలంటీర్ టీచర్స్ (ఏ విధమైన పారితోషికం లేకుండా స్వచ్ఛందంగా) ను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చారు. వారికి ఈ రోజు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.సాయి శైలజ ఏపి ఎం బి రంగారావు, ఏ పీ ఓ పిఅంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# వాల్టెయిర్ డివిజన్ సంవిధాన్ దివాస్ జరుపుకుంది



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ఈస్ట్ కోస్ట్ రైల్వే లో వాల్టెయిర్ డివిజన్ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని, సంవిధాన్ దివాస్‌ను బుధవారం ఉత్సాహంగా జరిపారు. డి ఆర్ ఏం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అధ్యక్షత వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకునే ఈ దినోత్సవం, రాజ్యాంగ సభ 26 నవంబర్ 1949న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజుని, ఇది జనవరి 26, 1950న అమల్లోకి వచ్చిందని డి ఆర్ ఏం తెలిపారు. 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిచమన్నారు. రాజ్యాంగ ప్రధాన నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ సభలోని ఇతర సభ్యులకు నివాళులు అర్పిస్తుంది. ఈ సంవత్సరం వేడుకల థీమ్ "హమారా సంవిధాన్, హమారా సమ్మాన్" (మన రాజ్యాంగం, మన గౌరవం). రాజ్యాంగ దినోత్సవం 2025ని స్మరించుకునేందుకు వాల్టెయిర్‌లోని డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో డివిజన్ అంతటా ఒక గొప్ప కార్యక్రమం నిర్వహించబడిందని, ఈ కార్యక్రమం దేశ పాలనకు మార్గనిర్దేశం చేసే ప్రధాన రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య సంప్రదాయాల పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించిందన్నారు. ఏ డి ఆర్ ఏం. ఇన్‌ఫ్రా ఇ. శాంతారామ్, ఏ డి ఆర్ ఏం. ఆపరేషన్స్ కె. రామారావు, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ జుసుఫ్ కబీర్ అన్సారీ, వాల్టెయిర్ డివిజన్‌లోని వివిధ విభాగాలకు చెందిన బ్రాంచ్ అధికారులు, అధికారులు మరియు సిబ్బంది వేడుకల్లో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో. డి ఆర్ ఏం లలిత్ బోహ్రా రాజ్యాంగ ప్రవేశికను చదివారు, దీనిని హాజరైన అందరు ఉద్యోగులు సమిష్టిగా పఠించారు. రోజువారీ జీవితంలో పనిలో వాటి ఔచిత్యాన్ని నొక్కి చెబుతూ, రాజ్యాంగ విలువలపై ప్రసంగించారు. డివిజన్ అంతటా ఉన్న ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించడంలో ఈ ఆదర్శాలను నిలబెట్టుకోవాలని ప్రోత్సహించారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో చిన్న శ్రీను



**పద్మనాభం, నవంబర్ 26,మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రజా వైద్యం ప్రజల హక్కు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైసిపి పార్టీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం పద్మనాభం మండలం రెడ్డిపల్లి పంచాయతీ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం కి విచ్చేసిన మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)రెడ్డిపల్లి లో అడుగడుగునా నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఘనమైన సాదర స్వాగతం తో బ్రహ్మరథం పట్టారు. స్థానికంగా ఉన్న ప్రజల వద్ద నుంచి మజ్జి శ్రీనివాసరావు సంతకాలు సేకరించారు. నేటి మీ పిల్లల ఉన్నత విద్యే రేపటి వారి ఉజ్వల భవిష్యత్తు అలాంటి ఉన్నతమైన విద్య మీకు దూరం అయితే బ్రతుకు చీకటి మయం అవుతుంది కనుక మీరంతా ఇకనైనా మేలుకోవాలని ప్రజలకు చిన్న శ్రీను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు సుంకరి గిరి బాబు భీమిలి నియోజకవర్గం యస్సి సెల్ అధ్యక్షులు ఈర్ల ఈశ్వర్రావు, బంగార ప్పుడు, సర్పంచ్ ఆది బాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# "వన్ ఇండియా త్రూ డిజిటల్ ఇండియా" పుస్తకాన్ని ఆవిష్కరించిన జస్టిస్ గవాయ్



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** డిజిటల్ పరివర్తన మరియు సామాజిక సమానత్వం పై జాతీయ చర్చకు ఒక మైలురాయిగా నిలిచే విధంగా ఏయూ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ మేక జేమ్స్ స్టీఫెన్ రచించిన "వన్ ఇండియా త్రూ డిజిటల్ ఇండియా" పుస్తకాన్ని ఈ రోజు న్యూఢిల్లీలో భారత ప్రధాన న్యాయమూర్తి (రిటైర్డ్.) భూషణ్ రామకృష్ణ గవాయి ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సామాజిక న్యాయం %ం% సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అమిత్ యాదవ్, ఐఏఎస్, అదనపు కార్యదర్శి శ్రీమతి కారలిన్ ఖోంగ్వార్ దేశ్‌ముఖ్, ఐఏఎస్, మెంబర్ సెక్రటరీ శ్రీ వి. అప్పారావు మరియు డైరెక్టర్ శ్రీ మనోజ్ తివారీ లు ఈ పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన గౌరవనీయులైన భారత ప్రధాన న్యాయమూర్తి (రిటైర్డ్.) బి.ఆర్ గవాయి ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, సామాజిక న్యాయాన్ని విస్తరించడానికి మరియు దీర్ఘకాలిక సామాజిక-ఆర్థిక అంతరాలను తగ్గించడానికి తోడ్పడే ఒక రాజ్యాంగ సాధనమని ఆయన వ్యాఖ్యానించారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశించిన స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం మరియు సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను బలోపేతం చేసే పరివర్తన సాధనంగా డిజిటల్ ఇండియాను రచయిత చూపడం పట్ల రచయిత ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ మానవ గౌరవాన్ని పెంచినప్పుడే సాంకేతికతకు అర్థం ఉంటుందన్నారు. అదే విధంగా సమానమైన, సాధికారత కలిగిన దేశం అనే డాక్టర్ అంబేద్కర్ కలను సాకారం చేసుకోవడానికి డిజిటల్ ఇండియా నేడు అత్యంత శక్తివంతమైన మార్గాన్ని అందిస్తుందన్నారు. "వన్ ఇండియా త్రూ డిజిటల్ ఇండియా" అనేది డిజిటల్ ఇండియా మిషన్ సమానమైన మరియు సమ్మిళిత దేశాన్ని సాధించడానికి ఒక వాహనంగా ఎలా పనిచేయగలదో వివరించే ఒక దూరదృష్టి గల నమూనాను అందిస్తుంది. 25 సమగ్ర మాడ్యూళ్ళ చుట్టూ రూపొందించబడిన ఈ పుస్తకం కింది కీలక రంగాలను వివరిస్తుంది.

## భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి

**- ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ**



**పాడేరు, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాఠశాల విద్యా శాఖ అధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల శాసనసభ నమూనా సమావేశంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ ప్రశంసా పత్రాలు అందజేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మూడు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శాసనసభ నమూనా సమావేశంలో భాగంగా వ్యాచరచన, క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించి నియోజకవర్గం వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి మూడు నియోజకవర్గం పరిధిలో ప్రథమ స్థానం పొందిన ముగ్గురు విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, మంత్రి వర్యుల సమక్షంలో మాక్ అసెంబ్లీలో పాల్గొనే అవకాశం దక్కిందని, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలకుచేరుకోవాలన్నారు. రంపచోడవరం నియోజకవర్గ వర్గం నుండి లక్ష్మీ కాంతరెడ్డి గవర్నమెంట్ హై స్కూల్ రంపచోడవరం, ఏ. మౌళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజవొమ్మంగి, పాడేరు నియోజకవర్గం నుండి ముగ్గు నవ్యశ్రీ, పదవ తరగతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాడేరు, ఎస్. హేమంత సాయి ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ కొయ్యూరు, అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుండి సంబాన దేవిశ్రీ గవర్నమెంట్ హై స్కూల్ కంట బుచ్చి గూడ, సీధరి సందేశ్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, అల్లంపుట్టు ప్రశంసా పత్రాలు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు , పాడేరు ప్రభుత్వం ఉన్నత పాఠశాల సోషల్ అసిస్టెంట్ సూర్యకుమారి పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పీఠికపై నాయకులు, అధికారుల ప్రమాణం






**విశాఖ సిటీ, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగు హాలులో రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ చైర్మన్, సభ్యులు అధికారులతో కలిసి రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగ పీఠికలో మౌలిక సూత్రాలకు కట్టుబడి అందరమూ జీవించాలని కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. నైతిక విలువలతో ప్రతీ ఒక్కరూ జీవించినప్పుడే సమాజం శు భిక్షంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. అనంతరం కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులతో ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ అంచనాల కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో శాసన సభ సభ్యులు పి. సూర్యనారాయణ రాజు, వరుదు కళ్యాణి, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, ఏలూరి సాంబశివరావు తో పాటు డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, రెవెన్యూ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, ఇతర విభాగాల అధికారులు ఉన్నారు. **జెడ్ పి లో:** భారత రాజ్యాంగ దినోత్సవం: డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిన విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన చారిత్రక దినాన్ని గుర్తుచేసుకుంటూ ఈ వేడుకను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా పరిషత్, విశాఖపట్నం చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిబ్బందిచేత ప్రతిజ్ఞ చేయించారు. సమానత్వాన్ని, న్యాయాన్ని, సౌభ్రాతృత్వం ప్రాముఖ్యతను తెలిపారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకి వెళ్లేలా కృషి చేయాలన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి కె.రాజ్ కుమార్ ఎ.పి.పి.ఆర్.యం.ఇ.ఎ అధ్యక్షులు యస్. సత్తిబాబు జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు, అధికారులు పరిపాలనాధికారులు పి.వి.వి.యస్. మూర్తి, డి. మంజువాణి, అమ్మాజి, బి. రాజేశ్వరి, ఎం.వి. నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

# ఎస్సీ సెల్ అధ్యక్షులు అప్పలసూరి



**అనందపురం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** భారతదేశ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆనందపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా దుమ్మెద అప్పలసూరి ఆనందపురం మండల ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభసందర్భంగా, ఆయన ఆనందపురంలోని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అప్పలసూరి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి గొప్ప విలువలను అందించిందని, ఈ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించి, పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ పి. సుబ్బారాయుడు , డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ .. మానిటర్ కమిటీ మెంబర్‌లు బోనెల ఏసేపు, జలగడుగుల శ్రీనివాసు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** బక్కన్నపాలెం పాఠశాల లో రాజ్యాంగ దిశోత్సవం సందర్భంగా బుధవారం ప్రధానోపాధ్యాయులు జి. నాగు ఆద్వర్యంలో ఉదయం ప్రార్ధనా సమయంలో రాజ్యాంగ దినోత్సవను ప్రతిజ్ఞగా నిర్వహించారు. తరువాత 'మాకసెంబ్లీని ' విద్యార్థులకు చూపించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల నిర్వాహకులు అందరూ 'రాజ్యాంగ ఏరిక' ను చదివారు. తరువాత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీ మరియు సెమినార్, క్విజే మరియు చిత్రరేఖనం పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేయడం జరిగింది. రాజ్యాంగం, చరిత్ర మరియు రాజ్యంగ నిర్మాతల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు " రాజ్య0గ ప్రజాస్వామ్యము ' పై జరిగిన ఆనెలైన్ క్విజ్ లో పాల్గొన్నారు. నిర్వహించిన కార్య క్రమాలకు సంబంధించిన జియో-ట్యాగ్ చేసిన ఫోటోలు, వి డియోలను అప్ లోడ్ చేశారు. విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమములో పాల్గొనుట వలన పాఠశాలలో పండుగ వాతావరణం కనిపించింది.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**బుచ్చయ్యపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివప్రసాద్ నారాయణ తన సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీడీవో శివప్రసాద్ నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించి ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడు తాలూకా బాధ్యత అని తెలిపారు. భారతదేశంలో ప్రతి పౌరుడికి సమానమైన హక్కులను మరియు బాధ్యతలను రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో లోవరాజు మరియు కార్యాలయంలో సిబ్బంది పాల్గొన్నారు.

# గీతం లో రాజ్యంగ దినోత్సవం



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. న్యాయ కళాశాల ఆవరణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద న్యాయ కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎ.రాజేంద్రప్రసాద్, డైరక్టర్ డాక్టర్ సి.హెచ్.లక్ష్మణరావు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె.ప్రతిమ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళు లర్పించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల విశ్రాంతి ప్రొఫెసర్ మధుసుధనరావు గౌరవ అతిధిగా హజరయ్యారు. భారత రాజ్యాంగం విశిష్ఠత, దేశ ప్రజాస్వామ్య పరిరక్షణలో రాజ్యాంగం ప్రాధాన్యతను వారు వివరించారు. రాజ్యాంగంలోని ప్రాధమిక హక్కులు, ఉపోద్ఘాతం ముఖ్య అంశాలను తెలియజేశారు. భారత ప్రభుత్వ అధికారిక పోర్టల్ ద్వారా నిర్వహించిన "రాజ్యాంగ ప్రజాస్వామ్యం" క్విజ్ పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్‌లను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా గీతం స్కూల్ ఆఫ్ హూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ మరియు గీతం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ప్రాధమిక హక్కులకు మార్పు అనే అంశం పై మాక్ లోక్‌సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిమన్ స్టూడెంట్ క్లబ్ విద్యార్థులు, లా విద్యార్థులు మరియు స్కూల్ ఆఫ్ హ్యూమానిటిస్ అండ్ సోషల్ సైన్సెస్ నుండి దాదాపు 40 మంది విద్యార్థులు మాక్ లోక్‌సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ నియమాలు మరియు విధానాలును తెలుసుకొనే అవకాశాన్ని కల్పించింది. రాజ్యాంగం యెక్క ప్రాముఖ్యతను మరియు సమానత్వం, న్యాయాన్ని కాపాడుకోవడంలో దాని పాత్రను కార్యక్రమంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శివ సత్యనారాయణ, జి మాన్ స్టూడెంట్ క్లబ్ నాయకలు పాల్గొన్నారు.

# యువ వైద్యులకు శస్త్రచికిత్సలపై జాన్సన్ మొబైల్ శిక్షణ



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** యువ వైద్యులకు శస్త్రచికిత్సలపై శిక్షణ ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జాన్సన్ అండ్ జాన్సన్ సహకారంతో "వీల్స్ ఆన్ స్కిల్స్" అనే మొబైల్ శిక్షణా కార్యాక్రమాన్ని జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యేక బస్సులో ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్‌లో యువ వైద్యులకు, వైద్య విద్యార్థులకు ల్యాప్రోస్కాపిక్ సర్జరీ (కీలకమైన కనీస గాయం శస్త్రచికిత్స) పై శిక్షణ అందిస్తున్నారు. ఒకప్పుడు శస్త్ర చికిత్సలో నైపుణ్యం పొందాలంటే పెద్ద ఆసుపత్రులు లేదా నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. కాని ఇప్పుడు, "వీల్స్ ఆన్ స్కిల్స్" బస్సు వైద్య విద్యాలయంలో ఊరూరా తిరుగుతోంది. ఈ బస్సు ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్‌తో తయారు చేయబడిరది. దీనిలో యువ వైద్యులు మరియు వైద్య విద్యార్థులకు ఆధునాతన ల్యాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స పద్ధతులపై శిక్షణ ఇస్తారు. కార్యక్రమం ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాలలో ఉన్న వైద్యులు కూడా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునే అవకాశం పొందుతున్నారు. ఇది వైద్య విద్యార్థులకు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరియు రోగులకు మెరుగైన చికిత్స అందించడానికి సహాయపడుతుంది. కార్యక్రమంలో జిమ్‌సర్ కళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, సీనియర్ డాక్టర్‌లు, వివిధ విభాగాధిపతులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాత సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**ఆనందపురం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రైతును రాజుగా చూడాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు రైతన్న మీ కోసం వారోత్సవాల్లో భాగంగా ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ చీమల మెట్టపాలెం గ్రామంలో బుధవారం ఆయన పర్యటించి. పలువురు రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ సహకారాల గురించి ఆరా తీశారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతలుగా ఇచ్చిన రూ.14 వేలు ఖాతాల్లో జమ అయ్యాయా లేదా అని అడిగారు. అధిక పంట దిగుబడి కోసం వ్యవసాయ అధికారులు అందజేస్తున్న సలహాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎరువులు, విత్తనాలకు సంబంధించి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. రైతు తను పండించుకునే పంటకు ధర నిర్ణయించుకునే స్వేచ్ఛ రావాలని ఆకాంక్షించారు. రైతును, వ్యవసాయ రంగాన్ని అగ్రస్థానంలో నిలపడానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. సాంకేతికత, నీటి భద్రత, డిమాండ్ ఉన్న పంటల సాగు, విలువ ఆధారిత ఉత్పత్తుల సాగు ద్వారా రైతులకు ఆర్థిక భరోసా లభించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని గంటా తెలియజేశారు. కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కూటమి నాయకులు సర్పంచ్ బి.ఆర్.బి.నాయుడు, పాండ్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, గండ్రెడ్డి సోమినాయుడు, రౌతు నాగరాజు, కర్రి శ్రీనివాస్, కోరాడ వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ లో ఘనంగా నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవం

## - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** భారతదేశంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబరు 26న జరుపుకోవడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసిన అనంతరం భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివుతూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , నాటి దేశ నాయకులైన భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎంతోమంది నాయకులు మన దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి కి ప్రత్యేక వంటిదని, దేశ పౌరులుగా రాజ్యాంగం పట్ల మనకు కొన్ని హక్కులు, బాధ్యతలు కల్పించబడ్డాయని అటువంటి రాజ్యాంగానికి గౌరవం విలువ ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. 1949 నవంబర్ 26న మన రాజ్యాంగాన్ని ఆమోదించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ రోజున రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ రోజున రాజ్యాంగం ద్వారా మనకు లభించిన స్వేచ్ఛ సమానత్వాన్ని న్యాయాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కమిషనర్ తెలిపారు. దేశం కోసం ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రత ద్వారా దేశానికి సేవ చేయాలని ,తల్లిదండ్రులు పరిసరాల పరిశుభ్రతకు కృషిచేసి భావితరాల వారికి భారత దేశ ఔన్నత్యాన్ని ,మంచి నడవడికను అలవాటుపరిచి వారికి స్ఫూర్తిని కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, వ్యయ పరిశీలకులు సి. వాసుదేవ రెడ్డి, డి సి ఆర్. ఎస్ శ్రీనివాస్ రావు జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభావంతమైన రాజ్యాంగం భారతదేశంలో కలిగి ఉంది

## -విద్యా విభాగంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ




**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యావిభాగంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య వై. సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఎంతో ప్రభావంతమైన రాజ్యాంగంగా భారతదేశ రాజ్యాంగాన్ని అభివర్ణించారు. భారతదేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల కోసం స్విచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఉండే విధంగా రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రచించడం జరిగిందని చెప్పారు. దేశ ప్రజల హక్కులను పరిరక్షించే విధంగా భారత రాజ్యాంగం పనిచేస్తుందని చెప్పారు. విద్యా విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో దూరదృష్టి, దార్శనికత తో భారతదేశ ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే దృఢమైన రాజ్యాంగాన్ని తీర్చిదిద్ది మనకు అందించారని చెప్పారు. ఇతర దేశాల రాజ్యాంగం కంటే భారత రాజ్యాంగం ఎంతో విభిన్న మైనదని, నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో రాజకీయ సంక్షోభాలు ఏర్పడుతున్నప్పటికీ భారతదేశంలో ఎంతో ప్రజాస్వామ్య పరిపాలన సాగడానికి రాజ్యాంగమే మూల కారణంగా నిలుస్తోందని చెప్పారు. ప్రత్యేక అతిథి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఏ. నరసింహారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను, రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిది మీడియా బ్రాండింగ్ విభాగం డీన్ డాక్టర్ సాల్మన్ టెన్నీ భారత రాజ్యాంగం విశిష్టతను ప్రజలకు ఉపయుక్తంగా నిలుస్తున్న విధానాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు డాక్టర్ ఆలీ, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ సాల్మన్ రాజు, డాక్టర్ రాము, డాక్టర్ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానాన్ని వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చారు

## - వైసీపీ అవశేషాలు ఇంకా కొనసాగుతున్నాయి: గంటా ఫైర్

**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** సింహాచలాన్ని వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చారని.. దేవస్థానాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి, పూర్వ వైభవం తీసుకువస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తాలూకా అవశేషాలు దేవస్థానంలో ఇంకా కొనసాగుతున్నాయని వ్యాఖ్యానించారు. శ్రీ వరాహ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యోగ వ్యవహారాల్లో.. భక్తులు ఇచ్చే విరాళాల్లో.. బంగారు ఆభరణాల లెక్కల్లో.. ఇలా అనేక అంశాల్లో గత కొన్ని నెలలుగా దేవస్థానంపై వస్తున్న ఆరోపణలు.. వివాదాలు.. ఆలయ ప్రతిష్ఠను మసక బారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేవస్థానంపై త్వరలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి పరిస్థితిని సీఎం చంద్రబాబు, మంత్రి రామనారాయణ రెడ్డిల దృష్టికి తీసుకు వెళ్తామని.. నిజానిజాలు తేల్చి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఆలయ అభివృద్ధిపై పూర్తి స్థాయి దృష్టి సారించలేక పోతున్నారని, సాధ్యమైనంత త్వరలో పూర్తి స్థాయి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను నియమిస్తామని ప్రకటించారు. చందనోత్సవంలో గోడ కూలిన సంఘటనతో నిలిపివేసిన ప్రసాద్ స్కీం పనులు తొందర్లోనే పునః ప్రారంభిస్తామన్నారు. ఆలయం పైకప్పు లీకేజీల నివారణకు వెంకీస్ హ్యాచరీస్ రూ.5 కోట్లతో చేపట్టిన మరమ్మత్తుల కారణంగా దేవాలయానికి కొత్త కళ వచ్చిందని చెప్పారు.వసతి సౌకర్యాలు పెంచాలి.. తిరుమల తర్వాత చారిత్రక ప్రాధాన్యం.. ఆదాయం.. ఉన్న సింహాచలంలో భక్తులు ఒకటి, రెండు రోజులు కొండపై గడపడానికి సౌకర్యవంతమైన గెస్ట్ హౌస్ లు, కాటేజీలు, రూములు అందుబాటులోకి తీసుకురావాలని గంటా సూచించారు. తిరుమల, శ్రీశైలం, అన్నవరం తదితర దేవస్థానాల్లో అధునాతనమైన వసతి సౌకర్యాలు ఉండడం వల్ల భక్తులు కొండపై బస చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు.

**టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్ ప్రారంభించిన గంటా..** సింహాచలం కొండపై



రూ. 3 కోట్లతో శ్రీ చైతన్య విద్యా సంస్థల తరపున డాక్టర్ బొప్పన రాజ్యలక్ష్మి దాతగా ఆలయ ఉత్తర రాజగోపురం ఎదురుగా నిర్మించిన టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు.. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబుతో కలిసి ప్రారంభించారు. స్వామి వారి కల్యాణం సహా ప్రత్యేక ఉత్సవాల సమయంలో ఈ షెల్టర్ వల్ల భక్తులకు సౌకర్యంగా ఉంటుందని గంటా పేర్కొన్నారు. కేవలం 100 రోజుల రికార్డు సమయంలో క్వాలిటీకి ప్రాధాన్యమిస్తూ విజయవంతంగా షెల్టర్ పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో దాత బొప్పన ఝాన్సీ లక్ష్మీభాయి, శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రతినిధులు వై.శ్రీధర్, బి.సుష్మ, టి.నాగేంద్ర కుమార్, కె.వి.రమణ, కార్పొరేటర్ పి.వి. నరసింహం, ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏఈఓ తిరుమలేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామకృష్ణ, రమణ, డీఈ రామరాజు, 98 వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, పార్టీ నాయకులు గుసిడి శంకర్రావు, బూర్ల కనకరాజు, గుసిడి అవినాష్, ఎం.కె. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**మరో మూడు షెల్టర్లకు శంకుస్థాపన..** లోవతోటలో రూ.98 లక్షలతో.. ఆలయ ప్రాకారం చుట్టూ రూ.60 లక్షల నాల్కో కంపెనీ సీఎస్ఆర్ నిధులతో ప్రతిపాదించిన రెండు షెల్టర్లకు కొండపైన పుట్టుకొప్పుల భవనం దగ్గర.. అలాగే కోల్ కతా దాత ఇచ్చిన రూ.45 లక్షల విరాళంతో కొండ కింద నిర్మించనున్న షెల్టర్ కు తొలిపావంచా దగ్గర.. గంటా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో సమావేశం



**అచ్చుతాపురం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం.. అచ్యుత జూనియర్ కాలేజీలో ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం సెక్రటరీ ఆర్ లక్ష్మి ప్రిన్సిపల్ పల్లి శేషగిరిరావు అచ్యుతా కాలేజీలో కాలేజీ విద్యార్థులతో అవగాహన సదస్సు నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు హిమసా వ్యతిరేక దినోత్సవాలు సందర్భాల్లో విద్యార్థులతో. ఐద్వా భాగస్వామ్యం అవడం జరిగింది. మహిళలు చిన్నారులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల మీద మాట్లాడడం జరిగింది విద్యార్థినిలు చక్కని క్రమశిక్షణ అలవర్చుకోవాలి. యవ్వనములో తల్లిదండ్రుల గురువుల సూచనల మేరకు జీవితాన్ని చక్కగా నడుపుకోవాలి ప్రిన్సిపల్ గారు మాట్లాడడం జరిగింది. ఈరోజు వినమయితత్వం ఫోన్లు వాడి అనవసరమైన దాడికి గురవుతున్నారు, మంచిని వాడాలి ఫోన్ వల్ల జరిగే దుష్ప్రభావాన్ని ముందే తెలుసుకొని , మంచి చదువు కోసం అవసరానికి ఫోను వినియోగించుకోవాలి చెడును పక్కనపెట్టి.. భవిష్యతి మార్గాన్ని ముందుకు నడిపించాలని బాలివివాహాలు అరికట్టాలని వరకట్న వేధింపులు ఆపాలని మద్యం మత్తు పదార్థాలు పూర్తిగా నియంత్రించాలని విద్యార్థులు మంచి భవిష్యత్తుని కల్పించాలని.. విజ్ఞి మంచి భవిష్యత్తులకి మార్గదర్శక చూపిస్తూ ఉందని స్త్రీ లేనిదే సమాజం లేదని స్త్రీలే సమాజాన్న అభివృద్ధి థిస్ కి తీసుకు వెళ్తూ ఉందని... స్త్రీ లేనిదే సమాజం లేదని.. విద్యార్థులతో గుట్ట.. టచ్ బ్యాడ్ టచ్.. గురించి వివరించడం తల్లిదండ్రులు. చెప్పిన మాట విని బాగా చదువుకోవాలని.. మంచి పౌష్టికాహారం తినాలని.. మహిళా చట్టాలపై.. అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెట ఆర్ లక్ష్మి.. టీచర్ సోనీ మేడం.. ప్రసన్న మేడంరత్నకుమారి మేడం నాయుడు వసుంధర రాణిభువన రమ్య రేణుక గౌతమి తేజ కీర్తి బౌనా వసుంధర రాణి రమ్య రేణుక గౌతమి తేజ కీర్తి భువన యువప్రియ తదితరులు పాల్గొన్నారు.

# వాలాబులో రైతన్నా మీ కోసం



**దేవరాపల్లి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలంలోని వాలాబు లో రైతన్న మీ కోసం అనే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి అద్యక్షతన మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశం రైతులకు తెలియజేశార. ముఖ్యంగా రైతులకు సీజన్ కు సంబందించి ఏ ఏ విత్తనాల వ్యవసాయం యాంత్రీకరణం ద్వారా వ్యవసాయం చేయడానికి ఎటువంటి యంత్రాలు కావాలి అన్నది రైతులకు తెలియజేసీ వివరాలు రాసుకోవడం జరిగింది. పశువులకు సంబంధించి మీకు ఎటువంటి పశువులు కావాలి అన్నది అడిగారు. పంటలకు నీటి సదుపాయం ఉండాలంటే - డ్రిప్ కానీ స్ప్రింకలర్ లను ఎస్సీ ఎస్టీలకు నూరు శాతం రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు.సీజనల్ పంటల మీద అవగాహన కల్పించారు. నేడు కొత్తపెంట గ్రామంలో ధాన్యం కొనుగోలు: మండలంలోని కొత్తపెంట గ్రామంలో చేతుల మీదుగా జిల్లా కలెక్టర్, మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయనున్నట్టు మండల వ్యవసాయ అధికారి ఎల్వై కాంతమ్మ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కొండకర్ల ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**అచ్చుతాపురం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** కొండకర్ల ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.అచ్యుతాపురం మండల విద్యాశాఖ అధికారి సి ఆర్ కె దేవరాయల్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాలలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డా. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను, రాజ్యాంగ నిర్మాణంలో అంబేడ్కర్ హెచ్ఎం విశేష కృషిని గురించి విద్యార్థులకు వివరించారు. హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సిమియర్ ఉపాధ్యాయులు గాంధీ అంబేడ్కర్ విశేష కృషిని గురించి వివరించారు.పాఠశాల వ్యయామోపాధ్యాయులు రాము ఉప్పాడ విద్యార్థులు, ఉపాధ్యాయులతో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం చేయించారు. విద్యార్థి దశనుండే ప్రతి ఒక్కరు రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. రాజ్యాంగంలోని ముఖ్యమైన ఆర్టికల్స్ ను ప్లకార్డ్స్ రూపంలో ప్రదర్శించారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో సాంఘికశాస్త్రం దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. హెచ్ఎంఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు కల్యాణి , గీత రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గెడ్డం కన్నబాబు,పల్యాల లచ్చబాబు, పల్లి దుర్గారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ లో
## హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు



**పాయకరావుపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాలలో హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ హైదరాబాద్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు బుధవారం నిర్వహించారు.ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశాఖ, అనకాపల్లి మరియు కాకినాడ జిల్లాలకు చెందిన వివిధ కళాశాలల నుండి ఫైనల్ ఇయర్ బి.ఎస్ సి, ఎం.ఎస్సి కెమిస్ట్రీ,బి ఫార్మసీ ఎం.ఫార్మసీ చదువుతున్న మరియు పూర్తయిన విద్యార్థులు సుమారు 100 మంది హాజరయ్యారు. సంస్థ హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.రాజు హెటిరో డ్రగ్స్ కంపెనీ గురించి ఇంటర్వ్యూ లకు హాజరైన విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. అదేవిధంగా సంస్థకు సంబంధించిన పద్ధతులను, నియమాలను తెలియజేస్తూ, ఎంపిక ప్రక్రియ వివరించారు. సెలక్షన్ ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు ఆన్లైన్ లో రాత పరీక్షలు,హెచ్.ఆర్.రౌండ్ లను నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలో 30 మంది విద్యార్థులు హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీలో క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ ఎష్యూరెన్స్, ప్రొడక్షన్ విభాగాలలో పనిచేయుటకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ. రామకృష్ణారెడ్డి తెలియజేశారు.ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి కె.నరసింహారావు,సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ సిహెచ్ మణికంత, వైస్ ప్రిన్సిపల్ పెనుగొండ సుబ్బారావు, ఐ.క్యు.ఐ.సి కోఆర్డినేటర్ డా.అరుణ కుమార్ త్రిపాఠీ,కెమిస్ట్రీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ట్రాక్టర్లకు
## రూ. 32 వేలు జరిమానా



**దేవరాపల్లి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి ప్రాంతంలో ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా అధికారులు బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ అమృత, ఎస్ఐ వి. సత్యనారాయణ కలిసి వాహనాల రికార్డులను పరిశీలించి పర్మిట్, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ లేని రెండు ట్రాక్టర్లు కు రూ. 32,000 జరిమానా విధించి ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు.

# రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్

### - ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**దేవరాపల్లి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ అని స్థానిక ఎస్ఐ వి. సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో బుధవారం 77వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని నాలుగు రోడ్లు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ,మాలిబాబు, ఉప సర్పంచ్, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగమే ఈ దేశానికి శరణ్యం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యూత్ సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కాటపల్లి అప్పారావు, పతివాడ నాగభూషణం, మండల, గ్రామ కమిటీ సభ్యులు మచ్చా వీర్రాజు, సబ్బవరపు మాలిబాబు, మొలుగు అప్పారావు, కంచిమాల అప్పారావు, ఉల్లి శ్రీను, కాటపల్లి శ్రీను, కాటపల్లి ఈశ్వరరావు, వెలుసూరి అప్పల శెట్టి, రొప్పల రాజు, కాటపల్లి సన్యాసిరావు, కంకడాల సన్నిబాబు, గొటివాడ శంకర్, కాటపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పాలిట దేవుడు సీఎం చంద్రబాబు

### - నియోజకవర్గ తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు



**దేవరాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** రైతుల పాలిట దేవుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మాడుగుల నియోజకవర్గ తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కడిమి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో ఇంటింటికి వెళ్లి రైతన్న మీ కోసం కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతుల ఖాతాల్లో రూ. 7 వేలు నగదు, డిబిటి విధానంలో ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. వ్యవసాయ రంగం సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న పరికరాలు, సేవలో ఎప్పటికప్పుడు వ్యవసాయ గురించి రైతుల కీలకమైన సమాచారం, సామాజిక మాధ్యమం ద్వారా అన్ని విధాలుగా రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొమర బాబురావు, వియ్యపు అప్పారావు, అచ్చు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముషిడిపల్లిలో వైసీపీ కార్యాలయం ప్రారంభం




**దేవరాపల్లి, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలోని ముషిడిపల్లిలో వైసీపీ నూతన కార్యాలయాన్ని బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రారంభించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని నాయకులు నమ్మకం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం హామీలు మోసపూరితమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైసీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, ఎంపీటీసీ బొడ్డు లక్ష్మి, సర్పంచులు మతల దేముడమ్మ, చింతల సత్య వెంకట రమణ, గంధం రామకృష్ణ, వైసిపి నాయకులు ఎండపల్లి సాంబశివరావు, బొడ్డు నారాయణమూర్తి, లెక్కల తాతబాబు, బొడ్డు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద
## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహసిల్దార్ మహేశ్వరరావు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గారా కృష్ణ ప్రసాద్,వేములపూడి అప్పారావు, కసింకోట సత్తిబాబు,ఆది రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# రావికమతం లో ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ



**రావికమతం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా పుష్ప రేఖ, స్పీకర్ గా మీనా, డిప్యూటీ ముఖ్యమంత్రిగా దీపిక, ప్రతిపక్ష నేతగా మధుశ్రీ లో వ్యవహరించారు. ముఖ్యమంత్రి పుష్ప రేఖ ప్రారంభ ఉపన్యాసం లో విద్యార్థుల శ్రేయస్సు కోరి తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. పాఠశాల పునః ప్రారంభానికి ముందే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, షోలు అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల సిఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా చేసుకున్న ఒప్పందాల వలన రాష్ట్రంలో 16,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత మధు శ్రీ అడ్డు తగిలి అధ్యక్షా రాష్ట్రంలో ఇంకను వసతి లేకుండా చెట్ల కింద నిర్వహిస్తున్న పాఠశాలలు ఉన్నాయని విమర్శించారు. ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి ముఖ్యమంత్రి పుష్ప రేఖ సమాధానం ఇస్తూ రాజకీయ ఉపన్యాసాలు వద్దని స్పష్టమైన ఆధారాలుంటే ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకుంటామన్నారు.. కోట్లాది రూపాయలు ఖర్చుతో నిర్వహిస్తున్న సిఐఐ భాగస్వామ్య సదస్సులలో ఒప్పందాలు కార్యరూపం దాల్చలేదని ప్రతిపక్ష నేత మధుశ్రీ ఆరోపించారు. విషయమై మాట్లాడుతుండగా మైక్ కట్ చేయడం సమంజసమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆసక్తికర సన్నివేశాన్ని తోటి విద్యార్థులు శ్రద్ధగా ఆలకించారు. ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వ్యాపార సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ మాక్ అసెంబ్లీ నిర్వహించారు.

# మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను ఉపసంహరించుకోవాలి




**అచ్చుతాపురం, నవంబర్ 26, మేజర్న్యూస్:** కేంద్ర ప్రభుత్వం గత శుక్రవారం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ వెంటనే ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా అచ్యుతాపురం జంక్షన్లో సిఐటియు, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చౌడిపల్లి అప్పారావు, మండల కన్వీనర్ కే సోము నాయుడు మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న అనేక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన కోడ్స్ శ్రమజీవుల హక్కులను కాలరాయడమేనని అన్నారు. వినాశకరమైన ఈ నిర్ణయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా కనీసం చర్చలు సంప్రదింపులు జరుపుకుంటానే కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తీసుకొచ్చిన ఈ లేబర్ కోడ్లను బలవంతంగా అమల్లోకి తీసుకొస్తుందన్నారు. కార్మికుల ఉపాధి భద్రతను, ఉమ్మడి వేతన బేరసాల హక్కును ఈ కోడలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆందోళనవ్యక్తం చేశారు. దుర్మార్గమైన ఈ లేబర్ కోడ్స్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు.కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ ల అమలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి. కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను నోటిపై చేయడాని నిరసిస్తూ లేబర్ కోడ్లను నోటిఫై చేయడాని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన లేబర్ కోడ్ల ఉత్తర్వులు పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడానికి మాత్రమే బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం 4 లేబర్ కోడ్లను తెచ్చింది. బీహార్ ఎన్నికల అనంతరం నోటిఫై చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వం కుట్టిలత్వాన్ని బయట పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాజన్న సత్తిబాబు, కర్రీ నాయుడు, తట్టా రాజు, నాయకులు మున్నూరు సన్యాసి నాయుడు, రామకృష్ణ, వైయస్సార్ ట్రేడింగ్ నాయకులు మెరుగు రాజేష్, కే నాయుడు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో రాజ్యాంగ దినోత్సవం



**అచ్చుతాపురం, నవంబర్ 26, మేజర్న్యూస్:** అచ్యుతాపురం శాఖ గ్రంధాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూలమాల అలంకరించడం జరిగినది ప్రపంచంలోనే అన్ని దేశాల కంటే అత్యుత్తమ అతి పెద్ద రాజ్యాంగాన్ని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సును క్రోడీకరించి తయారు చేయడం భారతీయులందరికీ గర్వకారణం మన రాజ్యాంగాన్ని గౌరవించి దాన్ని అనుసరించవలసిన బాధ్యత ప్రతి పౌరుని బాధ్యత అని గుర్తు చేసుకోవడం జరిగినది రాజ్యాంగ పీఠికను కోటకు అందరూ చదివి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో పి శివ కృష్ణ రాజేష్ నరసింగరావు దుర్గాప్రసాద్ పావని హరి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరుపు విజయకుమార్



**అచ్చుతాపురం, నవంబర్ 26, మేజర్న్యూస్:** అనకాపల్లి జిల్లా .ఎలమంచిలి నియోజకవర్గంలో.. అచ్యుతపురం మండలం అచ్చుతాపురం. ఎస్ ఇ జడ్ కాలనీలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ శక్తివేల్ సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి మహెూత్సవంలో పాల్గొన్న ఎలమంచిలిఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఉత్తరాంధ్ర వ్యవహారాలు జనసేన పార్టీ సుందరపు సతీష్ కుమార్ దర్శించుకున్నారు. స్థానిక ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సతీష్కు.స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చే ప్రత్యేక పూజలు పాలభిషేకాలు.నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మునగపాక, నవంబర్ 26, మేజర్న్యూస్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన దినోత్సవం సందర్భంగా మునగపాక, నాగులపల్లి ఉమ్మలాడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు, పాలాభిషేకం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, అరకు పార్లమెంట్ మరియు,అనకాపల్లి జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అలాగే శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ భీల స్రవంతి ,, లక్ష్మణరావు, పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కోనపల్లి రామ్మోహన్ రావు అంబేద్కర్ నిజమే పునాది అధ్యక్షులు రాజన్న బుజ్జిబాబు,సంఘ అధ్యక్షులు ది మ్మల శివ, ఆడారి లక్ష్మణరావు గారు, కరణం గణేష్ గ్రామ పెద్దలు ప్రజలు యువత మరియు అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐదు గ్రామాలలో స్వామిత్వ సర్వే

**రావికమతం, నవంబర్ 26 మేజర్న్యూస్:** గ్రామకంఠంలో నిర్మించుకున్న ఇళ్లకు హక్కు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వామిత్వ సర్వే రెండవ విడత బుధవారం మండలంలో ప్రారంభమైంది.. మండ లంలో మొదటి విడతగా ఏడు పంచాయతీలలో ఈ సర్వే నిర్వహించారు . దీనిలో గుర్తించిన ఇళ్ల యజమానులకు హక్కు కల్పిస్తూ ధ్రువీకరణ పత్రాలు కూడా జారీ చేశారు. రెండవ విడత గొంప, తట్టబంధ, పి. పొన్నవోలు, మర్రి వలస, చీమలపాడు పంచాయతీలలో సర్వే నిర్వహించాలని డిపిఓ ఆదేశాలు జారీ చేశారని డిప్యూటీ ఎండిఓ ఎన్. సీతారామస్వామి తెలిపారు. బుధవారం గొంప గ్రామంలో నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొన్నారు.




## నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో ఎలమంచిలి నియోజకవర్గ వద్దు - బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, నవంబర్ 26, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ 2013 వ సంవత్సరంలో అనకాపల్లిలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసు ఏర్పాటు చేసి ప్రజలకు రైతులకు మేలు చేశారన్నారు, అప్పట్లో ఆర్డీవో ఆఫీస్ విశాఖపట్నం ఉండేదని, ఏ పనైనా విశాఖపట్నం వయ ప్రయాసల కోరి బయలుదేరే వారమని, అనకాపల్లిలో ఆర్డిఓ ఆఫీస్ ఏర్పాటు చేసి అందులో ఎలమంచి నియోజకవర్గానికి సంబంధించి నాలుగు మండలాలు ప్రజలు పనులు వినియోగించుకునేవారు, ఇప్పుడున్న ప్రభుత్వం ఎలమంచిలి నియోజకవర్గాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఆఫీస్ లో విలీనం చేయడం ఈ ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు, మన జిల్లాలో నక్కపల్లిలో ఆర్డీవో ఆఫీస్ ఏర్పాటు చేయడమే స్వాగతిస్తున్నామని, కానీ ఎలమంచిలి నియోజకవర్గం నక్కపల్లిలో కలపడం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు ఎంపీలు ఇంచార్జ్ మంత్రులు, దూర దృష్టితో ఆలోచించి పునరాలోచన చేయాలని బొడ్డెడ ప్రసాద్ కోరారు, ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండే అనకాపల్లి ఆర్టీవో పరిధిలోనే ఉంచాలని లేనియెడల మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతిఘటన చేస్తామని బొడ్డెడ ప్రసాద్ హెచ్చరించారు.

# దళితుడి భూమికి రక్షణ కల్పించండి

**– దేవరాపల్లిలో నిరసన ప్రదర్శన – తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన కె ఎం పాలెం దళితులు**



**దేవరాపల్లి, నవంబర్ 26, మేజర్న్యూస్:** ముసిడిపల్లి రెవిన్యూ పరిధిలో దళితులకు చెందిన డి పట్టా భూమికి రక్షణ కల్పించాలని మండలంలోని కె ఎం పాలెం దళితులు నిరసన చేపట్టారు. కబ్జాదారులు చేతుల్లో ఉన్న మా భూమిని మాకు అప్పగించే వరకు ఆందోళన చేపడుతామని కె ఎం పాలెం ఎస్సీ మాదిగ కులానికి చెందిన కణితి అర్జునరావు, అతడి భార్య వరలక్ష్మి డిమాండ్ చేశారు. దేవరాపల్లిలో బుధవారం సమస్య పరిష్కారం కోసం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్జునరావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం స్థానిక ఎస్సై సత్యనారాయణతో కేసు విషయమే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.యం.పాలెం గ్రామ సర్పంచ్ గంధం రామకృష్ణ , విశాఖ జిల్లా అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ మద్ది చంటి,రాష్ట్ర ముస్లిం సంఘ షేక్ షఫీ ఉల్లా ,గ్రామ పెద్దలు చౌడువాడ అప్పారావు, నెల్లూరు తమ్మయ్య, గొర్లె శ్రీను, గనివాడ రామారావు, రాయి రాము, త్రినాథ్, కొరకు నర్సింగరావు, జిల్లా సంఘం దళిత నాయుకులు పతివాడ నాగభూషణం, నెల్లూరు దుర్గా ప్రసాద్, కణితి గార్ని కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.